**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యావసరాలుగా పలు రకాలుగా వినియోగిస్తున్న విద్యుత్ ఆదా చేపట్టే దిశగా కార్యాచరణ రూపొందిస్తోంది. ఇందుకు అనుగుణంగా పవన్‌విద్యుత్‌పైనేగాక సౌం విద్యుత్(సోలార్ పవర్)ఉత్పత్తిపై కూడా ఆలోచన చేస్తోంది. ఐదు మెగావాట్ల విద్యుత్ వరకు ఉత్పత్తిచేసే దిశగా శేషాచలంకొండల్లోని తిరుమల ధర్మగిరిపై సౌరవిద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఏడాది క్రిందటే తిరుమల తిరుపతి దేవస్థానం సోలార్‌పవర్ ఉత్పత్తిపై కార్యాచరణ మొదలుపెట్టింది. సోలార్ పవర్‌ప్లాంట్లను నిర్మించే దిశగా టిటిడి చర్యలు చేపట్టేందుకు ఆలోచనలు మొదలుపెట్టింది. ఈ ప్రాజెక్టులకు అవసరమైన స్థలాన్ని కూడా టిటిడి సమకూర్చనుంది. సోలార్‌పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే 25ఏళ్ళ వరకు విద్యుత్ అవసరాలను గ్రీన్ ఎనర్జీ ద్వారా తీర్చాలని టిటిడి నిర్ణయం. ఎన్‌వివిఎన్ ఒప్పందంతో ఈ ప్రాజెక్టు ద్వారా సోలార్‌ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను టిటిడినే కొనుగోలు చేసే దిశగా ఆమోదించింది. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలకొండపై కాకులకొండ ప్రాంతంలో పవనవిద్యుత్ ఉత్పత్తి చేసుకొంటోంది. తాజాగా టిటిడిలో విద్యుత్ ఆదా చేయాలని, అందుకు చర్యలు చేపట్టాలని ఇఓ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్ ఆదాచర్యల్లో భాగంగా అన్ని విభాగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నూతన పరికరాల ఏర్పాటు, ఎపిఎస్ఇసిఎం సంస్థ ఎస్కో తరహాలో టిటిడిలోని తాగునీటిపంపింగ్ స్టేషన్‌లలో వున్న వంద మోటార్లను తొలగించి కొత్తవి ఏర్పాటుచేయనున్నారు. అలాగే ఎయిర్‌కండిషనర్లు, సీలింగ్ ఫ్యాన్లు కూడ మార్చాల్సిన అవసరాన్ని గుర్తించారు. దీనివల్ల ఏటా టిటిడికి సుమారు 4.5కోట్ల రూపాయల వరకు విద్యుత్ ద్వారా ఆదా కానుందనేది సమాచారం. విద్యుత్ ఆదాలో తొలుత తిరుమలలోని శ్రీవారి ఆలయం, విద్యుత్ విభాగంలోని అతిధిగృహాలు, కాటేజీలు, తాగునీటి మోటార్లు, విభాగాల కార్యాలయాలు విజయవంతమైతే ఆ తరువాత రెండోదశలో విద్యాసంస్థలు పరిధిలోని టిటిడి కళాశాలలు, పాఠశాలల్లో అమలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టిటిడి మళ్ళీ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు దిశగా కూడా ఆలోచన చేస్తోంది. అంతేగాక నెడ్‌క్యాప్ సంస్థ ఆధ్వర్యంలో టిటిడిలో అన్నప్రసాదాల తయారీకి సోలార్ సిస్టమ్ కుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టే దిశగా అడుగులేస్తున్నారు. ఈ విధానం ద్వారా వంటగ్యాస్ ఆదా చేసేవీలు కలుగుతుందనేది టిటిడి అధికారుల ఆలోచన.

# నిద్ర మత్తులోనే మృత్యు ఒడిలోకి

## తిరుమల దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ అనంతలోకాలకు..

**చాపాడు, జనవరి 20 ప్రభాత వార్త :** ప్రొద్దుటూరు–మైదుకూరు ప్రధాన రహదారి దిలీప్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర ఆగి ఉన్న లారీని టెంపో వాహనం



ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలకు వెళ్తే ప్రొద్దుటూరు వైఎమ్ఆర్ కాలనీకి చెందిన భక్తులు ఈ నెల 18వ తేదీ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం ప్రొద్దుటూరు నుండి బయలుదేరి వెళ్ళారు. దర్శనానంతరం శ్రీకాళహస్తితో పాటు పలు దేవస్థానాలు దర్శించుకొని గురువారం తమ స్వస్థలాలకు బయలుదేరేందుకు అద్దెకు తీసుకున్న టెంపో వాహనంలో ప్రొద్దుటూరుకు బయలుదేరారు. శుక్రవారం తెల్లవరుజామున రెండు గంటల సమయంలో చాపాడు ప్రధాన రహదారి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర బొగ్గులోడుతో ఆగి ఉన్న లారీని టెంపో వాహనం ఢీకొనడంతో అందులోని కుడుముల ఓబులమ్మ, కుడుముల రామలక్ష్మతో పాటు అనూషాలు ప్రమాద స్థలంలోనే మృతి చెందారు. అందులో మిగిలిన ఎనిమిది మంది భక్తులకు గాయాలుకాగా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందులో రామ కృష్ణారెడ్డి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. జరిగిన సంఘటనపై చాపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి గ్రామంలో నెలకొకమారు 'రచ్చబండ'

## ప్రజలతో సత్సంబంధాలు, నేరాల అదుపు: ఎస్‌పి పరమేశ్వరరెడ్డి సమీక్ష




**శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రతి గ్రామంలో నెలకొక మారు తప్పనిసరిగా తమ పరిధిలోని ఏదో ఒక గ్రామంలో సిఐలు నాలుగో వంతు గ్రామాల్లో 'రచ్చబండ కార్యక్రమాలు' నిర్వహించి ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తిరుపతిజిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం విన్నూత్నంగా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి జిల్లా సమీక్షా సమావేశాన్ని పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. పోలీసులు ప్రజలకు దగ్గరవ్వాలని సూచించారు. డివైయస్‌పి స్థాయిలో తమ పరిధిలోని పది గ్రామాల్లో రచ్చ బండ కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజల్లో నేర పరివర్తన మార్పు వచ్చేలా నేరాల శాతాన్ని తగ్గించాలని సూచించారు. పోలీసులంటే ప్రజలకు భయం ఉండరాదు. చొరవ ఉండాలన్నారు. ఎక్కడ ఏ నేరం జరిగినా ప్రజలు పోలీసులకు జంకులేకుండా సమా చారం ఇచ్చేవిధంగా వారికి అవగాహన కలి గించాలని పరమేశ్వరరెడ్డి సూచించారు. రచ్చబండను సాయంత్రం 5నుంచి 7గంటల వరకు నిర్వహిం చాలని ఆదేశించారు.

**ఇష్టపడి పని చేస్తే కఠిన సమస్యలను ఎదుర్కోనవచ్చు:** విధి నిర్వహణలో ఇష్టపడి పని చేస్తే ఎంత కఠినమైన పరీక్షను అయినా సులభంగా ఎదర్కొనవచ్చునన్నారు. పోలీసులు ప్రజలకు జవాబుదారితనంతో వ్యవహరించాలని సూచించారు. పోలీసులు జవాబుదారిగా ఉండాలనే అంశాన్ని మరవరాదన్నారు. పోలీసు స్టేషన్‌లో పని భారం ఎంత ఉన్నా స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదును ప్రారంభ దశలోనే పరిష్కరించాలని తద్వారా తీవ్ర నేరాలు జరగకుండా అరికట్టవచ్చునని సూచించారు. గంజాయి రవాణపై ప్రత్యేక దృష్టి సారించి ఎండిపియస్, కేసులను డివైయస్‌పి స్థాయి అధికారి పర్య వేక్షించాలన్నారు. విలేజ్ పోలీసు ఆఫీసర్ల వ్యవస్థను ప్రతి ఒక పోలీసు స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసి సరిగ్గా అమలుజరిగే విధానాన్ని పర్యవేక్షించే బాధ్యతను డివైయస్‌పిలతీసుకోవాలన్నారు. దిశ యాప్‌పై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమా వేశంలో అడిషనల్ ఎస్‌పిలు వెంకటరావు, శాంతి భద్రత అడ్మిన్ కులశేఖర్, నేర విభాగం అడ్మిన్ విమల కుమారి, జిల్లాలోని డివైయస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు హాజరయ్యారు.

## ఎస్వీబిసి ట్రస్టుకు రూ.12లక్షలు విరాళాలు

**తిరుమల,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర భక్తిచానెల్ ట్రస్ట్‌కు 12 లక్షలు రూపాయలు విరాళాలుగా అందాయి. శుక్రవారం పద్మావతి విశ్రాంతి గృహంలో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డిలను దాతలు బెంగుళూరుకు చెందిన కెసి రెడ్డి, సరోజమ్మ వెల్ఫేర్ ఫౌండేషన్ తరపున ఎస్వీబిసి బోర్డు సభ్యురాలు వసంత కవిత 2లక్షల రూపాయలు డిడిలను, హైదరాబాద్‌కు చెందిన ఈవిఎస్ఆర్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి రాఘవేంద్ర 10,00,116లక్షలు రూపాయలు డిడిలను అందజేశారు.



# ఎపి ఎన్జీవో సంఘం బురదజల్లుడు ఆపకపోతే స్పందిస్తాం

## ఎపిజిఇఎ రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, జనవరి 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై ఎపిఎన్జీవో సంఘం బురద జల్లుడు కార్యక్రమం ఆపకపోతే, అంతే స్థాయిలో తాము స్పందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు తీవ్రంగా హెచ్చరించారు. ఎపిజిఈఎ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణపై వ్యక్తిగత దూషణలకు దిగడం, తమ సంఘం గుర్తింపు రద్దు చేయాలన్న ఎపిఎన్‌జీవో సంఘ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి, శివారెడ్డిపై ఎపిజిఈఎ నాయకులు తీవ్రంగా మండిపడి, వారు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తమ సంఘ రాష్ట్ర కార్యవర్గం కె.ఆర్.సూర్యనారాయణ నేతృత్వంలో ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక బకాయిల అంశంపై ఏపి గవర్నర్‌ను కలవడం పట్ల ఎపిఎన్‌జివో నాయకులకు వచ్చిన అభ్యంతరాలు ఏమిటో తెలపాలని, గవర్నరును కలవడం ఏ విధంగా రూలుకు విరుద్దమో తెలపాలని డిమాండ్ చేశారు. జీతభత్యాల కోసం చట్టం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని గవర్నరును అడగడం ప్రజాస్వామ్యయుతమైన హక్కులలో భాగమే తప్ప విరుద్ధం కాదన్నారు.

కారుణ్య నియామకాల ద్వారా నియమితులైన ఉద్యోగులను కూడా కించపరిచే విధంగా బండి శ్రీనివాసరావు మాట్లాడటాన్ని ఉద్యోగుల పట్ల ఆయనకు గల నిబద్దతను తెలియ చేస్తుందన్నారు. 62 సంవత్సరాలు పదవీ విరమణ వయస్సు పెంపు వద్దని తమ సంఘం ఇటువంటి వారి కోసమే అభ్యంతరం తెలిపిందన్నారు. ముఖ్యమంత్రికి నేరుగా ఫిర్యాదు చేసి తమ గుర్తింపును రద్దు చేయాలని అక్రమ ఫిర్యాదును చేయగా దానిని తిరస్కరిస్తూ లిఖితపూర్వక సమాధానం ఎపిఎన్‌జీవోలకు ప్రభుత్వ లెటర్ నెం.11/24/2020, తేది 03-06-2020 ద్వారా పొందిన ఎపి సంఘం మరల ఏ విధంగా గుర్తింపును రద్దు చేయాలని ఫిర్యాదును చేస్తుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఏపిఎన్జీవో సంఘ భవనాలను వ్యాపార కేంద్రాలుగా మార్చేసి లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ ప్రభుత్వానికి జమా ఖర్చులు సైతం చూపించకుండా పన్నులు ఎగకొడుతున్నారన్న ఫిర్యాదుకు నేటికి తమ సంఘం కట్టుబడి ఉన్నట్లు నేతలు తెలిపారు. ఎపిజిఈఎ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ మరియు ప్రధాన కార్యదర్శి జి.ఆస్కారరావుల నేతృత్వంలో చేపడుతున్న వ్యూహాత్మక రచనలను దారి మళ్లించేందుకు ఈ తరమా ప్రయత్నాలు చేస్తున్నారని అయితే తాము ఆ వలలో చిక్కకుండా తాము నిరంతరం ఉద్యోగుల సంక్షేమం కోసమే పనిచేస్తామని ఉద్యోగులు ఎవ్వరూ అయోమయానికి ఆందోళనకు గురికావద్దని ఎపిజిఈఎ నాయకగణం ఉద్యోగులను కోరుతున్నది. కార్యక్రమంలో ఏపిజిఈఎ సంఘ రాష్ట్ర కార్యదర్శి, ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు తెలిపారు.

DhanlaxmiBank
established 1927

కార్పొరేట్ కార్యాలయము : త్రిస్సూర్
గుంటూరు బ్రాంచి
డోర్ నెం. 23-4-39, KVR బిల్డింగ్
R అగ్రహారం, ఏలూరు బజార్,
గుంటూరు-522003, ఆం.ప్ర.

ప్రాంతీయ కార్యాలయం-హైదరాబాద్
ట్రెండ్‌సెట్ టవర్స్
గ్రౌండ్ ఫ్లోర్, 8-2-289/10,
రోడ్ నెం.2, బంజారాహిల్స్,
హైదరాబాద్, తెలంగాణ-500034.

డీఫాల్టర్లకు డిమాండ్ ప్రకటన
రిజిస్టర్డు A/D

తేది: 29-12-2022

To, 1.Mr. అద్దంకి హరికృష్ణ, తండ్రి: అద్దంకి నాగేశ్వరరావు, డోర్ నెం. 134-8-1270, F. నెం.401, రత్న రెసిడెన్సీ, 2వ లేన్, శ్రీరాంనగర్, అమరావతి రోడ్, సీసీ స్క్వేర్ సమీపంలో, గుంటూరు-522001 మరియు డోర్ నెం. 11-29-14, రామిరెడ్డిపేట, నరసారావుపేట, గుంటూరు-522601, 2. Mrs. అద్దంకి అనూరాధ, భర్త Mr.అద్దంకి హరికృష్ణ, డోర్ నెం: 134-8-1270, ఫ్లాట్ నెం. 401, రత్న రెసిడెన్సీ, 2వ లేన్, శ్రీరాంనగర్, అమరావతి రోడ్, సిసీ స్క్వేర్ సమీపంలో, గుంటూరు-522001 మరియు డోర్ నెం.11-29-14, రామిరెడ్డిపేట, నరసారావుపేట, గుంటూరు-522601.

Dear Sir/s,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 విభాగము 13(2) క్రింద నోటీసు

1. మేము, ధనలక్ష్మి బ్యాంకు లిమి, పొందుపరచబడిన షెడ్యూల్డు కమర్షియల్ బ్యాంకు, కార్పొరేట్ కార్యాలయము త్రిస్సూర్, కేరళ రాష్ట్రము, ప్రాంతీయ కార్యాలయము హైదరాబాద్ యందు మరియు బ్రాంచీలలో ఒకటి ఇతర ప్రదేశాలలో అనగా గుంటూరులో కలిగి (ఇక మీదట "బ్యాంకు"గా తెలుపబడునది)గా గలది, వారము, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్టు, 2002 యొక్క విభాగము 13(2) క్రింద ఇట్టి నోటీసును జారీ చేయుచున్నాము. 2. మా బ్యాంకు యొక్క గుంటూరు బ్రాంచి అవసరమైన రుణ పత్రాలు మరియు సెక్యూరిటీ ఒప్పందాలను పొందిన మీదట మీకు హౌసింగ్ రుణం 017155700000305 క్రింద ఆర్థిక సహాయం/ఋణ సౌకర్యాన్ని అందించి యున్నది.

| వ. నెం. | రుణ సౌకర్య తరహా | రుణమొత్తం/ పరిమితి | డాక్యుమెంట్ తేదీ/AOL | 23-12-2022 నాటికి బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|---|---|
| 01. | ధనం హోమ్ | రూ.27,00 లక్షలు | AOL తేదీ: 11.12.2020 | రూ.29,68,509.84 | 10.35% |

3. మీరు దిగువ ఆస్తులకు సంబంధించి బ్యాంకు పేరిట సెక్యూరిటీ ఇంట్రెస్టును పేర్కొనియున్నారు- (ఎ) దిగువ పేర్కొనిన విధంగా షెడ్యూలు 'A' ప్రకారం స్థిరాస్తు/లను టైటిల్ డీడ్‌లు/సాధారణ తనఖా (సమోదిత తనఖా). (షెడ్యూలు ఎ యందు పేర్కొనబడిన ఆస్తులు మొత్తంగా "సెక్యూర్డ్ అసెట్స్").
4. మీరు పైన తెలుపబడిన ఆర్థిక సహాయాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు మరియు నిర్లక్ష్యం చేసి డీఫాల్టర్ ఆయ్యారు. ఇట్టిది రుణ మంజూరు నిబంధనలు, రుణ ఒప్పందాలు మరియు సెక్యూరిటీ డాక్యుమెంట్లలోని నిర్దేశితాలను ఉల్లంఘించడమే. తదనుగుణంగా బ్యాంకు పైన తెలిపిన మీ యొక్క ఖాతా/లను చట్టపు విభాగము 2(0) ప్రకారంగా 21-10-2022 తేదీ నుండి "నిరర్ధక ఆస్తి" (NPA) గా వర్గీకరించడం జరిగింది.
5. మీరు 23-12-2022 నాటికి రూ.29,68,509.84 (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల తొమ్మిది మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే)లను చెల్లించాల్సి ఉంది మరియు 24-12-2022 నుండి తదుపరి వడ్డీ 10.35% చొప్పున బకాయి మొత్తం, నెలసరి వాయిదాలతో పాటుగా ఇతర వ్యయాలు మరియు ఖర్చులను చెల్లించవలసి ఉంటుంది. ఐతే ఎన్నిమార్లు విన్నవించినా మరియు డిమాండ్ చేసినప్పటికిని, మీరు రుణాన్ని/ఆర్థిక సహాయాన్ని తిరిగి చెల్లించడంలో నిర్లక్ష్యం వహించారు.
(6) ఈ బ్యాంకు చట్టపు విభాగము 2(zd) ప్రకారముగా "సెక్యూర్డ్ క్రెడిటార్"గా గలదు మరియు మీకు ఈ నోటీసును పంపే హక్కును కలిగియున్నది.
(7) కావున, మేము, 23-12-2022 నాటికి రూ.29,68,509.84 (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల అరవై ఎనిమిదివేల ఐదు వందల తొమ్మిది మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే)లను చెల్లించాల్సిందిగా డిమాండ్ చేయుచున్నాము మరియు 24-12-2022 నుండి 10.35% చొప్పున భవిష్యత్ వడ్డీ, జరిమానా వడ్డీ, ఇతర ఛార్జీలు, వ్యయాలు మరియు ఖర్చులతో కలుపుకొని ఈ డిమాండ్ నోటీసు తేదీ నుండి 60(అరవై) రోజులలోగా చెల్లించాల్సిందిగా డిమాండ్ చేయుచున్నాము, లేని పక్షంలో ఈ బ్యాంకు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా, మాకు గల ఇతర హక్కులు, మరియు నివారణ చర్యలను ఎటువంటి వివక్ష లేకుండా, చట్టంలో నిర్దేశితపరిచిన వివిధ చర్యలను తీసుకొనవలసి యుంటుందని తెలుపుచున్నాము.
(8) మీకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు స్వీకరించిన మీదట మీరు చట్టపు విభాగము 13(13)లో తెలుపబడిన విధంగా ఈ బ్యాంకునకు తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తుల విషయంలో బ్యాంకు యొక్క వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితుల్లోను, ఎటువంటి విధంగాను బ్యాంకు హక్కులను భంగం కలిగించే విధంగా వ్యవహరించరాదని తెలియజేయబడుచున్నది. చట్టపు విభాగము 29 ప్రకారముగా, ఎవరేని వ్యక్తి నిర్దేశితాలను ఉల్లంఘించినచో లేదా ఉల్లంఘనకు ప్రయత్నించినచో లేదా ఉల్లంఘనకు ప్రోత్సహించినచో, అట్టి వారు ఒక సంవత్సర కాలానికి జైలు శిక్షకు, జరిమానాకు లేదా పై రెండింటికి శిక్షార్హులు అగుదురని తెలియజేయుచున్నాము.
(9) అంతేకాకుండా, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా మీరు రుణ మొత్తం చెల్లించుటలో విఫలమైన పక్షంలో చట్టపు విభాగము 13(4) ప్రకారం బ్యాంకు ఎటువంటి చర్యనైనా తీసుకోగలదు మరియు ఈ బ్యాంకు ద్వారా చేయబడిన అన్ని వ్యయాలను, ఛార్జీలను మరియు ఖర్చులను చెల్లించవలసి ఉంటుంది. ఒకవేళ తనఖా పెట్టబడిన ఆస్తుల అమ్మకం ద్వారా బ్యాంకు సంతృప్తి మేరకు బకాయి మొత్తం వసూలు కాని పక్షంలో, మిగులు బకాయిల వసూలు కోసం బ్యాంకు వ్యక్తిగతంగా, సంయుక్తంగా మరియు అనేకంగా మీ యొక్క స్థిర, చరాస్తుల అమ్మకం ద్వారా బకాయిలను వసూలు చేయగలిగి ఉంటుంది.
(10) చట్టపు విభాగము 13(8) యందు తెలుపబడిన విధంగా మీరు తనఖా పెట్టబడిన ఆస్తుల అమ్మకము/వేలము యొక్క తేదీకి ముందుగా బ్యాంకు ద్వారా చేయబడిన ఖర్చులు ఛార్జీలు మరియు వ్యయాలతో పాటుగా బకాయి మొత్తాన్ని పూర్తిగా చెల్లించిన మీదట తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందే హక్కును కలిగియున్నారు.
(11) ఇట్టి నోటీసు బ్యాంకు ద్వారా చేపట్టబడే ఇదే తరహా ఇతరత్రా చర్యలు లేదా తగువిధమైన మరియు చట్ట ప్రకారంగా గల ఏదేని ఇతర అవసరమైన బ్యాంకు హక్కులకు భంగం కలుగని విధంగా జారీ చేయబడినది.

షెడ్యూలు – 'A'
తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు

గుంటూరు జిల్లా, గుంటూరు ఉప-జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో గల గుంటూరు గ్రామం యొక్క డోర్ నెం. 579, డోర్ నెం.లు, 578, 568/1, 567-A మరియు గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో సర్వే నెం. డోర్ నెం. 579, 578/1A, 568/1A & amp, 567-A లలో గల మొత్తం విస్తీర్ణం ఎ॥7.00 సెంట్లు యందలి 18360 చ॥ గజములు లేదా 15351.34 చ॥ మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలము. సరిహద్దులు (సమీప డోర్ నెం. 15-15-79): తూర్పు: టి.లక్ష్మీ నారాయణ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, ఉత్తరం: బి.వెంకట సుబ్బయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి మరల, తూర్పు: 40' వెడల్పు రోడ్డు మరియు తోట వెంకటేశ్వర్లుకు చెందిన ఆస్తి, దక్షిణం : తోట సాంబయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి మరల, తూర్పు: తోట సాంబయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, మరల దక్షిణం : తోట వెంకటేశ్వర్లుకు చెందిన ఆస్తి, పడమర: తొలుసూరి సదాశివరావు, తలారి రాము మరియు విక్రయదారులు శ్రీ మంచికలపూడి శ్రీనివాసరావుకు చెందిన మిగతా ఆస్తి నెం. మరల, ఉత్తరం: గుడి రాంప్రసాద్ మరియు ఇతరులకు చెందిన ఆస్తి మరల పడమర: ఆతోట చలపతిరావుకు చెందిన ఆస్తి, మరల ఉత్తరం: ఆతోట శ్రీదేవికి చెందిన ఆస్తి.

షెడ్యూలు – 'B'

తిరుమల గార్డెన్‌లోని శ్రీ వేంకటేశ్వర బ్లాకు యందలి గ్రౌండ్ ఫ్లోర్‌లో గల ట్రిపుల్ బెడ్‌రూం ఫ్లాట్ నెం. 102, అవిభాజ్య, అనిర్దేశిత మరియు విభజించ వీలులేని 63.50 చ॥గ॥ (లేదా) 53.09 చ॥మీ॥ మొత్తం విస్తీర్ణం 18360 చ॥గ॥ లేదా 15351.34 చ॥మీ॥ (షెడ్యూలు-ఎ) యందు గల ఫ్లాట్. సరిహద్దులు : తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ కారిడార్, మెట్లు, లిఫ్టు; పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
ఈ యొక్క నాలుగు సరిహద్దులలో 1500 చ॥ అడుగుల విస్తీర్ణం గల ఫ్లాట్ (శ్రీ వేంకటేశ్వర బ్లాకు యొక్క స్టిల్ట్ ఏరియా యందు కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్ ఏరియా సహా) కామన్ ప్యాసేజీలు, కామన్ సదుపాయాలు, అన్ని సౌకర్య హక్కులు మరియు నిర్దేశితాలతో కూడిన ఫ్లాట్.

భవదీయులు
అధీకృత అధికారి
ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్

వార్త

బలహీనమైన మనస్సు ఎప్పుడూ మాట్లాడాలని ఉబలాటపడితే, దృఢమైన మనస్సు మాత్రం మౌనాన్ని కోరుకుంటుంది.

-జెనో

# అగ్నికి మూలం అక్రమాలేనా?

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని ఒకపక్క తెలంగాణ పాలకులు శక్తివంచన లేకుండా కృషిచేస్తుంటే మరొకపక్క కొందరు అధికారుల,దళారుల అవినీతి, నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో భాగ్యనగర ప్రతిష్టకు మచ్చ పడుతుందేమోననిపిస్తున్నది. గురువారం సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులో బహుళ అంతస్తుల భవనంలో చెలరేగిన అగ్నికీలలు ఆ ప్రాంత ప్రజలను అతలాకుతలం చేశాయి. దాదాపు పదకొండు గంటలపాటు నిరవధికంగా కొనసాగిన అగ్నికీలలు మొత్తం భవనానికి బీటలు వారించింది. సుడులు తిరుగుతూ దట్టమైన పొగ పెద్దఎత్తున వ్యాపించడంతో ఆ పరిసరప్రాంతాల ప్రజలు ఉక్కిరిబిక్కిరై తీవ్ర భయాందోళనతో పరుగులు తీశారు. ఈ సంఘటనలో భవనంలో చిక్కుకుపోయిన నలుగురు కార్మికులను అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. మరో ముగ్గురు మృతి చెందినట్లు శుక్రవారం వెలుగు చూసింది. నిత్యం జన సమ్మర్థంగా ఉండే ఈ ప్రాంతంలో రెండు సెల్లార్లతో కూడిన ఐదంతస్తుల భవనంలోని దక్కన్ స్పోర్ట్స్ నైట్‌వేర్ మాల్‌లో గురువారం ఉదయం పదిన్నర గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. రాత్రి పదకొండు గంటల వరకు మంటలు కొనసాగాయి. పరిసర ప్రాంతాల్లో వందలాది ఇళ్లల్లోని కుటుంబాలను, దుకాణాలను ఖాళీ చేయించారు. మంటలు ఆర్పేపనిలో ఉన్న అగ్నిమాపక సిబ్బందిలో కొందరు ఊపిరి ఆడక స్పృహ తప్పిపడిపోవడంతో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. తొలుత సెల్లార్‌లో మంటలుచెలరేగి అగ్నిమాపక సిబ్బంది చర్యలతో కొంత అదుపులోకి వచ్చినట్టు కన్పించినా ఆ తర్వాత అవి పెరిగి పోయాయి.కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాను బట్టి తెలుస్తున్నది. సెల్లార్‌లోని ఒక దాంట్లో క్రీడాదుస్తుల తయారీ యూనిట్ ఉండగా మరొక దాంట్లో కార్ల అలంకరణ షాప్ నడుస్తున్నట్లు పోలీసులు చెప్పారు. టన్నుల కొద్దీ దుస్తులు గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉంచి వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఒకటి, రెండు అంతస్తులు కూడా వస్త్రగోదాములుగానే ఉపయోగిస్తున్నట్లు చెప్తున్నారు.దాదాపు ముప్ఫై అగ్నిమాపక శకటాలతో సిబ్బంది మంటలతో పోరాడి గురువారం అర్థరాత్రి అదుపులోకి తీసుకువచ్చారు. ముఖ్యంగా నిబంధనల ప్రకారం భవనానికి చుట్టూ ఉండాల్సిన ఖాళీ స్థలం లేకపోవడం, నీళ్ల వెదజల్లడానికి అగ్నిమాపకదళం తీవ్రఇబ్బందులకు గురైంది.సికింద్రాబాద్ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరగడం ఇది మొదటిసారి కాదు.గత యేడాది జనవరి 16న సికింద్రాబాద్ క్లబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోయినా భారీగా ఆస్తినష్టం జరిగింది. అదే యేడాది మార్చి 23న తెల్లవారుజామున సికింద్రాబాద్ బోయిగూడాలోని తుక్కుగోదాములో జరిగిన అగ్నిప్రమాదంలో డజన్ మంది బీహార్ కూలీలు మరణించారు. మే 18న గోలక్‌పూర్‌లోని మరొక తుక్కుగోదాము మంటల్లో చిక్కుకొన్నది. ఇక సెప్టెంబరు 12న సికింద్రాబాద్ రూబీ హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలోమరో డజన్‌మంది చనిపోయారు. గురువారం జరిగిన దుర్ఘటన వ్యవస్థలోని లోపాలను, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది.ప్రధాన రహదారిపై అవసరమైన అన్ని అనుమతులు తీసుకోకుండా బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించి వాణిజ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అధికారులు ఎవ్వరూ ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం పలువిమర్శలకు తావిస్తున్నది. దక్కన్ మాల్ నిర్మాణంలో అనేక నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఇప్పుడు వెలుగుచూస్తున్నది.అగ్నిమాపకశాఖ నుంచి నిరభ్యంతర సర్టిఫికేట్ కానీ సెడ్‌బ్యాక్ లేకపోవడాన్ని గుర్తించారు. ఎందుకోఏమోకానీ జంటనగరాల్లో నిర్మాణాల విషయంలో హైదరాబాద్ కార్పొరేషన్ అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతుందనే ఆరోపణలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నది. దేశంలోనే స్థానిక సంస్థలకు ఆదర్శంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతూనే ఉంది. ఒకపక్క రోడ్ల వెడల్పు పేరుతోఇళ్లు కూలగొడుతున్నారు.మరొకపక్క నడిరోడ్డులో ఇళ్లు నిర్మిస్తున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారనే ఆరోపణలను తోసిపుచ్చలేం. నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేషన్ నుంచి అనుమతులు పొందిన ప్లాన్లలో ఇష్టానుసారంగా మార్పులు చేర్పులుచేసి నిర్మిస్తున్నారు. ఏకంగా చెరువును ఆక్రమించుకొని ప్లాట్లుచేసి అమ్ముకుంటున్నారు. మురికికాలువలను కూడా వదిలిపెట్టడం లేదు. మరమ్మత్తుల పేరుతో రోడ్లపైకోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నా ఒకపక్క రోడ్డువేస్తుంటే మరొకపక్క పెచ్చులు లేచి గుంతలు ఏర్పడుతున్నాయి. ఇక గల్లీల పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. దీనికితోడు డ్రైనేజీ పైపుల సైజు పెంచకుండా వందలసంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతి ఇస్తున్నారు.దీంతో మురికినీరు పైపుల్లో పట్టక రోడ్లపైకి ప్రవహిస్తున్నది. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, ఫ్లూ వంటి రోగాలను శక్తివంచనలేకుండా పెంచుతున్నాయి.మంత్రులు అప్పుడప్పుడు ఆకస్మిక పర్యటన చేసి ప్రజల ముందు అధికారులపై ఆగ్రహవేశాలు వ్యక్తం చేస్తుంటారు. విస్తరిస్తున్న నగరానికి అనుగుణంగా కొత్త కాలనీలు వస్తున్నా డ్రైనేజీ వ్యవస్థ ఇంకా పటిష్టం కాలేదనే చెప్పొచ్చు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించడం సాధారణమైపోయింది. ఇక ప్రకటనలు, హెచ్చరికలు, కమిటీలు అంటూ కాలయాపన చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మితమవుతున్న అక్రమ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టాలి. ఇందులో ఏలాంటి ఒత్తిడికైనాలొంగి, నిర్లక్ష్యం చేసినా దేశంలోనే ఆదర్శంగా ఉండాల్సిన కార్పొరేషన్ అధోగతిపాలుకాక తప్పదు.

నీతో నీవు వ్యవహరించేటప్పుడు నీ బుర్ర ఉపయోగించు. ఇతరులతో వ్యవహరించేటప్పుడు హృదయాన్ని ఉపయోగించు.



స్వామి చిన్మయానంద

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

## ప్రజావాక్కు

### సామాజిక న్యాయం చాటాలి

**అవినీతిపరులకు** ఎన్ని కఠినశిక్షలు విధించినా సమాజంలో అక్కడక్కడ లంచగొండితనం బయటపడుతూనే ఉంది. ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్,వ్యవసాయం, పోలీసు శాఖల్లో ఇది ఎక్కువగాకన్పిస్తుంది.ఇందులో కేంద్ర,రాష్ట్రసర్వీసుల్లో పనిచేసే చిన్నాపెద్ద అధికారులు ఉంటున్నారు. జనం ఏదోలా లంచం డిమాండ్ చేస్తూ వేధిస్తున్నారు.అలాంటివారిపై సర్కారు నామమాత్రపు చర్యలతో సరిపెడుతోంది. అయితే లంచగొండిలకు శాఖపరమైన చర్యలతోపాటు, మరెప్పుడూ లంచం తీసుకోనని ప్లకార్డులు ప్రదరిస్తూ రోడ్డుపై నిల్చోపెట్టాలి. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి రోడ్డుపై ఒకరోజు ట్రాఫిక్ డ్యూటీని కోర్టుశిక్షగా విధిస్తుంది. ఇది వాళ్లకి సామాజిక శిక్షగా చెప్పవచ్చు.ఇలాచేస్తే అవినీతిపరుల్లోనూ మార్పురావచ్చు.సామాన్య పౌరులకు విధించినట్టే. లంచగొండిలకూ ఇలాంటి శిక్ష అమలు చేసి సామాజిక సమన్యాయం చాటాలి. జనం నుంచి ఈ భావన వ్యక్తమవుతోంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### తారు రోడ్లు వేయాలి

**భారత ప్రభుత్వం** ప్రతి వీధికి, ప్రతి నగరానికి ముఖ్యంగా ప్రతి మారుమూల గ్రామానికి తారు రోడ్లు వేయాలి. ప్రస్తుతం మారుమూల గ్రామాలకు రోడ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేక డోలిల్లో ఎంతో చెమటోడ్చి పట్టణాలకు వెళ్లే పరిస్థితి దుస్థితి ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ నగర వీధుల్లో, గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. కానీ సిమెంటు రోడ్లను మంచి నీరు కనెక్షన్‌కోసం పైప్‌లైన్‌కోసం సిమెంట్ రోడ్లు తోవుతున్నారు.పైగా సిమెంట్ రోడ్ వేయడానికి ఖర్చు అవుతుంది. కావున ప్రభుత్వం అధ్వాన్నంగా మారిన గుంతల రోడ్‌ల స్థానంలో, కొత్తగా వేసే రోడ్‌లను సైతం తారు రోడ్ వేయాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### మహిళలకు రక్షణ కల్పించాలి

**ఇటీవలి** కాలంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి. పనిచేసే ప్రదేశాలలో, ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు, కళాశాలల్లో చదివే విద్యార్థినులకు రక్షణలేకుండా ఉంది. మహిళలు,బాలికలకు ప్రమాదకర పరిస్థితులు ఎదురైతే ఏవిధంగా తమనుతాము రక్షించుకోవాలో అవగాహన కల్పించాలి. అదే విధంగా మహిళలపై దాడులు చేస్తే విధించే శిక్షణలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పనిచేసే ప్రదేశాలలో మహిళలపై ఇతర ఉద్యోగులు, పైఅధికారుల నుండి వేధింపులు జరగకుండా చూడాలి. రక్షణ కమిటీలు ఏర్పాటు చేసి వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.

-తోట యోగేందర్, నల్గొండజిల్లా

### నమ్మేదెలా?

**ముఖ్యమంత్రిగారు** ఇటీవలకాలంలో ప్రభుత్వ వేదికలపై నుంచి నన్ను నమ్మండి, నన్నేనమ్మండి అని ప్రజలను వేడుకుంటున్నారు. అయితే బాబాయి హత్య కేసులో రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని, సాక్షులను, చివరకు సి.బి.ఐ.ని కూడా బెదిరిస్తున్నారని, విచారణ ప్రక్రియను రాష్ట్రం వెలుపల జరపాలని వివేకానంద రెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే అందరి వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని కేసును పక్క రాష్ట్రానికి తరలించారు.ముఖ్యమంత్రిని కుటుంబ సభ్యుల నుంచి సుప్రీంకోర్టు వరకు ఎవరూ నమ్మడం లేదు. పెట్టుబడిదారులు ఎప్పుడో రాష్ట్రం వైపు చూడటం మానేశారు. కోడి కత్తి కేసు అతీగతీ లేదు. ప్రజలు ఈ వాస్తవాలని గమనిస్తున్నారు. నా వెంట్రుకలు ఎవరూ పీకలేరు అని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి గారు నన్నే నమ్మండి అని వేడుకోవడం విచిత్రంగా ఉంది.?

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### యధేచ్ఛగా గోవుల అక్రమ రవాణా

**తూర్పుగోదావరి** జిల్లా గొల్లప్రోలు జాతీయ రహదారి మీదుగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి నిత్యం ట్రావెలర్స్ టెంపోలో వందల కొద్దిగోవులను అక్రమంగా రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం. కొంత మంది అక్రమ వ్యాపారస్తులు అన్ని నిబంధనలకు నీళ్లొదిలి ఒడిశా, మధ్యప్రదేశ్‌ల నుండే కాకుండా రాష్ట్రంలో కొత్త వలస, పార్వతీపురం, శ్రీకాకుళం, నర్సీపట్నం, పాడేరు మున్నగు ప్రాంతాల నుండి టెంపో వాహనాలలో వందల సంఖ్యలో గోవులను తాళ్లతో కట్టేసి, చోటు లేకపోయినా కుక్కేసి అమానవీయంగా సామర్లకోట, పిఠాపురం ప్రాంతాల్లో ఉన్న పశువుల కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ పశువులను అతి కిరాతకంగావధించి మాంసాన్ని ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రాలకు ఆలవాలమైన పిఠాపురం, సామర్లకోట ప్రాంతాలలో గోవధ జరుగుతుండడం బాధాకరం.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### బస్సుల్లో వికలాంగుల సీట్లు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఆర్టీసీ బస్సులలో వికలాంగుల కోసం ఒక సీటు ప్రతీ బస్సులలో ఉంటుంది. దానిలో తప్పక వికలాంగులు కూర్చునే విధంగా డ్రైవర్, కండక్టర్ కృషి చేయాలి. వికలాంగుల బస్‌సాప్ ఉన్నవారినే కూర్చోనివ్వాలి. శారీరక వికలాంగులకు సహకరించాలి. వాళ్లు నిలబడలేరు. వారిని ఇబ్బందిపెట్టడం సరికాదు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చట్టం అందరికి సమానమేనా?

**అధికారంలో ఉన్నప్పుడు కన్నుమిన్నుకానకుండా వ్యవహరించి కనుమరుగైపోయిన వారు ఎందరో ఉన్నారు. మరెందరో అధికారులు రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తి వారి సేవలో తరించి అధికారం నుంచి దిగిపోగానే ఎలాంటి పాట్లుపడుతున్నారో ప్రత్యక్షంగానే చూస్తున్నాం. అందుకే అంటారు 'అధికారాంతమునందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్'. ఏదిఏమైనా చట్టం అందరికి సమానమనే మాటలు చెప్పడం కాదు. ఆచరణలో చూపాలి. అప్పుడే పాలకులు చెప్పే మాటలకు అర్థం,పరమార్థం ఉంటుంది. అంతేకాని మేము చెప్పడానికే ఉన్నాం, మీరువినడానికే ఉన్నారు అన్నట్టుగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

'దొరతనంబు నందు దొంగతనంబు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు' అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో, ఏ అనుభవంతో, ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందో కానీ ప్రస్తుత పరిస్థితులు పరిశీలిస్తే వారుచెప్పింది అక్షరాల నిజం అనిపిస్తుంది. కానీ మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేమీ దృష్టిలో పెట్టుకోకుండా కుల, మత, వర్గ, లింగ, బేధాలు లేకుండా అందరికి సమానంగా ఉండేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని భావించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, లేక దక్షిణప్రభావంలో పడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు చట్టం నుంచి తప్పించుకోగలుగుతున్నారు. అన్నింటికంటే మించి ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బయటపడగలుగుతున్నారు. ఉన్నతస్థాయిలో మరికొందరు బడా పారిశ్రామికవేత్తలు వేలాది కోట్ల రూపాయలను బ్యాంకులను ముంచి విదేశాల్లో విలాసాల్లో మునిగితేలుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి, పటిష్టంగా రికార్డులు తయారుచేసి, అవసరమైన సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తులు సక్రమంగా జరగకపోతే మరికొన్ని సందర్భాల్లో ఆశ్చర్యకరంగా అధికారులే స్వయంగా కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలు పడి కోర్టుల ముందుకు రుజువులు సర్వంసిద్ధం చేసుకున్నప్పుడు కొందరు రాజకీయ నేతలు తమ అధికారాలను ఉపయోగించి మోకాలొడ్డుతున్నారు. అలాంటి సందర్భాల్లో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ పెరిగిపోతున్నది. దీనికితోడు ఏనాడో తయారు చేసిన చట్టాలు, నిబంధనలో ఉన్న లొసుగులను నేరస్తులు ఉపయోగించుకోగలుగుతున్నారు. అందుకే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా బ్రిటిష్ పాలకులు తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను ప్రస్తుతం మారిన పరిస్థితులకు కాలానుగుణంగా సవరించాలనే పోలీసుల వాదన కూడా సమంజసమే. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండాలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. పోలీసుల ప్రవర్తనలో మార్పులు తీసుకురావాలని రెండు,మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా, కొంతమేరకు ఫలితాలు కన్పిస్తున్నా ఆశించినస్థాయిలో అవి జరగలేదనే చెప్పొచ్చు.ఇందుకు కిందిస్థాయి అధికారులను నిందించేకంటే ఉన్నతస్థాయిలో ఉన్న కొందరు అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడిలకు తలొగ్గడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం.గతంలో కూడా పోలీసు ఉన్నతాధికారులు కొందరు రాజకీయ నాయకులతో మమేకమైనా పైకి కన్పించకపోయేవారు. చట్టవిరుద్ధమైన పనులు చేయమని కొందరు నేతలు పురమాయించినా గౌరవప్రదంగానే తిరస్కరించేవారు. తమ ఉద్యోగాలకే కాదు ఆ తర్వాత రాజకీయంగా కూడా ఇబ్బందులు వస్తాయని సున్నితంగా విడమరిచి నచ్చచెప్పిన అధికారులు ఎందరో ఉన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. నేతలు చెప్పాల్సిన పనిలేదు వారి పెదవుల కదలికలను పసిగట్టి ఆఘమేఘాలపై వారు కోరుకున్న పనులను చేసిపెడుతున్నారు. ఇందువల్ల వారికే కాదు వారు అధిష్టించిన పదవులకు ఎంతటి అప్రతిష్ట తెస్తున్నారో గ్రహించలేకపోతున్నారు. ఇది అన్ని విభాగాల్లో ఉన్నా పోలీసుశాఖలో రోజురోజుకు పెరిగిపోతుండడంవల్ల సామాన్యులు ప్రత్యక్షంగా ఇబ్బందులకు గురవుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా కూడా విస్తరించిందనే చెప్పొచ్చు. దీంతో వైట్‌కాలర్ నేరస్తులకు ప్రజలను ప్రత్యక్షంగా మోసం చేసే దగాకోరులకు అలుసుగా మారిపోతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని

**ఒక్క మాట**

కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. ఇలాంటి ఆత్మహత్యలు దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే గత దశాబ్దంలో ఇరవైవేల కోట్లకుపైగా ఫైనాన్స్‌కంపెనీలు, చిట్‌ఫండ్ కంపెనీలు మోసం చేసి దోచుకుంటున్నట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. ఇందులో రికవరీ మాట ఎలా ఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరొకపక్క మోసపోయినవారు బాధిత సంఘాలు అంటూ ఏర్పడి ధర్నాలు, రాస్తారోకోలు,తదితర ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ఫలితాలు ఉండడం లేదు. ఇందులో కొందరు డబ్బు తిరిగి రాదనే నిరాశతో బలవన్మరణాలకు కూడా పాల్పడుతున్నారు. ఇంకొకపక్క ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన ఈ మోసగాళ్లల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది. ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. ఈ విషయంలో కొందరు బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలాఉన్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా కొందరు అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివి లేదా? లాభం వస్తే మా వద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించి మళ్లీ పోలీసుస్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు ఇది పూర్తి సివిల్ తగాదా అని, జోక్యం చేసుకోవడానికి వీలులేదని,కోర్టుకువెళ్లి చట్టపరంగా చర్యలు తీసుకొని వసూలు చేసుకోమని సలహాలు ఇచ్చేవారు కూడా ఉన్నారు. ఒకవేళ ఏదైనా కారణంతో కేసు నమోదు చేయాల్సివస్తే రకరకాల ఆధారాలు, సాక్ష్యాల కోసం అడుగుతున్నారు. అయితే ఇలాంటి ఫిర్యాదులు అన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలుకూడా విపరీతంగా పెరిగిపోయాయనడంలో సందేహంలేదు. ముఖ్యంగా పెరిగిన విఐపిల బందోబస్తులోనే ఎక్కువ సమయం గడిచిపోతున్నది. ఆయాప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా అరాచక శక్తులు విజృంభించడంతోపాటు శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పువస్తుందన్న భయంతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఇక కొందరు రాజకీయ నేతలు పోలీసు అధికారులతో ప్రవర్తిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంటున్నది. ధర్నాలు, నిరసనలు జరుగుతున్నప్పుడు పరిస్థితి చేజార కుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత పోలీసులపైన ఉంది. ఆ విధుల నిర్వహణలో క్షేత్రస్థాయిలో ఉన్న పోలీసు సిబ్బందిపై కొందరు నేతలు వాడుతున్న భాష, చేస్తున్న విన్యాసాలు వారి స్థాయికి తగినట్టుగా లేవు. ఇక ఎన్నో ప్రతిష్టాకరమైన కేసుల్లో దర్యాప్తు అధికారులు ముందుకు అడుగు వేయలేకపోతున్నారు. దర్యాప్తు పేరుతో ఏళ్లతరబడి జాప్యం జరుగుతున్నది. రాజకీయ ఒత్తిడి కారణంగా కేసులను నిద్రపుచ్చుతున్నారనే అపవాదు మూటకట్టుకుంటున్నారు. ఏదో చిన్నఆధారం దొరికితేనే దాని ద్వారా లోతైన పరిశోధనలు చేసి మొత్తం కూపీలాగి దోషులను కనిపెట్టగలిగిన సత్తా, సమర్థత ఉన్న మన పోలీసు యంత్రాంగం కొన్ని కేసుల్లో వివరాలు స్పష్టంగా కనపడుతున్నా ఎందుకు నిందితులను పట్టుకోలేకపోతున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అలాంటి సంఘటనలు ఎన్నో ప్రభుత్వాల ప్రతిష్టను దిగజార్చుతున్నాయి. నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. పేర్లురాసి, కేసుల వివరాలు చెప్పి వారిని ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ ఏ కేసులో ఎవరెవ్వరు బాధ్యులో, ఏ కేసును ఎవరు ముందుకు నడవకుండా చేస్తున్నారో ప్రజలందరికి తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు కన్నుమిన్నుకానకుండా వ్యవహరించి కనుమరుగైపోయిన వారు ఎందరో ఉన్నారు. మరెందరో అధికారులు రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తి వారి సేవలో తరించి అధికారం నుంచి దిగిపోగానే ఎలాంటి పాట్లుపడుతున్నారో ప్రత్యక్షంగానే చూస్తున్నాం. అందుకే అంటారు 'అధికారాంతమునందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్'. ఏదిఏమైనా చట్టం అందరికి సమానమనే మాటలు చెప్పడం కాదు. ఆచరణలో చూపాలి. అప్పుడే పాలకులు చెప్పే మాటలకు అర్థం,పరమార్థం ఉంటుంది. అంతేకాని మేము చెప్పడానికే ఉన్నాం, మీరువినడానికే ఉన్నారు అన్నట్టుగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# ధూమ, మద్యపానంతో చితికిపోతున్న కుటుంబాలు

సి.హెచ్. ప్రతాప్

ఇరవై ఒకటోవ శతాబ్దం చివరి నాటికి ప్రపంచ వ్యాప్తంగా ధూమపానం చేసేవారిలో ఆరు కోట్ల ఇరవై లక్షల మంది ప్రాణాలను కోల్పోనున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్గాలు చెబుతున్నాయి. అందులో ముప్పై లక్షల మంది ఒక్క భారతదేశంలోనే ఉంటారన్న సదరు నివేదిక ఆందోళన కలిగిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి ఆరుగురిలో ఒకరి మృత్యువు కేవలం ధూమపానం కారణంగానే సంభవిస్తోందని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. మనదేశ వయోజనుల్లో 35 శాతం మంది ఏదో ఒక రూపంలో పొగాకును వినియోగిస్తున్నట్లు మరొక సర్వే స్పష్టం చేసింది. పొగాకు వినియోగం వల్ల మధుమేహం, కేన్సర్, గుండెజబ్బులు, శ్వాసకోశ వ్యాధులు సోకుతున్నాయని డబ్ల్యూహెచ్ఓ ఏనాటి నుంచో చెప్తూనే ఉంది. అయినా వాటి వినియోగం తగ్గడం లేదు. 1981 నుండి దేశంలో పొగాకు వినియోగించేవారి సంఖ్య ఏటా మూడు శాతం పెరుగుతోంది.ధూమపానం, మద్యపానం స్టేటస్ సింబల్‌గా భావిస్తూ, వీటిని సేవించని వారిని ఎందుకూ కొరగాని వారుగా భావించడం జరుగుతోంది. యేటా కేన్సర్‌వలన సంభవిస్తున్న మరణాలలో 62శాతం ధూమపానం, మద్యపానం వినియోగదారులే ఉన్నారని 2017లో జాతీయ ఆరోగ్యమండలి ప్రజలను హెచ్చరించింది. పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై ప్రభుత్వం యేటా వివిధ రూపాలలో కోట్లాది రూపాయలు వసూలు చేస్తోంది. ఈ ఉత్పత్తులను అమ్ముకునేందుకు అధికారికంగా లైసెన్సులు ఇస్తోంది. దీంతో ఎక్కడపడితే అక్కడ అమ్మకాలు జరుగుతున్నాయి. దేవాలయాల ముందు, పాఠశాలల ముందు ఒక్క చోటేమిటి మంచినీళ్లు దొరకని గ్రామాలున్నాయేమోకానీ, బీడీలు, సిగరెట్లు దొరకని గ్రామాలు దేశంలో ఎక్కడా ఉండకపోవచ్చు. ఒకపక్క ఆదాయం కోసం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మరో పక్క సాగును నిషేధిస్తూ ఉత్తర్వులుజారీ చేయడం ఎంతవరకు



సమంజసం? కాగితాలపై చట్టాన్ని చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. అంతకంటే ముందు పొగాకు సాగు మీద ఆధారపడిన కుటుంబాలను ఆదుకోవాలి. నిషేధం వల్ల జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇక మద్యపానం విషయంలో ప్రభుత్వాలు మరీ విచిత్రమైన వైఖరి అవలంబిస్తున్నాయి. యేటా మద్యపానం కారణంగా మూడు లక్షల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి దారిద్ర్యరేఖ దిగువకు జారిపోతున్నాయని 2014లోనే జాతీయ కుటుంబసంక్షేమ మండలి హెచ్చరించింది. అయితే ఇవేమీ పట్టని ప్రభుత్వాలు మద్యాన్ని ఒక ఆదాయ వనరుగా భావించి ఇష్టారాజ్యంగా లైసెన్సులు ఇవ్వడం ప్రారంభించాయి. ఫలితంగా వీధికో మద్యంషాపు నెలకొనే పరిస్థితి ఏర్పడింది. ఇక గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా బెల్టుషాపులను ప్రారంభించి మద్యాన్ని ఏరులైపారిస్తున్నారు. మద్యపానం కారణంగా సగటున నగరాలలో వినియోగదారులు 30శాతం, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సగటున 60శాతం తమ ఆదాయాన్ని మద్య, ధూమపానం కోసం వినియోగిస్తున్నారని, అందువలన ఈ రెండింటినీ వెంటనే నిషేధించాలని సామాజిక నిపుణులు, వైద్యులు, సంఘసంస్కర్తలు దశాబ్దాలుగా విజ్ఞప్తి చేస్తున్నా అవి ప్రభుత్వాల ముందు బధిర శంఖారావమే అవుతోంది. దేశంలోనికి వేగంగా చొచ్చుకువస్తున్న పాశ్చాత్య విషసంస్కృతి వలన ఈవిషపు అలవాట్లకు ఎక్కువగా యువత బానిసలైపోతుండడం బాధాకరమైన విషయం. వీటికి నగరాలలో మత్తుమందుల వ్యసనం కూడా గత అయిదేళ్ల కాలంలో తోడై యువతను కాటేస్తోంది.సమాజం పట్ల బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తూ మన సినిమాలలో కూడా మద్యపానం, ధూమపానం ఒక సహజమైన అలవాటుగా చూపించే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రజలను ఈ వ్యసనాలనుండి రక్షించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు తమవంతు కృషి చేస్తూనే ఉన్నాయి. అయితే ఈ కృషికి ప్రభుత్వపరంగా కూడా మద్దతు తోడైనప్పుడే ధూమపానం, మద్యపానం నుండి మన సమాజం రక్షించబడుతుంది.ఇప్పటికే కేరళ, బీహార్ వంటి రాష్ట్రాలు సంపూర్ణ మద్యపానాన్ని అమలు చేస్తున్నాయి. మిగతా రాష్ట్రాలు కూడా ఈ రెండురాష్ట్రాల ప్రయత్నాలను స్ఫూర్తిగా తీసుకొని ధూమపానం, మద్యపానరహిత సమాజంకోసం చిత్తశుద్ధితో కృషి చేయాలి. ●

# కాంగ్రెస్ ఓటమికి బాధ్యులు అంతర్గత శత్రువులే!

డాక్టర్ కె. ఆసయ్య, ఐఐఎస్

ఏ దేశంలోనైనా అధికారంలో నెగ్గుకు రావడానికి ఎలాంటి చర్యలకైనా పాల్పడవచ్చుననే చాణిక్యనీతిని అనుసరించి దేశంలోనూ, రాష్ట్రాలలోనూ పలు ప్రభుత్వాలు ప్రయత్నంతో అధికారాన్ని అనుభవిస్తున్నాయి. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీని, పార్టీలను బలహీనపరచి, అసత్యాలతో అనైతికంగా పలు పద్ధతులను అనుసరించి అధికారాన్ని చేజిక్కించుకోవడం 1957లో ఇండియాలోనే మొదలైంది. 1950 నుండి 1980వరకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలను ఎదగనీయకుండా చేసి అధికారంలో కొనసాగింది.అందుకే కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకులు ఎవరూ ఉండరు. తన పార్టీ వారే శత్రువులుగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోనే కాంగ్రెస్‌ను ఓడించడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి, జరుగుతున్నాయి. ఇప్పటికీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేయరు. కాంగ్రెస్ వారే కాంగ్రెస్ పార్టీని ఓడించడం సహజంగా 1967 నుండి మొదలయింది. ఆనాడు కాంగ్రెస్ భూస్వాములు, లాయర్ల పార్టీ అనేవారు. అందుకే 1950 నుండి 1977, 1980-1984, 1984 నుండి 1989, 2004-2014 వరకు సంకీర్ణ ప్రభుత్వంలోనూ కాంగ్రెస్‌ను కాంగ్రెస్‌వారు బలహీనపరచడం, అధికారానికి దూరం చేయడం సహజంగా జరిగింది. కానీ ఏ ప్రతిపక్షం కాంగ్రెస్‌ను అధికారం నుండి తొలగించలేదు. కాంగ్రెస్ మద్దతుదారులు లేకుండా ఏ ప్రతిపక్షం కొనసాగేది కాదు. చివరకు తమిళనాడులో అన్నాడిఎంకెను, కేరళ, బెంగాల్‌లో కమ్యూనిస్టులను కాంగ్రెస్ చూసి చూడనట్లు కొనసాగించింది. కాంగ్రెస్‌తో కమ్యూనిస్టులు దోబూచులాడుతూ 36 సంవత్సరాలు కొనసాగాయి. 1975 అత్యవసర పరిస్థితి తరువాత కాంగ్రెస్ ఓడిపోగా జనతా పార్టీ అవతరించింది. 1980లో పుట్టి పెరిగిన భారతీయ జనతా పార్టీ వాజ్‌పాయి నాయకత్వాన అధికారానికి వచ్చి సెక్యులర్ ప్రజాస్వామ్య పద్ధతులను, రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యపరిపాలన చేసి అమెరికాతో శభాష్ అనిపించకుంది. సెటిలైట్ కమ్యూనికేషన్ రంగంలోనే మూడో దేశంగా ఎదిగింది. 2004లో బిజెపి అధికారం కోల్పోయి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంది. కాంగ్రెస్ సంకీర్ణ పార్టీల అవినీతి, అక్రమాస్తులు కూడబెట్టుకోవడం, నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పార్టీల వలన కాంగ్రెస్ పార్టీ బలహీనపడింది. అదే సమయంలో భారతీయ జనతాపార్టీ నూతన



నాయకత్వంలో రూపాంతరం చెందింది. ఏ స్థితిలోనైనా, ఏ పద్ధతిలోనైనా అధికారాన్ని చేజిక్కించుకోవడమే పరమావధిగా బిజెపి పనిచేసి గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని భారత్ నుండి విముక్త్ కాంగ్రెస్ నినాదంతో అధికారానికి రాకుండా చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చినా బలవంతంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపిలతోపాటు మాజీ కాంగ్రెస్ నాయకులైన ధనవంతులపై, మంత్రులపై మనీ లాండరింగ్ పద్ధతుల్లో ఆరోపణలు చేస్తుంది. మరికొందరిని అధికార బిజెపిలో చేర్చుకొని వారిని పునీతులను చేసి పార్టీలో అధికారపగ్గాలను అప్పగిస్తుంది. జాతీయ బిజెపి రాజకీయాలలో అందలమెక్కి ఆపరేషన్ పుష్పక్ అని, ఆపరేషన్ బెంగాల్ అని బుల్‌డోజర్ రాజకీయాలని బిజెపి ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, హర్యానా, మణిపూర్ లాంటి రాష్ట్రాలలో అధికారాన్ని కైవసం చేసుకుంది. బిజెపి పాలన ప్రాంతీయ పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారింది. అది బెంగాల్ ఎన్నికలలో తారాస్థాయికి చేరింది. బిజెపి పార్టీ మోడీ, షాల ద్వయం వ్యూహాలు, ఆలోచనల ప్రకారం నడుస్తుంది. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా నిలబెట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యూహకర్తలు, ఎత్తుగడులు పన్నే నాయకత్వం లోపం ఏర్పడింది. గాంధీ, నెహ్రు కుటుంబీకులలో దమ్మున్న నాయకులు కరవైనారు. దానితో వ్యూహరచన చేసేవారు లేరు. కుటుంబ వారసులు రాహుల్‌గాంధీ, అధ్యక్షురాలు సోనియాగాంధీ మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను ఉపయోగించి 2015లో ముగిసిపోయిన కేసును సుబ్రమణ్యస్వామి పిటిషన్ ఆధారం చేసుకొని మనిలాండరింగ్ చేశారు అనే కేసులో రాహుల్‌గాంధీని 10 రోజులు విచారించారు.సోనియాగాంధీకి కూడా ఇ.డి సమాన్లు పంపారు.వీరిద్దరిని కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలకు దూరం చేస్తూ, కీలక సమయంలో వారిని విచారణకు పిలవడం వలన కాంగ్రెస్ పార్టీని నడిపేవారు లేరు. ఇలాంటి ఎత్తుగడలు రాజకీయాలలో సహజం. కాంగ్రెస్‌ను ముక్త్ భారత్ చేయడం అంతసులభం కాదు. దేశంలో 25 శాతం మంది సాలిడ్ కాంగ్రెస్ సెక్యులర్ ప్రజాస్వామ్యపార్టీ అధికారానికి రావాలని కోరుకునే ఓటర్లు ఉన్నారు. కనుక కాంగ్రెస్‌ను ముక్త్‌భారత్ అంటే ఇండియా నుంచి తొలగించాలనుకోవడం సాధ్యమయ్యేపనికాదు. బిజెపి గెలవాలనుకోవడం తప్పుకాదు. కాంగ్రెస్‌ను దిగజార్చే ప్రయత్నం తప్పు. అందుకు మూల్యం చెల్లించుకోకతప్పదు. కాలమే దేశ దిశ,దశలను నిర్ణయిస్తుంది. 2024 ఎన్నికలు అంత ఈజీ కాదు. ●

# ప్లాస్టిక్ వాడుతున్న వారిపై ఇక నుండి దాడులు

### అదనపు కమీషనర్ ప్రాజెక్ట్స్ కెవి సత్యవతి

**విజయవాడ కార్పొరేషన్, జనవరి 20, ప్రభాతవార్త**

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యాన్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్‌ను అనుసరిస్తూ నగరపాలక సంస్థ సచివాలయం సిబ్బందితో మూడు ప్రత్యేక బృందాలతో దాడులు చేపట్టనున్నట్లు అదనపు కమీషనర్ ప్రాజెక్ట్స్ కెవి సత్యవతి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర



సమావేశాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కాలుష్యమండలి ఆదేశాల ప్రకారం నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్‌ను అనుసరిస్తూ నగరపాలక సంస్థ తదుపరి కార్యాచారణ, నియమ నిబంధనల అమలు కోసం సచివాలయం సిబ్బందితో శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సదస్సును నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ విజయవాడలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ బ్యాన్‌ను అమలు చేయడం జరిగిందని, దీనితో పాటు జనవరి 26 నుండి ప్లాస్టిక్ ఫ్లెక్సీలను పూర్తిగా నిషేధిస్తూ ఆదేశాలు ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ఈ నిబంధనలు కఠినంగా అమలు చేయడానికి 3 జోన్లలో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసామని వెల్లడించారు. వీటికి అనుగుణంగా నగరంలోని 286 వార్డ్ సచివాలయాల్లోని శానిటేషన్, అడ్మిన్, రెవిన్యూ సెక్రటరీలను వార్డు తనిఖీ బృందాలుగా ఏర్పాటు చేస్తూ వారు వారి పరిధిలో ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తూ ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యాన్, సింగిల్ యూజ్ పా ్లస్టిక్ బ్యాన్ అమలుపర్చే భాధ్యతలు చేపట్టాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానా, ఎస్‌డబ్ల్యుఎం 2016 చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనికి ప్రజలు, వాణిజ్య సముదాయాలు, వీధి వర్తకులు సహకరించాలని, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులను (క్లాత్ బ్యానర్లు, జూట్ బ్యాగ్‌లు, గుడ్డ సంచులు, పేపర్ కప్పులు తదితర పర్యావరణానికి హాని లేని వస్తువులు) ఉపయోగించాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ మెడికల్ అధికారి పి.రత్నావళి, నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 10 కంటిజెన్సీ బృందాల కవాతు

### : సిపి క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం, జనవరి 20, ప్రభాతవార్త**

ఈ నెల 26న జరుగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 10 కంటిజెన్సీ బృందాలు కవాతు చేసేలా ఏర్పాటు చేసామని విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.



శుక్రవారం ఆయన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగనున్న గణతంత్ర వేడుకల భద్రతా ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అధ్వర్యంలో పోలీసు అధికారులు, జిల్లా అధికారులతో స్టేడియంలో ఆయా శాఖల అధికారులు చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర వేడుకల్లో పాల్గొనడానికి వివిఐపిలు, విఐపిలు, ప్రజలు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో రానుందున ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసామన్నారు. ఈ వేడుకలకు 600 మందితో బందోబస్తును ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిజి డాక్టర్ శంకర బ్రాత బాగ్జీప, ఏంఎల్‌సి, సిఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నిపూర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్ మోహన్‌కుమార్, సిఎస్‌డబ్ల్యూ డిసిపి ఎబిటిఎస్ ఉదయరాణి, ట్రాఫిక్ డిసిపి కె.శ్రీనివాసరావు, ఏడిసిపిలు, ఏసిపిలు, జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కిషోర బాలికలకు వివిధ అంశాలపై అవగాహన

**ఎ కొండూరు, జనవరి 20, ప్రభాతవార్త :**

కిషోర బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఎ కొండూరు కస్తూర్బాగాంధీ (కెజిబివి) బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరునున్నిసా ఆధ్వర్యంలో ఎ కొండూరు, కంభంపాడు, ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్లు టి.శివకుమారి, జి.ఝాన్సీ మహిళ సంరక్షణ పోలీస్ ఎస్.శేషారత్నంల సమక్షంలో శు క్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికలకు బాల్య వివాహాలు, లింగ వివక్షత, 'దిశ' చట్టం చైల్డ్ హెల్ప్‌లైన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కిషోర బాలికలకు వ్యాసరచన, డ్రాయింగ్, పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎ కొండూరు పంచాయతీ అంగన్‌వాడీ, కార్యకర్తలు పివిఎన్ పుష్పవతి, కెజిబివి సిబ్బంది (ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్) తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాదిపై లంబాడ తండాల్లో కళాజాత..

### డాక్టర్ ఎం.సుహాసిని వెల్లడి

**ఎ కొండూరు, జనవరి 20, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలోఎ కొండూరు మండలంలోని గిరిజన తండా గ్రామాల్లో కిడ్నీ వ్యాధి రావడానికి కారణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోజుకు రెండు గ్రామాల్లో కళాజాత బృందాలచే ప్రజలకు అవగాహనచే ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



అధికారి డాక్టర్ ఎం.సుహాసిని శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పిహెచ్‌సి డాక్టర్ ఆర్ దివిజ మండల హెల్త్ సూపర్‌వైజర్ ఎం.బాలమురళీకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ వై.శ్రీనివాసరావు ఎంఎల్‌హెచ్‌పి ఎ.ఎన్.ఎం, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 26న టెన్నిస్ టోర్నమెంట్

**గుంటూరు స్పోర్ట్స్, జనవరి 20, ప్రభాతవార్త :** గ్లోబల్ స్పోర్ట్ ్స ఫౌండేషన్ అండ్ గ్లోబల్ స్పోర్ట్ ్స మ్యాగజైన్ ఆధ్వర్యంలో ఈనెల 26న టెన్నిస్ టోర్నమెంట్‌ను రిపబ్లిక్ డే సందర్భంగా అండర్-12, అండర్-16 బాలబాలికల విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. ఈ పోటీలు అండర్-12, అండర్-16 విభాగాల్లో సింగిల్స్ ఈవెంట్ ్స, అండర్-16 విభాగంలో బాలురకు డబుల్ ్స ఈవెంట్ కూడా జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ ఎంట్రీలను ఈనెల 25వ తేది సాయంత్రం లోపు 8143783999(అరుణ్‌కుమార్), ఆనంద్ (955335375)నంబర్లకు వాట్సాప్ ద్వారా తమ ఎంట్రీలు నమోదుచేయాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్96666 35296లో సంప్రదించాలని జి.వి.ఎస్.ప్రసాద్ కోరారు.

# అమరావతి వార్త



# పట్టాభిపురం హైస్కూల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**గుంటూరు, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:**

సిటీలోని పట్టాభిపురం రవీంద్ర నగర్ మునిసిపల్ హైస్కూల్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.. పదవ తరగి క్లాసు రూమ్‌ను పరిశీలించి విద్యార్థులకు సమ్మేటివ్ ఎగ్జామినేషన్స్-1లో వచ్చిన మార్కులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థుల హాజరు



గురించి అడిగి తెలుసుకున్నారు. 40 మంది విద్యార్థులకు 31 మంది హాజరు అయినట్టు గమనించి వందశాతం విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లెక్కల సబ్జెక్టులో 95మార్కులు వచ్చిన మీర్ సైదా, ఇంగ్లీషులో 89 మార్కులు సాధించిన యూసఫ్ లుకామన్, 86 మార్కులు పొందిన బి.గిరిధర్, 89మార్కులు పొందిన బి.సంరక్షిత లను అభినందిస్తూ పెన్స్ బహూకరించారు.. ఏప్రిల్‌లో ఫైనల్ పరీక్షలు జరగనున్నాయని, దానికి ముందునిర్వహించే ప్రీఫైనల్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన వారికి మంచి బహుమతులు ప్రదానం చేస్తానని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు లెక్కలపై ప్రశ్నలు అడుగుతూ, లెక్కల సబ్జెక్టు ఏమంత కష్టమైందని కాదని మనసు పెట్టి అర్ధంచేసుకుంటే చాలా సులభమన్నారు.. అలాగే డ్రాయింగ్ క్లాసును సందర్శించి విద్యార్థుల డ్రాయింగ్ పరిశీలించి అభినందించారు.. అనంతరం మనబడి, నాడు-నేడు కింద మంజూరు అయిన రూ.1.88 లక్షలతో నిర్మిస్తున్న అదనపు గదులను పరిశీలించారు. ఎంఇఒ ఖుద్దూస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయడు ఎం.వీరబాబు, ఉపాధ్యాయలు ఎన్‌బి తికల్, బిఎస్ రామర్కృష్ణ పాల్గొన్నారు.

# చేపల వినియోగం పెంచేందుకు చర్యలు

**గుంటూరు, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:**

అత్యున్నత పోషక విలువలు కలిగిన చేపల వినియోగం పెంచేందుకు జిల్లాలో రిటైల్ యూనిట్లు



నిర్ధేశించిన లక్ష్యాలమేరకు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లపై పరిశీలించారన్నారు. సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రంగనాథబాబు, జడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, మెప్మా పీడీ వెంకటరమణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఈదర రాంబాబు, జిడిసిసిబి సిఇఒ కృష్ణవేణి, మార్కెటింగ్ ఏడీ రాజాబాబు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ పుణ్యవర్ణన్‌రావును గ్రామం నుంచి బహిష్కరించాలి

### తుళ్లూరు మండల వైఎస్సార్ సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా వెంకటశివారెడ్డి

**తుళ్లూరు, జనవరి1, ప్రభాతవార్తః**

పార్టీలో టీడీపీ కోవర్టుగా పనిచేస్తున్న ఆళ్ల పూర్ణచంద్రరావుపై అదిష్టానానికి ఫిర్యాదు చేస్తామని తుళ్లూరు మండల వైఎస్సార్ సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా వెంకటశివారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్డమాను గ్రామంలో వైఎస్సార్ సీపీ నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుర్రా వెంకటశివారెడ్డి మాట్లాడుతూ ఏనాడు వైఎస్సార్ సీపీ కార్యక్రమంలో పాల్గొనని ఆళ్ల పూర్ణ వైఎస్సార్ సీపీని ఎందుకు వాడుకుంటున్నాడని అన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవి గ్రామంలో గడపగడప కార్యక్రమానికి వస్తే ఆయన సోదరుడు పార్టీపై విమర్శలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అనంతవరం ఎత్తిపోతల పథకం ఎన్నికల్లో ప్రత్యక్షంగా టీడీపీ అభ్యర్థికి ఆళ్ల పూర్ణ ఓటు



వేసింది అందరికీ తెలుసన్నారు. వడ్డమాను చెరువు ఆక్రమిత స్థలంలో ఆక్రమణలు తొలగిస్తుంటే ఆళ్ల పూర్ణచంద్రరావు ఎందుకు భుజాలు తడుముకుంటున్నాడో అందరికీ తెలుసని.. చెరువును ఆక్రమించిన కుటుంబాల వద్ద నుంచి రూ.10 వేల చొప్పున వసూళ్లు చేసి ఆక్రమణలను తొలగించకుండా చూసుకుంటాననే మోసపూరిత మాటలు చెప్పాడన్నారు. ఇప్పుడు న్యాయస్థానం కూడా చెరువు ఆక్రమణలను పంచాయతీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోమనడంతో డబ్బులు ఇచ్చిన వాళ్ల చొక్కా పట్టుకుని ప్రశ్నిస్తారనే భయంతో అధికారపార్టీ నేతలపై మీడియా ముందుకొచ్చి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని అన్నారు. చెరువు ఆక్రమణ చేసిన వారిలో ఎవరికైనా ఇళ్ల లేకుంటే వారికి జగనన్న కాలనీల్లో అధికారులు స్థలాలు కేటాయిస్తారన్నారు. రౌడీషీటర్ అయిన పుణ్యవర్ధన్‌రావుకు బహుళ అంతస్తుల ఇళ్ల ఉండి చెరువు భూములను ఆక్రమించుకుంటే ఏ విధంగా పేద వ్యక్తి అవుతాడని ప్రశ్నించారు. చెరువు ఆక్రమణలు తొలగించిన వ్యక్తి అధికారులపై గొడ్డలి, కత్తులతో దాడికి దిగాడంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. రౌడీషీటర్ పుణ్యవర్ధన్‌రావును వెనుక నుంచి నడిపిస్తుంది ఆళ్ల పూర్ణ అని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో అలజడి సృష్టించాలనే ప్రయత్నం చేస్తున్నారని.. రౌడీ షీటర్‌ను గ్రామం నుంచి బహిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కళ్లు పీఏసీఎస్ ఛైర్మన్ చుండు వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొట్టం నర్సిరెడ్డి, వల్లంరెడ్డి సుధాకర్‌రెడ్డి, పెరికల పాములు, మేలం వెంకటేశ్వరరావు, మంటి బుల్లి వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్ నాట్కో క్యాన్సర్ సెంటర్‌కు ప్రశంసలు

**గుంటూరు మెడికల్, జనవరి 20, ప్రభాతవార్త :**

క్యాన్సర్ చివరిదశలో చికిత ్సకోసం నాట్కో క్యాన్సర్ కేంద్రానికి వచే ్చ రోగులకు అందుతున్న సేవలు ప్రశంసనీయమని ప్రముఖ అంకాలజిస్టు డాక్టర్ గడ్డిపాటి జగదీష్‌బాబు అన్నారు. శుక్రవారం



ఆ కేంద్రాన్ని డాక్టర్ జగదీష్ బాబుతో పాటు వారి కుటుంబ సభ్యులు గడ్డిపాటి నెహ్రూబాబు, డాక్టర్ గడ్డిపాటి స్వరూపరాణి, డాక్టర్ నీత చంద్రావలి సందర్శించారు. ఇటీవల నాట్కో ట్రస్ట్‌తో కల్సి గడ్డిపాటి కస్తూరిదేవి, డాక్టర్ రామ్మోహన్‌రావు, శివరామకృష్ణబాబుల స్మృతిగా క్యాన్సర్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన అత్యాధునిక సాంకేతిక మమోగ్రఫి పరికరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ గడ్డిపాటి కుటుంబ సభ్యులు అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. నాట్కో సెంటర్ సమన్వయ కర్త అశోక్‌కుమార్ నాట్కోలో క్యాన్సర్ రోగులకు అందుతున్న సేవలను గడ్డిపాటి కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ దుర్గాప్రసాద్, ప్రొఫెసర్ డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అభిషేక్ పాల్గొన్నారు.

# ప్రకటనల బోర్డులకు క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయండి

**గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 20, ప్రభాతవార్త :**

నగరంలో అడ ్వర్టైజింగ్ బోర్డులు, హోర్డింగ్ ఏజెన్సీల నుండి మీడియా డివైజ్ డిస్ప్లే చార్జీలు వెంటనే వసూళ్ళకు కారా ్యచరణ సిద్ధం చేయాలని, బోర్డులకు క్యూఆర్ కోడ్, జియో ట్యాగ్ వచ్చేవారం నాటికి చేయాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమీషనర్ చాంబర్‌లో పట్టణ ప్రణాళికాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మీడియా డివైజ్ ఫీజుల వసూళ్లలో పురోగతి లేదని, ప్రత్యేక బృందాల ద్వారా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, ఫీజులు చెల్లించని వారి బోర్డులను తొలగించాలని స్పష్టంచేశారు. అలాగే బోర్డులకు క్యూఆర్ కోడ్ ఏర్పాటుచేయాలని, ప్రతిబోర్డుకు జియోట్యాగ్ లను రానున ్న రోజుల్లో పూర్తి



చేయాలన్నారు. నూతన భవన నిర్మాణ అనుమతులు ఇన్ ప్రిన్సిపల్ లేఅవుట్‌లో ఉంటేనే తేలికగా ఇవ్వడానికి వీలు కల్గుతుందన్నారు. విభాగ కోర్టు కేసులపై ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని, కౌంటర్స్, ప్యారవైజ్ రిమార్ ్క్స పక్కాగా నిర్ధేశిత గడువులోగా కోర్టుకు పంపాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ ప్రాంతాల్లో పోస్టర్స్ అంటించినా బ్యానర్‌స కట్టినా పోలీసు కేసు నమోదు చేయడంతోపాటు భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని పట్టణ ప్రణాళిక అధి ్కారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణ ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్ల నిర్మాణంపై ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. సమావేశంలతో సిటి ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, ఏసిపిలు కాలేష, బాబురావు, అశోక్‌కుమర్, అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఐడి తొలి స్నాతకోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి20, ప్రభాతవార్త:**

వర్సిటీలోని ఎన్ఐడి క్యాంపస్‌లో తొలి స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ స్నాతకోత్సంలో మొదటి బ్యాచ్ విద్యార్థులు 49మందికి డిగ్రీ పట్టాలను అందజేశారు. వీరిలో 21మంది నేరుగా పట్టాలు అందుకోగా, మిగిలిన వారికి పోస్ట్ ద్వారా పంపనున్నారు. ఈ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న చేనేత, జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి కె.సునీత స్నాతకోపన్యాసం చేశారు. ఆమె మాట్లాడుతూ ఎన్ఐడి విద్యార్థులకు సృజనాత్మకత ఉండాలన్నారు. అటువంటి నైపుణ్యాలను అలవర్చుకుంటే జీవితంలో స్థిరపడవచ్చునన్నారు. జీవితంలో ఒడిదుడుకులు ఉంటాయని వాటిని అధిగమించినప్పుడు సార్థకత ఉంటుందన్నారు. ఏపిలో ఉన్న ఎన్ఐడి ఇక్కడి సంస్కృతిని ప్రతిబింబించేలా కొత్తకొత్త ఆలోచనలతో ముందుకుసాగాలన్నారు. అలాగే



హ్యాండ్‌లూమ్స్‌లో 33, హ్యాండీక్రాఫ్ట్‌లో 25 విభాగాగాలున్నాయని వాటిని అధ్యయనం చేయాలని కోరారు. సంస్థ గవర్నింగ్ కౌన్సిల్ అధ్యక్షుడు, వాణిజ్య శాఖ జాయింట్ సెక్రటరి ఆర్ .కె.సింగ్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. ఈ స్నాతకోత్సవంలో ఎన్ఐడి డైరెక్టర్ ఆచార్య శేఖర్ ముఖర్జీ, డిప్యూటీ రిజి స్ట్రార్ పియూష్ శర్మ, తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యన్నారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు దేశ సంస్కృతిని చాటేలా సాంప్రదాయ వస్త్రాలు ధరించి అలరించారు.

# నూటా అధ్యక్షునిగా డా॥బట్టు నాగరాజు ఘనవిజయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి20, ప్రభాతవార్త:**



ఏఎన్‌యులో గురువారం జరిగిన అధ్యాపక సంఘం (నూటా)2023-24 ఎన్నికల్లో బట్టు నాగరాజు ప్యానల్, డా॥బ్రహ్మాజీరావు ప్యానల్‌లు పోటీలో నిలిచారు. మొత్తం 72ఓట్లకు గాను 71 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి ఆచార్య ఎస్.మురళీమోహన్ తెలిపారు. ఓట్ల లెక్కింపు అనంతరం విజేతల వివరాలను వెల్లడించారు. అధ్యక్షునిగా డా॥ బట్టు నాగరాజు(43) ప్రత్యర్థి డా॥ బ్రహ్మాజీరావు (28)పై 15ఓట్లు మెజారిటీ సాధించి ఘన విజయం సాధించారు. ఉపాధ్యక్షునిగా ఆచార్య వి.రవికుమార్ (40), డాక్టర్ జి.అనిత (31)పై 9ఓట్ల మెజారిటీతో గెలిచారు. కార్యదర్శిగా ఆచార్య బి.హరిబాబు (38), ఆచార్య ఎం.త్రిమూర్తిరావు (33)పై 5ఓట్లు మెజారిటీతో విజయం పొందారు. సంయుక్త కార్యదర్శులుగా ఎం.సుబ్బారావు(35), పి.పూర్ణచంద్రరావు (34)పై ఒక్క ఓటు తేడాతో గెలిచారు. కోశాధికారిగా ఆచార్య సి.హెచ్.లింగరాజు (36), ప్రత్యర్థి ఆచార్య బి.సత్యన్నారాయణ(35)పై ఒక్క ఓటు తేడాతో గెలిచారు. సైన్స్ ప్రతినిధులుగా ఆచార్య డి.రామచంద్రన్ (26), ఆచార్య సంధ్యాకోల్ (21), డా॥ కె.వి.శాంతిశ్రీ (21), ఆర్ట్స్ ప్రతినిధులుగా డా॥ఇ.వి.పద్మజ (23), డా॥ జి.రాజమోహన్ రావు, (20)లు ఎన్నికైనట్లు మురళీమోహన్ తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించిన అధికారులకు, అధ్యాపకులకు మురళీమోహన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూటా అధ్యక్షునిగా తనపై నమ్మకంతో తనను, తమ ప్యానల్ అభ్యర్థులను గెలిపించినందుకు డా॥బట్టు నాగరాజు ధన్యవాదాలు తెలిపారు. విజయం సాధించిన నాగరాజు ప్యానల్ శుక్రవారం వీసి ఆచార్య రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూటా ప్యానల్‌కు వీసి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

## విజ్ఞాన్స్ లారా విద్యార్థులకు బంగారు పతకాలు




**పొన్నూరు, జనవరి 20,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు మూడు బంగారు పతకాలు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 2018-22 బ్యాచ్ ఇంజనీరింగ్ ఫలితాలలో తమ విద్యార్థులు వివిధ విభాగాలలో మూడు బంగారు పతకాలు సాధించారని వెల్లడించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన గొంటు యశ్వంత్‌రెడ్డి అనే విద్యార్థి 9.17 సీజీపీఏతో టాపర్స్ విభాగంలో ఒక బంగారు పతకం, ప్రొఫెసర్ అల్లం అప్పారావు గోల్డ్ మెడల్ విభాగంలో మరొక బంగారు పతకముతో మొత్తం రెండు బంగారు పతకాలు సాధించారని తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో దేవరపాటి రాజ్యలక్ష్మి అనే విద్యార్థి 9.12సీజీపీఏతో ఒక బంగారు పతకము సాధించిందని తెలియజేశారు. విద్యార్థులు ఈ బంగారు పతకాలను జెఎన్‌టియు కాకినాడ నిర్వహించబోయే 9వ స్నాతకోత్సవంలో అందుకోనున్నారని చెప్పారు. క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటుగా పటిష్టమైన కౌన్సిలింగ్ విధానం వల్ల విద్యార్థులు ఈ ఘనత సాధించారని తెలిపారు. బంగారు పతకాలను సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## ఎన్నారైలో ఆర్థోపెడిక్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**మంగళగిరి, జనవరి 20, ప్రభాతవార్త :** మంగళగిరి నగర పరిధిలోని ఎన్నారై మెడికల్ కాలేజీలోని ఆడిటోరియంలో ఆర్థోపెడిక్ డిపార్ ్టమెంట్ హెచ్‌ఓడి డాక్టర్ సత్యకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు రోజుల ఐఎస్ఎస్ హెచ్ బేసిక్ హ్యాండ్ కోర్సు కాన్ఫరెన్స్‌ను ఎన్నారై అడ్మినిస్ట్రేటర్ మండవ విష ్ణువర్ధన్ ఘనంగా ప్రారంభించారు. హ్యాండ్ సర్జరీ మరియు సాంకేతికత మీద జరిగిన కాన్ఫరెన్స్‌లో సీనియర్ వైద్యుల డాక్టర్ భాస్కర్ ఆనంద్, డాక్టర్ అనిల్ భట్ పాల్గొని వారి అనుభవాన్ని వైద్యవిద్యార్థులతో పంచుకున్నారు. ఇలాంటి వర్క్‌షాప్స్ వలన అవగాహన వస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర లక్ష్మీ, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, రియాజ్, డాక్టర్ ఆశిష్, పిజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిపి మండల్ కాంస్య విగ్రహావిష్కరణకు తరలిరండి



**తాడేపల్లి, జనవరి 20, ప్రభాతవార్త :**
ఫిబ్రవరి 12వ తేది ఆదివారం గుంటూరులోని అమరావతి రోడ్డు సినీ స్క్వేర్ జంక్షన్‌నందు మాజీ బీహార్ ముఖ్యమంత్రి మాజీ భారతదేశ పార్లమెంట్ సభ్యుడు సంఘ సంస్కర్త కీర్తిశేషులు బిందేశ్వరీ ప్రసాద్ మండల్(కాంస్య మండల్) కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని డాక్టర్ ఆలా వేంకటేశ్వర్లు పిలుపుని చ్చారు. శుక్రవారం సాయంత్రం తాడేపల్లిలోని తాడిబోయిన నాగేశ్వరరావు నివాసంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 12వ తేదిన జరిగే బిపి మండల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మంగళగిరి నియోజకవర్గం నుండి ప్రజలు తరలిరావాలని కోరారు. ఫిబ్రవరి 12వ తేదిన జరిగే బిపి మండల్ కాంస్య విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో దానబోయిన సుందరరావు యాదవ్, తాడిబోయిన నాగేశ్వరరావు, (టిఎన్ఆర్ మాస్టార్) ఢిల్లీ రామారావు, కెటివి ప్రసాద్, కంభం సాయిచంద్, డాక్టర్ ఆలా వెంకటేశ్వరరావు, దాసరి శివకుమార్, ఎర్రాకుల తులసీరామ్ యాదవ్, కుమ్మా సదాశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక ఎంపిక సలహా కమిటీ సభ్యునిగా హాకీంజాని



**తెనాలి, జనవరి 20, ప్రభాత వార్త :** గుంటూరు జిల్లా గ్రంథాలయాల సంస్థ పుస్తక ఎంపిక సలహా కమిటీ సభ్యునిగా తెనాలి పట్టణానికి చెందిన ప్రముఖ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ బాలసాహితీ వేత్త షేక్ అబ్దుల్ హాకీంజానిని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఎంపిక చేశారు. 2020=21సంవత్సరానికి గాను ఎంపిక చేసిన కమిటీ సభ్యులనే ఈ ఏడాది కొనసాగిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కె.ఝాన్సీలక్ష్మి ద్వారా హాకీమ్‌జాని శుక్రవారం అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎంపిక చేసిన 19మంది కమిటీ సభ్యులలో హాకీంజాని ఒకరు. సలహా కమిటీ సభ్యుని బాధ్యతలో భాగంగా జిల్లా గ్రంధాలయాలకు అవసరమైన పలు కేటగిరీలకు చెందిన పుస్తకాలను హాకీంజాని ఎంపిక చేసి ఒక జాబితాగా తయారు చేసి గుంటూరు జిల్లా గ్రంధాలయ సంస్థకు పంపిస్తారు. ఈ జాబితానుపై స్థాయి కమిటీలు పరిశీలించి గ్రంధాలయాలకు అవసరం అనుకున్న పుస్తకాలను కొనుగోలు చేసి జిల్లాల్లోని గ్రంధాలయాలలో పాఠకులు చదుకునేందుకు అందుబాటులో ఉంచుతారు.

## ఆనందరావుకు సత్కారం



**తెనాలి, జనవరి 20, ప్రభాత వార్త :** ఎన్టీఆర్ మహోత్సవాల్లో భాగంగా సాంఘీక, నాటక కళాకారుడు ఎం.పి.ఆనందరావును తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీకాంత్, శాఖమూరి చలపతిరావు, ఎం.పి.శ్రీదేవి, ఎం.పి.బాలసుబ్రమణ్యం, టి.నటరాజు, డి.కృష్ణారావు, పి.పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, ముప్పానేని రాఘవరావు, డి.భాస్కర్, శ్రీరామమూర్తి, మధు, హేమంత్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాపునాడు కాలమాని పోస్టర్ ఆవిష్కరణ

**తెనాలి, జనవరి 20, ప్రభాత వార్త :** సమాజంలో ప్రజలకు సేవలు అందించిన మహా మహుల చిత్రాలతో రూపొందించిన కాలమాని పోస్టర్‌ను శుక్రవారం కాపునాడు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. భవిష్యత్తు తరాల వారికి మహోన్నత వ్యక్తుల చరిత్రలో అందించిన తన్నీరు శివశంకర్ అభినందనీయులని కాపునాడు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత చందు రామారావును ఘనంగా సత్కరించారు. వంగవీటి కాపు యువజన సేవా సమితి, జై కాపునాడు సంస్థనేత తన్నీరు శివశంకర్ ఆధ్వర్యంలో సాఫ్టువేర్ ఇంజనీర్ చెన్నంశెట్టి రమేష్ సౌజన్యంతో రూపొందించిన కాపునాడు క్యాలెండర్‌ను ఆవిష్కరణ బాలాజీరావుపేటలోని కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గాజుల మోహన్, దివ్వెల ఏడుకొండలు, మైలా నాగరాజు, తన్నీరు శ్రీనివాసరావు, తన్నీరు వెంకటేశ్వరరావు, పేటేటి రవి, మిరియాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం లోగో ఆవిష్కరణ

**తెనాలి, జనవరి 20, ప్రభాత వార్త :** 23వ తేదిన నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా యువళగం పాదయాత్రకు సంఘీభావంగా కొల్లూరు లాకుల సెంటర్ నుండి వేమూరు ఎన్‌టిఆర్ పుర వేదిక వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి, వేమూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న పాదయాత్ర కార్యక్రమం ప్రారంభమవుతుందని, రానున్న ఎన్నికల్లో పాదయాత్ర 400రోజులలో 4000కిలో మీటర్లు పూర్తి చేసి అధికారంలోకి వస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. విద్యావంతులైన యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ఉపాధి లేక ప్రశ్నార్ధకంగా ఉన్నారని, జాబ్ క్యాలెండర్ పేరుతో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఒకసారి జనవరిలో నోటిఫికేషన్ ఇస్తామని, మరోసారి జగన్మోహనరెడ్డి ఆశ చూపటం తప్ప ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. తమ హయంలో యువతకు ఇచ్చిన 3 నిరుద్యోగ భృతి కక్షపూరితంగా రద్దు చేశారన్నారు. యువతను ఏకపాటిపై తెచ్చి రాజకీయ చైతన్యం నింపుతామన్నారు. యువగళం పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని గ్రామాల ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## వైకాపా ఫేక్ ప్రభుత్వం

**-మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



**పొన్నూరు, జనవరి 20,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం వైకాపా ఫేక్ ప్రభుత్వ పాలన సాగుతుందని, ఈ పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక 27వ వార్డులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఏవీ లేవన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన రోడ్లు, కాలువలు తప్పా, ఇంకా కొన్ని చోట్ల పనులను అసంపూర్తిగా వదిలేశారన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారికి బిల్లుల ఇవ్వడంలో కూడా ప్రభుత్వం తాత్సార ధోరణి అవలంభిస్తుందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇంటి నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం రూ.1.50లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.1లక్ష వెరశి రూ.2.50లక్షలు కేటాయించిందన్నారు. అయితే ప్రస్తుత వైకాపా ప్రభుత్వం వారికి బిల్లులు ఇచే ్చందుకు శిలా ఫలకాలపై రూ.3.50లక్షలు వేసి లబ్ధిదారులకు మాత్రం రూ.2.50లక్షలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. అంటే అదనంగా కేటాయించిన రూ.లక్ష ఏమైనట్లని ప్రశ్నించారు. ప్రభుత్వం ఈ విషయంపై విచారణ చేస్తే అసలు వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. వైకాపా ప్రభుత్వం పేదలకు ఇచ్చే లబ్ధిని కూడా మింగుతుందన్నారు. ఇది ఒక ఫేక్ ప్రభుత్వ మన్నారు. సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణాలు చేసుకొనేవారికి ఈ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదన్నారు. ఇక పెన్షన్లకు సంబంధించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదన్నారు. పెన్షన్లను తొలగించేందుకు పెద్ద ఎత్తున ప్రభుత్వ కుట్ర పన్నుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి గతంలో ఎన్నడూ రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన దాఖలాలు లేవన్నారు. అలాంటి జగన్మోహనరెడ్డి పేక్ ప్రభుత్వంలో గవర్నర్ కలవడం ఇదే మొదటి సారన్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని చవట దద్దమ్మ ప్రభుత్వ మన్నారు. ఉద్యోగుల జీపిఎఫ్‌లోని డబ్బులను కూడా ప్రభుత్వం పూర్తిగా ఊడ్చేసిందన్నారు. రాష్ట్రంలో ధారుణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. పొన్నూరులో ఉద్యోగం చేయాల్సిన ఇరిగేషన్ ఎఈ తమ అటెండెన్స్(ఎఫ్ఆర్ఎస్) వేసేందుకు తెనాలి మండలంలోని అంగలకుదురు వెళ్ళాల్సి వస్తుందన్నారు. అలాంటప్పుడు ఉద్యోగులు అటెండెన్స్ వేసుకొనేందుకు ప్రాధాన్యత ఇస్తారా..? పనులు చేసేందుకు ప్రాధాన్యత ఇస్తారా..? ఇలాంటి తుగ్లక్ ప్రభుత్వాన్ని గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయే తప్ప అర్హులకు అందడంలేదన్నారు. జగన్మోహనరెడ్డి చెప్పే మాటలకు, ప్రచారానికి చేసే చర్యలు పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఇసుక, కంకర, సిమెంట్, స్టీల్ ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వాల్సిన ఎమౌంట్ మాత్రం పెరగలేదన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మా ప్రభుత్వం మహా అద్భుతంగా పనిచేస్తునందని చెప్తున్నారని, మీ హయాంలో పట్టణంలో ఎక్కడైనా అభివృద్ధి చెందిందా.?అని ప్రశ్నించారు. మునిసిపాలిటీలో పారిశుద్ధ్యం పడకేసిందనే చెప్పాలి. రోడ్లు, కాలువలు శుభ్రం చేసే వారే కరువయ్యారన్నారు. చెత్త తీసేందుకు సిబ్బంది మాత్రం రారు కానీ చెత్త పన్ను వసూలు చేసేందుకు మాత్రం ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇది సరైన విధానామా? అని ప్రశ్నించారు. ఈ ఫేక్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, సిలార్‌బాషా, మహమ్మద్ గౌస్, పిన్నమనేని కోటేశ్వరరావు, అనిశెట్టి వీరబాబు, ఎద్దు సోంబాబు, నాయకులు అడపా శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణచౌదరి, మామిళ్ళపల్లి వీరయ్య, ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, అహ్మద్‌ఖాన్ తదితరులున్నారు.

## 26నుంచి ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధం

**-మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ**



**పొన్నూరు, జనవరి 20,ప్రభాతవార్త:** ఈ నెల 26వ తేదీ నుంచి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ చెప్పారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ప్లాస్టిక్ బ్యానర్లు, ప్లెక్సీ బ్యానర్లు మొదలైనవి నిషేధించినట్లు చెప్పారు. పట్టణంలోని ప్లాస్టిక్ బ్యానర్లు, ప్లాస్టిక్ ప్లెక్సీలు ప్రింట్ చేసే ఏజన్సీలు, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, పొలిటికల్ పార్టీల వారితో శనివారం ఉదయం 11గంటలకు పురపాలక సంఘ కార్యాలయంలో సమీక్షా, సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ప్లాస్టిక్ బ్యానర్లు ప్రింట్ చేసే యాడ్ ఏజన్సీలు, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, రాజకీయపార్టీలవారు తప్పని సరిగా హాజరుకావాలని కమిషనర్ కోరారు.

## ఏపి ఫైర్ సర్వీస్ అడ్మిన్ మురళీమోహన్‌ను కలిసిన మందపాటి



**పొన్నూరు, జనవరి 20,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ అడ్మిన్ డి.మురళీమోహన్‌ను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎస్సీ, స్టీ గజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సునీల్‌కుమార్, ముమ్మడివరం సబ్‌రిజిస్ట్రార్ ఆర్.రాంబాబు, ఆక్టోపస్ సిఐ మురళీకృష్ణ, విజయవాడ వెటర్నరీ డాక్టర్ నాగరాజు, ఎపి హోమ్ కంట్రోల్ రూమ్ లైజన్ ఆఫీసర్ వై.సురేష్, సిఐడి(సిట్) హెడ్ కానిస్టేబుల్ సతీష్‌బాబు, రైల్వే రిటైర్డ్ ఎంప్లాయి గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పాలనకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మందపాటి శేషగిరిరావు గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్‌గా గ్రంథాలయాల అభివృద్ధికి, డిజిటల్ గ్రంథాలయాల స్థాపనకు చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## అభివృద్ధి-సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

**-మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



**పొన్నూరు, జనవరి 20,ప్రభాతవార్త:** ఎన్నికల ముందు సుపరిపాలన అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి-సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి ప్రజలను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని 27వ వార్డులో శుక్రవారం ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు. అందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఫించన్లు పెద్ద ఎత్తున అందిస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం పెద్ద ఎత్తున కోత పెట్టిందన్నారు. చిన్ని చిన్న కారణాలను సాకులుగా చూపిస్తూ పెద్ద ఎత్తున పెన్షన్లు ఎత్తివేతకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి ఈ మూడున్నరేళ్ళలో చేసిన అభివృద్ధి అంటూ ఏమీలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వం చేసిన పనులేవీ లేవన్నారు. ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణచౌదరి, పిన్నమనేని కోటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, సిలార్‌బాషా, షేక్ బాజిసాహెబ్, ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణాశాఖ ఆధ్వర్యంలో డ్రైవర్‌లకు ఉచిత నేత్రవైద్య పరిక్షలు



**బాపట్ల, జనవరి20, ప్రభాతవార్త :** రవాణా శాఖ అధ్వర్యంలో 34వ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా డ్రైవర్‌లకు ఉచిత నేత్ర, వైద్య పరిక్షలు నిర్వహించటం జరిగిందని జిల్లా రవాణాశాఖాధికారి ఏ, చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక పటేల్ నగర్‌లోని రవాణాశాఖ కార్యాలయంలో శుక్రవారం డ్రైవర్‌లకు ఉచిత కంటి పరిక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ34వ రహదారి భద్రతా వారోత్సవాల్లో బాగంగా పట్టణంలోని ప్రవేటు విద్యాసంస్థలు, ఆర్టీసీ, ఆటోడ్రైవర్‌లకు ఉచితి నేత్ర, వైద్య పరిక్షలు నిర్వహిచామన్నారు. ఈ వైద్య పరిక్షల్లో సుమారు 200 మంది డ్రైవర్‌లు ఉచితంగా వైద్య పరిక్షలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య అధికారి విజయమ్మ, మోటారు వాహన తనీఖీ అధికారులు, సహాయ మోటారు తనీఖి అధికారులు, డ్రైవర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల వ్యవసాయ కళాశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు



**బాపట్ల, జనవరి20, ప్రభాతవార్త :** బాపట్ల వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 21,22వ తేదిలల్లో కళాశాల ప్రాంగణంలో ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ వి.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ విదేశాల్లో అధ్యాపకులు, బ్యాంకింగ్, వాణిజ్య, శాస్త్ర రంగాల్లో ఉన్నతశ్రేణిలో స్థిరపడిన 1800 మంది కళాశాల పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు ఈ అమృతోత్సవంలో పాల్గొంటున్నార న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, అధ్యక్షులుగా అచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఏ.విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొంటారన్నారు. విశిష్ట అతిధిలుగా రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, శాసన మండలి చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, శాసనసభ్యులు కోనా రఘుపతిలు పాల్గొంటారన్నారు. గౌవర అతిధిలుగా వ్యవసాయ డీన్ ఎ.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, విద్యార్ధి విభాగ అధిపతి పి.సాంబశివరావు, కమ్యూనిటి సైన్స్ డీన్ సిహెచ్ చిరంజీవిలు, రిజిస్టార్, పోస్టు గ్రాడ్యుయేట్ డీన్ జి.రామారావు లు పాల్గొంటారన్నారు. శాస్త్రీయ నృత్య ప్రదర్శన 32 రకాల వ్యవసాయ ఫర్టిలైజర్, విత్తన, వ్యవసాయ యంత్ర పరికరాలు, పురగు మందు విభాగాలతో పాటు వినోదాత్మక స్టాల్స్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిని ఉపకులపతి ఏ .విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభిస్థారన్నారు. 75వ సంవ్వత్సరాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో 75 బా ్యచ్‌ల విద్యార్థులతో కొబ్బరి మొక్కలు నాటటం జరుగుతుందన్నారు. అంతేకాకుండా 75వ సంవత్సర జా ్ఞపికలుగా ప్లాటినం జూబ్లీ ఫైలాన్, బిపిటి 5204 వరి ప్రాముఖ్యతను తెలియజేసే ఫైలాన ్‌లను అవిష్కరించటం జరుగుతుందన్నారు. బి.వినాద్ అడిటోరియంలో పూర్వ విద్యార్థుల పరస్పర అనుభంద చర్చ కార్యక్రమం ఉంటుందన్నారు. వివిధ రంగాల్లో వార అబివృద్ధి చెందిన విధానాలు ఈ సదస్సులో చర్చించటం జరుగుతుందన్నారు. పూర్వవిద్యార్థుల సంఘం ట్రస్ట్ నిధులతో అదునాతన నూతన అతిధి గృహం నిర్మాణానికి అంకురార్పణ జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్ధిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటి హెడ్ బి.విజయాభినందన, ప్రొఫెసర్ ఎన్‌రమాదేవి, అసిస్టేంట్ ప్రొపెసర్ కె.శ్రీనివాసులు, మానిటరింగ్ కమిటి సభ్యులు సిహెచ్ శ్రీనివాసరావు, విద్యార్థులు యామిని, లీలా, స్నేహా, శేకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ఆదర్శయూత్ అర్గనైజేషన్ అధ్వర్యంలో చేయూత



**బాపట్లరూరల్, జనవరి19, ప్రభాతవార్త :** అపదలో ఉన్న వారికి సేవా సహాయాన్ని అందించటమే లక్ష్యంగా ఆదర్శయూత్ సంస్థ పనిచేస్తుందని ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిదిలోని వెదుళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం ఆనారోగ్యంతో బాధపడుతున్న హోంగార్డుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ అధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాలోఉంటూ ఆర్థిక ఇబ్బ ందులు పడుతున్నవారికి ఈ సంస్థ తోడుగా నిలుస్తుందన్నారు. దానిలో బాగంగానే హోంగార్డుగా పనిచేస్తూ అనారోగ్య కారణంగా కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి జీవనాధారం లేకుండా జీవిస్తున్న హోంగార్డుకు వైద్య కర్చుల నిమిత్తం ఫ్రెండ్స్ అదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించటం జరిగిందన్నారు. అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బ ందులతో బాధ పడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ సహాకారాలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో అదర్శ యూత్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ఉపాధ్యక్షులు దాసు, కార్యదర్శి బత్తుల సురేష్, సంయుక్త కార్యదర్శి సువర్ణరాజు, కార్యవర్గ సభ్యులు, పి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్‌టోర్నమెంట్‌లో తృతియ బహుమతి సాధించిన బాపట్ల జిల్లా పోలీసు జట్టు



**బాపట్లరూరల్, జనవరి20, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో బాపట్ల జిల్లా పోలీసు జట్టు తృతీయ బహుమతి సాధించటం అభినందనీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం బహుమతి సాధించిన క్రీడాకారులకు అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నగంజాం మండలం కడవకుదురు గ్రామంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో బాపట్ల జిల్లా పోలీసు జట్టు మూడవ బహుమతి గెలుపోందిందన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అసోసియేషన్‌లు, గ్రామ పెద్దలు, ఎన్జీవోల సహాకారంతో అనేక క్రీడలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దానిలో బాగంగా కడవకుదులో జరిగిని రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో రాష్ట్రవ్యాప్తంగా 37 జట్లు పాల్గొనగా దానిలో బాపట్ల జిల్లా పోలీసు జట్టు మూడవ బహుమతి సాధించడంతో పాటు రూ.10వేల నగదు బహుమతి, మెడల్స్, కప్పును గెలుపోందారని ఆయన తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్ ఎస్ఐలు వీటిని స్వయంగా ప్రోత్సహించి మన సంప్రదాయాలకు సంస్కృతికి పెద్ద పీఠవేసారన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కల్గి ఉండాలని ఇటువంటి క్రీడల వలన ప్రజలకు, పోలీసులకు మద్య స్నేహ సంబందాలు మెరుగుపడతాయన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడా కారులకు అయన అభినందనలు తెలిపారు.

## డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి



**పొన్నూరు, జనవరి 20,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కార్యకర్తలు, టీచర్లు తదితరుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఐసిడియస్ ప్రాజెక్టు అధికారి సిడిపిఓ ఎస్.వెంకటరమణకు అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీల జీతాలు, ఇంటి అద్దె బకాయిలు, ఇతర బిల్లులు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎంవి సుకన్య, జి.విజయకుమారి, టి.గోవిందమ్మ, ఎన్.ఉషారాణి, టి.రామలక్ష్మీ,, ఎం.లక్ష్మీదేవి, షేక్ రేష్మ, సిఐటియు మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల బైపాస్‌ను జాతికి అంకితమిస్తాం

### ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**పిడుగురాళ్ల, జనవరి 20 ప్రభాతవార్త:** పిడుగురాళ్ల బైపాస్‌ను ఏప్రిల్ 14న జాతికి అంకితమిస్తామని, అదే రోజున పిడుగురాళ్ల పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పిడుగురాళ్ల పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పిడుగురాళ్లకు శనిలా దాపురించిన ట్రాఫిక్ సమస్య త్వరలోనే తీరబోతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. ఏప్రిల్ 14 తర్వాత పట్టణంలోకి ఎలాంటి భారీ వెహికల్స్ రావని చెప్పారు. పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు బస్టాండ్ వద్ద నుంచి మసీదు సెంటర్ వరకు కొంత మేర చేపట్టాల్సి ఉందన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు చింతా వెంకట రామారావు, భవనాసి యల్లారావు, కాలే మాణిక్యరావు, బంగారురెడ్డి, అల్లు పిచ్చిరెడ్డి, జూలకంటి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సేవలు విస్తృతం

**గురజాల, జనవరి 20 ప్రభాతవార్త:** చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సేవలను గురజాల నియోజకవర్గంలోనే కాకుండా వివిధ ప్రాంతాల్లోనూ విస్తృతం చేస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకుడు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో భారీగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే చాలా చోట్ల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి సేవలను అందించామన్నారు. పేద విద్యార్థుల చదువుకోసం ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రెంటచింతలకు చెందిన పద్మశ్రీకి రూ. 10 వేల ఆర్థికసాయం చేశామన్నారు. ఎన్టీఆర్ ఫౌండేషన్ ద్వారా పద్మశ్రీకి రూ. 12 వేలు అందించినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు తన్నేటి పున్నయ్య తెలిపారు. గురజాలకు చెందిన నరహరి కూడా రూ. 5 వేలు అందించినట్లు చెప్పారు.

# బీజేపీ సీనియర్ నేత గాలయ్య మృతికి సంతాపం

**మాచర్ల, జనవరి 20 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నేత దేవరగట్టు బ్రహ్మయ్య మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. గాలయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఈయన మృతి పట్ల టీడీపీ నేత కొమ్మారెడ్డి చలమారెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కూనిశెట్టి వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, లింగయ్య, రమణారావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు

**గురజాల, జనవరి 20 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తోందని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తేలుకుట్లలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యమని, రానున్న రోజుల్లో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీధరరెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గాంధీ, గురజాల నగర పంచాయతీ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, కొమ్మినేని బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**కారంపూడి, జనవరి 20 ప్రభాతవార్త:** అధికారులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలానికి ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. గ్రామాల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని, పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని కోరారు. వివిధ శాఖల అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన జోసఫ్‌కుమార్‌ను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఘంటా శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఏపీవో ఏడుకొండలు, హౌసింగ్ ఏఈ జయరాజు, డిప్యూటి తహసీల్దార్ కీర్తి సుధాస్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు పళ్ళ విభాగంలో శేషాద్రిచౌదరి ఎడ్లు ప్రథమం

**దుర్గి, జనవరి 20, ప్రభాతవార్త :** శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి తిరునాళ్ళ మహోత్సవాలను పురస్కరించుకొని దుర్గిలో నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బండలాగు పోటీలు శుక్రవారం నాలుగు పళ్ళ విభాగంలో జరిగిన పోటీలలో ప్రకాశం జిల్లా నాగుల ఉప్పలపాడు మండలం మద్దిరాల ముప్పాళ్ళ గ్రామానికి చెందిన పుచ్చకాలయ శేషాద్రి చౌదరి ఎడ్లజత 5,100 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. విజయవాడకు చెందిన వల్లభనేని మోహన్‌రావు ఎడ్లజత 4,500 అడుగుల దూరం లాగి ద్వితీయ స్థానాన్ని, ముప్పాళ్ళ మండలం చాగంటివారిపాలెం గ్రామానికిచెందిన తోలుసూరి శ్రీరామ్‌యాదవ్, శ్రీకాంత్‌యాదవ్ ఎడ్లజత 3387 అడుగుల దూరం లాగి 3వ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. క్రోసూరు మండలం ఉయందన గ్రామానికి చెందిన సంపటం వీరబ్రహ్మనాయుడు ఎడ్లజత 3310 అడుగుల దూరం లాగి నాల్గవ స్థానంలో నిలువగా, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం నాలాచారపురానికి చెందిన నక్క సుబ్బులు, బొల్లాపల్లి మండలం గాజులపాలెంనికి చెందిన ఒంగోలు సతీష్‌నాయుడు ఎడ్లజతలు వేర్వేరుగా 3,300 అడుగుల దూరం లాగి 5, 6, స్థానాలలో నిలిచి బహుమతులను సంయుక్తంగా పంచుకున్నారు. 12 జతల ఎడ్లు ఈ పోటీలలో పాల్గొన్నాయి. కటకం రామారావు, గందె గోపాల్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు రిఫరీగా గూడా శ్రీనివాసరావు వ్యహరించారు. నేడు శనివారం ఆరు పళ్ళ విభాగంలోని ఎడ్లకు పోటీలు జరగనున్నాయి.



# ప్రజల ఆర్థిక స్థితిగతులపై జాతీయస్థాయి సర్వే

**విజయపురిసౌత్, జనవరి 20 ప్రభాతవార్త :** దేశంలో ప్రజల ఆర్థిక స్థితిగతులపై జాతీయస్థాయి సర్వే నిర్వహిస్తున్నట్లు గుంటూరు ప్రాంతీయ కార్యాలయం జిల్లా పర్యవేక్షణ అధికారి డి.హనుమంతరావు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లాలోని విజయపురిసౌత్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థ జాతీయ గణాంకాల కార్యాలయం ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. గృహ వినియోగ ఖర్చులు, విద్య, వైద్యం, ఆర్థిక రంగాలపై సర్వే నిర్వహించి ట్యాబ్‌లలో పొందుపరుస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారి ఎన్.డేవిడ్‌రాజు, సర్వే యానిమేటర్లు కె.శ్రీనివాసరావు, కె.సురేష్, వాలంటీర్ రజనీ పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# 34వ వార్డులో గడప గడప మనప్రభుత్వం

**చిలకలూరిపేట, జనవరి20, ప్రభాతవార్త:** పట్టణంలోని 34వ వార్డులో ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడప కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన ఈ కార్య క్రమంలో మంత్రి విడదల రజినికి వార్డు కౌన్సిలర్ వడితే కోటానాయక్, వార్డు నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మంత్రి విడదల రజిని, వైసిపి నాయకులు విడదల గోపి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వార్డు పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత ం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా వార్డులోని ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ది ముద్రించిన బుక్‌లెట్స్‌ను వారికి అందచేశారు. అన్ని విధాల అండదండలుగా ఉంటున్న జగనన్నకు రానున్న కాలంలో సహకారం అందించాలని మంత్రి విడదల రజిని కోరారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, సొసైటి అధ్యక్షుడు తోట బ్రహ్మస్వాములు, వైసిపి కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులు జీతాలకోసం గవర్నర్‌ను కలవాలిసిన దుస్థితికి సిఎం సిగ్గుతో తలదించుకోవాలి

**చిలకలూరిపేట, జనవరి20, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు జీతాలకోసం గవర్నర్‌ను కలవాలిసిన దుస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిగ్గుతో తలవంచుకోవాలని మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగస్తులకు జీతాలు సకాలంలో రాకపోవడంతో ఈ విషయంపై గవర్నర్‌ను ఉద్యోగస్తులు కలవటం దేశచరిత్రలో ఇదే మొదటిసారి అని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పరిపాలన చేతకాకపోతే తప్పుకోవాలని ప్రత్తిపాటి విమర్శించారు. దేశ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను మంటగలిపిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పాలనాపరంగా ఏ మేరకు ప్రగతి సాధించాడో శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జిలు పెంపు ఉండబోదని జగన్ పదేపదే చెప్పేవాడని, అధికారంలోకి వచ్చిరాగానే యూటర్న్ తీసుకొని విద్యుత్ చార్జిల వడ్డన మాత్రం యధావిధిగా కొనసాగిస్తున్నారని తెలియచేశారు. ట్రూఅప్ సర్దుబాటు చార్జిలకింద మొదటివిడత రూ3600 కోట్లు, రెండవ విడదల 24వేల కోట్లు వసూలు చేయడం మొదలుపెట్టారన్నారు. స్మార్ట్‌మీటర్ల పేరిట జగన్ ప్రభుత్వం దోపిడికి పాల్పడుతుందన్నారు. వ్యవసాయ విద్యుత్ మీటర్లపేరిట రూ5వేల కోట్లు, అవినీతికి జగన్‌పాల్పడ్డారని ఆరోపించారు. అసలే అప్పుల్లో ఉన్న ఈ రాష్ట్రానికి స్మార్ట్ మీటర్లు ఇప్పుడు అవసరమా అని ప్రశ్నించారు. దీనికోసం 20వేల కోట్ల రూపాయిలు ప్రభుత్వం ఖర్చు చేయబోవటాన్ని ఆయన విమర్శించారు. నారాలోకేష్ యువగళం పాదయాత్రతో జగన్మోహన్‌రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడు యువగళం పేరుతో నారాలోకేష్ ప్రారంభించబోతున్న పాదయాత్రతో వైసిపిలో వణుకు మొదలైందని, జగన్మోహన్‌రెడ్డిలో ఆందోళన ప్రారంభమై నిద్రలేనిరాత్రులు గడుపుతున్నాడని మాజీమంత్రి ప్రత్తిపాటి అన్నారు. ఈనెల 27వ తేదీన కుప్పం నియోజకవర్గంనుండి ఈ పాదయాత్ర మొదలవుతుందని తెలిపారు. ఈ పాదయాత్రలో నారాలోకేష్‌తో కలిసి నడిచేందుకు యువత, రైతులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొనటానికి సిద్దంగా ఉన్నారన్నారు. నాడు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో యువతను నమ్మించి ఏ విధంగా మోసం చేసింది, మద్యపాననిషేదం చేస్తానని హామీ ఇచ్చా మహిళలను ఏలా మోసంచేసిందని, అదేవిధంగా అదే విధంగా రైతుసోదరులకు చేసిన మోసాలు అనే మూడు అంశాలతో ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. లోకేష్ తన తాతలోని ఆవేశాన్ని, తండ్రిలోని ఆలోచనను పుణికిపుచ్చుకొని యువగళం పేరుతో ఈ యాత్రను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు ఇచ్చినా, ఇవ్వకపోయినా పాదయాత్ర జరిగితీరుతుందని, దీనిని అడ్డుకునే దమ్ము, ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని ప్రత్తిపాటి అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు 400రోజులు 5200కిలోమీటర్లు దూరం సుదీర్ఘంగా కొనసాగబోతున్న పాదయాత్రలో జగన్ ప్రభుత్వానికి మరణశాసనం లిఖించబోతున్నాడని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడటంకోసం గురుతర భాద్యతను బుజస్కందాలపై మోస్తూ లోకేష్ పాదయాత్ర కొనసాగబోతుందని తెలిపారు. చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసేందుకు, ఈ అరాచక పాలన అంతమొందిచేవరకు అలుపెరగని పోరాటం చేయబోతున్న లోకేష్‌కు అభినందనలు, సంఘీభావాన్ని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, ఇనగంటి జగదీష్‌బాబు, బండారుపల్లి సత్యనారాయణ, గంగా శ్రీనివాసరావు, షేక్ అజారుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల యుద్దానికి సిద్దంకండి

### : వార్డునాయకుల సమీక్ష సమావేశంలో ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జనవరి20, ప్రభాతవార్త:** ఎన్నికల యుద్దానికి సిద్దం కావాలని వివిధ వార్డునాయకులతో జరిగిన సమీక్ష సమావేశంలో నాయకులకు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు దిశానిర్ధేశం చేశారు. ప్రత్తిపాటి నివాసంలో శుక్రవార ం పట్టణంలోని 14,18 వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, బూత్‌లెవల్ కన్వీనర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురించి, ఓట్ల తొలగింపు, చేర్పుల గురించి తీసుకోవలసిన జాగర్తలు గురించి నాయకులకు ప్రత్తిపాటి వివరించారు. ఎన్నికలకు ఎక్కువ సమయంలేదని, మరింతగా దూకుడు పెంచాలని, జగన్ ప్రభుత్వ తీరుపట్ల ప్రజలు విసుగెత్తారని, ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, గంగా శ్రీనివాసరావు, షేక్ అజారుద్దిన్, 14వ వార్డు నాయకులు షేక్ కరిముల్లా, షేక్ బారిసైదా, షేక్ ఇబ్రహీం, తన్నీరు పుల్లారావు, 18వ వార్డు నాయకులు ఆరికట్ల కోటేశ్వరరావు, మేకనబోయిన సాంబశివరావు, మద్దిబోయిన చంద్రశేఖర్, కొండా శ్రీనివాసరావు, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్‌ను పరామర్శించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి20, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్ శస్త్ర చికిత్స నిమిత్తం నరసరావుపేట కడియాల ఆసుప త్రిలో ఉన్నారు. కాగా శుక్రవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆసుపత్రికి వెళ్లి జవ్వాజి మదన్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రత్తిపాటితోపాటు టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, గుర్రం నాగపూర్ణచంద్రరావు, గంగా శ్రీనివాసరావులు జవ్వాజి మదన్‌ను పరామర్శించారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పూసల వెంకటేశ్వర్లుకు ఘననివాళి

**చిలకలూరిపేట, జనవరి20, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామానికి చెందిన పూసల వెంకటేశ్వర్లు గురువారం పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కాగా శుక్రవారం మాజీమంత్రి ప్రత్తిపాటి బొప్పూడి గ్రామంలోని వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రత్తిపాటితోపాటు టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, అంబటి సోంబాబు, గంగా శ్రీనివాసరావు, షేక్ అజారుద్దిన్, పఠాన్ జమాల్‌ఖాన్, నాగబైరు శ్రీకాంత్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# వైకాపా అరాచక పాలనను సాగనంపాలి

### పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ

**బొల్లాపల్లి, జనవరి20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనను సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని హనుమాపురం, మేకలదిన్నె గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో ఇదేం కర్మ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జీ.వీ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వైకాపా దుష్ట పాలన వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా రాక్షస పాలనలో ప్రజలు ఉప్పు, పప్పు కూడా కొనలేని దుస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపాకు ప్రజలు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోవిందునాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంగం డెయిరీ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

**నూజెండ్ల, జనవరి20, ప్రభాతవార్త:** సంగం డెయిరీ, దూళిపాళ్ళ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలం లోని కంభంపాడు నుందు పాడి పశువులకు పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి వివిధ రకాల వ్యాదులకు ఉచితంగా వైద్యం చేసి మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా గర్భకోశ వ్యాదులు, చూడి పరీక్షలు, ఎద ఇన్‌జంక్షన్‌లు, చర్మవ్యాదులు, సాధారణ వ్యాదులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో సంగం డెయిరీ మాజీ డైరెక్టరు గంగినేని హనుమంతరావు, డాక్టర్ల బృందం డాక్టర్ నల్లా శివరామకృష్ణ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ ఆనంద్‌బాబు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సుఢీ కొని వ్యక్తి మృతి

**నూజెండ్ల, జనవరి20, ప్రభాతవార్త:** నూజెండ్ల మండలం ఐనవోలు గ్రామానికి చెందిన షేక్ బాజి (40) టాపి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నర్సరావుపేట నుంచి వినుకొండకు వస్తున్న క్రమంలో శావల్యాపురం సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఆర్టిసి బస్సు తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు.

# బొగ్గరంలో గడప-గడపకు మన ప్రభుత్వం

**ఈపూరు, జనవరి20, ప్రభాతవార్త:** మండలంలోని బొగ్గరం గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు తెలియజేశారు. అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామన్నారు. సమస్యలు ఉంటే తనకు తెలియజేస్తే తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా బీసీ సాధికార సమితి కన్వీనర్‌గా బెల్లంకొండ సైదులు నియామకం

**వినుకొండ, జనవరి20, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా బీసీ సాధికార సమితి కన్వీనర్‌గా ఈపూరుకు చెందిన తెదేపా సీనియర్ నాయకులు బెల్లంకొండ సైదులును నియమితుల య్యారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఈ మేరకు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సైదులును ఘనంగా సత్కరించి సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రాపర్ల జగ్గారావు, గన్నమనేని వెంకయ్య, కాటం కోటేశ్వరరావు, బి.రామయ్య, తిరుమలశెట్టి బాలయ్య, ఎం. ప్రసాద్, వీరాంజనేయులు, కిషోర్, సుబ్బారావు, చంద్రరావు, సుబయ్య, రామాంజనేయులు, శ్రీనివాసరవావు, రాజు, వీరయ్య, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రీ సర్వే ద్వారానే గ్రామ రెవిన్యూ వ్యవస్థ బాగుపడుతుంది

**పెదకూరపాడు, జనవరి 20 ప్రభాతవార్త :** శాశ్విత భూహక్కు ద్వారా రైతు సమస్యలు లేకుండా ప్రతి రైతు ఆనందంగా ఉంటారని గ్రామాల్లో నిర్వహిస్తున్న రీ సర్వేకు ప్రతి ఒక్క రైతు సహకరించాలని మండల సర్వేయర్ మాధవి అన్నారు. మీ భూమి మా హక్కు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాధవి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రీ సర్వే ద్వారా గ్రామ రెవిన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ప్రతి రైతుకి న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ అభ్యర్ధి ఈదా సాంబిరెడ్డి మాట్లాడుతూ గ్రామ రైతుల సమస్యలు తీరాలంటే, గ్రామ వ్యవస్థ బాగుపడాలంటే రీ సర్వేతోనే సాధ్యమన్నారు. ఇందుకు ప్రతి రైతు సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలో పంట పొలాల విషయంలో, గట్ల తగాదాలు భూ వివాదాలు అధికంగా ఉన్నాయని వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారని, దీని ద్వారా ప్రతి గ్రామంలో రెవిన్యూ సమస్యలు తలెత్తవని ఆయన అన్నారు. అనంతరం నియోజకవర్గ వైకాపా నాయకులు కంకణాల శివాజీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో భూ సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయని నేడు రెవిన్యూ వ్యవస్థ రీ సర్వే చేస్తూ ఎంతో కష్టపడుతుందని రైతులందరూ రీ సర్వేకు సహకరించి మీ గ్రామంలో భూ వివాదాలు తలెత్తకుండా పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం సచివాలయ మండల కన్వీనర్ హుస్సేన్, నగరం సర్పంచ్ మాగులూరి అనీల్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధితో పాటు రైతు సమస్యలను తీర్చేందుకు రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారని దీని ద్వారా ప్రతి రైతుకు లబ్ది చేకూరుతుందని భూ సంబంధిత సమస్యలపై వివాదరహిత గ్రామాలుగా ముందు రోజుల్లో చూస్తామన్నారు. అనంతరం సర్పంచ్ హనీఫా బాజీ మాట్లాడుతూ చినమక్కెన గ్రామంలో ప్రజలంతా మమేకమై ఉంటారని ఎలాంటి మంచి కార్యక్రమానికైనా ముందుండి గ్రామానికి ప్రతి ఒక్కరూ సహకరించుకుంటారని ఈ సర్వే కార్యక్రమం మొదటి సమావేశం తమ గ్రామంలో పెట్టినందుకు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ క్షమారాణి, భయంకర సుభాని, హనుమంతరావు, సర్వేయర్ మాధవి, విఆర్‌ఓ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, జనవరి 20 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్ భవన్ వద్ద నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ శుక్రవారం 117వ రోజుకు చేరింది. అన్న క్యాంటీన్ వద్ద పేదలు, కూలీలు, పట్టణానికి వివిధ పనులపై వచ్చిన ప్రజలు భోజనాలు చేస్తున్నారు. అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తుందని పలువురు అంటున్నారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు తెలియజేశారు. పేదలకు గెప్పడన్నం పెట్టాలన్న సదుద్దేశంతో అన్న ఎన్టీఆర్ పేరుతో అన్న క్యాంటీన్‌ను నెలకొల్పి అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు.



## పెదరావూరు 2, గోలి డొంక జగనన్న లే ఔట్ కాలనీలను పరిశీలన

**తెనాలి, జనవరి 20, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న కాలనీల నిర్మాణాలను వేగ వంతం చేసేందుకు తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శుక్రవారం కాంట్రాక్టర్లు అధికారులతో కలసి కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ఎన్ని అడ్డంకులు, అవాంతరాలు ఎదురైనా వాటన్నిటిని పక్కనపెట్టి, జగనన్న కాలనీల నిర్మాణాలను వేగ



వంతంగా పూర్తి చేస్తామన్నారు. ఇందుకు అధికారులు లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి, మెటీరియల్ అందిస్తూ సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. కాంట్రాక్టర్లు పూర్తిస్థాయి శ్రద్ధ కనబరచి వేగ వంతంగా ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు.

## హెల్త్ అధికారులతో ఎమ్మెల్యే శివకుమార్ సమీక్ష

**తెనాలి, జనవరి 20, ప్రభాత వార్త :** ప్రజలకు వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పని చేయాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జిల్లా మెడికల్ అధికారి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, మున్సిపల్ శాఖ వైద్యులతో సమీక్షా



సమావేశం నిర్వహించారు. వరుసగా వస్తున్న సీజనల్ వ్యాధులపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించడంతో పాటు, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎం హెచ్ఓ విజయ, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ సౌభాగ్యవాణి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శారద, పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

## ఆంధ్రా ప్యారీస్‌లో హద్దు అదుపులేని మునిసిపల్ రోడ్ల ఆక్రమణలు

### నియంత్రణ లేని తెనాలి మున్సిపల్ యంత్రాంగం

**తెనాలి, జనవరి 20, ప్రభాత వార్త :** ఆంధ్ర ప్యారీస్ తెనాలిలో మున్సిపల్ రోడ్లు రోజు రోజుకు ఆక్రమణలు ఇష్టారాజ్యాంగా మారాయి. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో మున్సిపల్ రోడ్డు ఇరువైపులా ఆక్రమణలు చోటు చేసుకుని, ఇరుకుమయంగా మారిపోయింది. ఇక్కడ సెల్లార్లు ఏర్పాటు చేసుకోకుండా, షుమారు 7 అడుగులపైనే రోడ్డు ఆక్రమణలతో మెట్ల నిర్మాణాలు, పార్కింగ్‌లు ఏర్పాటు చేయగా, దాని ఎదుటే మరోపక్క ఐదు అడుగుల మేరా ఆక్రమణలు చోటు చేసుకుని పోటా



పోటీగా ఇంకొకరు రోడ్డు మీద వనం ఏర్పాటు చేశారు. దాదాపు పట్టణంలోని చాలా చోట్ల ఇదే తంతు నడుస్తుంది. చినరావూరు పార్కు వద్ద నుండి చిట్టి ఆంజనేయస్వామి వారి గుడి వరకు దుకాణాదారులు ఆక్రమణలు, ప్రైవేటు విద్యా సంస్థల సైన్ బోర్డులతో రోడ్లు కుదించుకుపోయి వాహనదారులు ప్రమాదల బారీన పడుతున్నారు. ఆక్రమణదారులతో మున్సిపల్ అధికారులకు లాలూచీలు ఉన్నట్లు పట్టణ పౌరులు ఆరోపిస్తున్నారు. యద్దేచ్ఛగా పట్టణంలో జరుగుతున్న ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకుని, మున్సిపల్ రోడ్లను కాపాడాలని పట్టణ ప్రజానీకం కోరుతున్నారు.

## వైసిపి జెండాలు భద్రం

**తెనాలి, జనవరి 20, ప్రభాత వార్త :** వలివేరు, గాదెలవర్రు గ్రామాల మధ్య రోడ్డు వెంటపడవేసిన వైసిపి జెండాలను కార్యకర్తలు ఎట్టకేలకు తొలగించి భద్రపరిచారు. దీనిపై బుధవారం వలివేరు పంట కాలువ వెంట వైసీపి జెండాలు అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. వార్తకు కదలిక రావడంతో ఆ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**తెనాలి, జనవరి 20, ప్రభాత వార్త :** హ్యాపీ హస్పటల్లో ప్రభుత్వ మహిళ ఉద్యోగులకు ఈనెల 22నుండి 31వరకు ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వైద్యురాలు పవని ప్రియాంక తెలిపారు. 20సంవత్సరాలు నిండిన వారు వివాహమైన వారు ఈ



సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రముఖ వైద్యులతో పాటు రెడ్‌క్రాస్ కార్యదర్శి భానుమతి పాల్గొంటారని ఆమె తెలిపారు.

## రహదారి ప్రమాదంలో వ్యక్తి మృతి

**పెదకూరపాడు, జనవరి 20 ప్రభాతవార్త :** పెదకూరపాడు మండలం 75 తాళ్ళూరులో గురువారం రాత్రి ప్రమాద సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని జలాల్‌పురం గ్రామానికి చెందిన పాటిబండ్ల విజయ్‌కుమార్ (52) వ్యవసాయ కూలీ. అమరావతి మండలం నరుకుళ్ళపాడులో కూలీ పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న క్రమంలో 75 తాళ్ళూరు పాత సినిమా హాల్ సెంటర్ సమీపంలో గేదెను ఢీ కొట్టి కింద పడిపోయాడు. తీవ్రగాయాలైన విజయ్‌కుమార్ గుంటూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందారు.

## బూత్‌లెవల్ అధికారులతో సమీక్ష నిర్వహించిన తహసిల్దార్ జి సుజాత

**చిలకలూరిపేట, జనవరి20, ప్రభాతవార్త:** 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం బూత్‌లెవల్ అదికారులతో తహసిల్దార్ జి సుజాత సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 25వ తేదీన జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవంకు సంబందించి ప్రతిఒక్క బూత్‌లెవల్ అధికారి తమకు కేటాయించిన పోలింగ్‌స్టేషన్ల యందు దినోత్సవాన్ని పార్టీలకు అతీతంగా నిర్వహించ వలసినదిగా తెలియచేశారు. నియోజకవర్గ స్థాయిలో పట్టణ పరిధిలో ఆర్‌వియస్ హైస్కూల్‌నందు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లా



ఎన్నికల అధికారి, నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారిఅయిన స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జి వసంతాబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనవలసినదిగా తహసిల్దార్ కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సునీత, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గణపవరంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**నాదెండ్ల, జనవరి20, ప్రభాతవార్త:** గణపవరం గ్రామంలో 27వరోజు అంబేడ్కర్ కాలనీలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కార్యకర్తలు, నాయకులతో కలసి శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తాము పడుతున్న బాధలు



పోవాలంటే సైకోపాలన పోవాలని సైకిల్ పోవాలని వినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు ఇన్‌చార్జి షేక్ హుస్సేన్, పార్టీనాయకులు దారా కొండయ్య, కోమటినేని సాంబశివరావు, శివ, కృష్ణ, కిషోర్, మాదవ, లక్ష్మణరాజు, సాయి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ దశలో ఉన్న లేఔట్లను ఆకస్మిక తనిఖీ

**సత్తెనపల్లి, జనవరి 20 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శుక్రవారం మండలంలోని భీమవరం రూరల్, భీమవరం అర్బన్, గండ్లూరు వద్ద నిర్మాణ దశలో ఉన్న జగనన్న లేఔట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భీమవరం రూరల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీలో భూమి



చదును కార్యక్రమం సకాలంలో పంచాయితీరాజ్‌శాఖ చేయనందున గ్రౌండింగ్ చాలా తక్కువగా ఉందన్నారు. 107 గృహాలకు గాను 34 గృహాలు బేస్మెంట్ లెవల్‌కు రావడం జరిగిందని భూమి చదును కార్యక్రమాన్ని పది రోజుల లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా భీమవరం అర్బన్ ప్రాంతంలో 130 గృహాలకు గాను 25 గృహాలు గ్రౌండ్ జరిగాయని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. గండ్లూరు వద్ద నిర్మితమవుతున్న జగనన్న కాలనీ పనులను దశలవారీగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. గండ్లూరు లేఅవుట్‌లో 586 గృహాలు మంజూరు కాగా 300 గృహాలు గ్రౌండ్ అయినాయని సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. నిరంతర విద్యుత్ అందేలా సింగిల ఫేస్ కరెంట్‌ను ఏర్పాటు చేయాలని సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా నీటి సమస్య రాకుండా చూసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ షఫీని ఆదేశించారు. తిరిగి పది రోజుల తర్వాత క్షేత్రస్థాయిలో పరిశీలనకు రావడం జరుగుతుందని అప్పటికి పనుల పురోగతిని సాధించాలని సంబంధిత అ ధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ పి.డి.వేణుగోపాల్, సత్తెనపల్లి మండల రెవిన్యూ అధికారి, సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

## హామీలన్నీ అమలు చేశాం...ఆశీర్వదించండి

### - గడపగడప కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు

**సత్తెనపల్లి, జనవరి 20 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల అమలులో ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలోకి కోట్ల రూపాయలు జమ చేసి గత మూడేళ్ళలో 95 శాతం పైగా హామీలను అమలు చేశామని ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు కోరారు. శుక్రవారం 02 సచివాలయ పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన గృహిణులు, వృద్ధులు, వికలాంగులతో ప్రభుత్వ సంక్షేమ లబ్ది, పథకాలు అందుతున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల సేవలపై ఆరా తీశారు. స్థానికుల



నుంచి వచ్చిన సమస్యలను విని, సత్వరం వాటికి పరిష్కార మార్గాలు చూపించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.20 లక్షల నిధులతో సి.సి.రోడ్లు, మురుగు కాలువ నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, పల్లెల్లో ఉన్న ఇతర సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారు. మండల స్థాయి నాయకులు, అధికారుల బృందంతో ఇంటింటికి తిరిగి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల్లో 95 శాతం పైగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని, మీ అందరి ఆశీర్వాదంతో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. వార్డుల అభివృద్ధికి నిధులు సమీకరించి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. 337 కుటుంబాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు నాయక్, చౌటేశ్వరి, కమిషనర్ షమ్మీ, యువజన నాయకులు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, నారాయణ, పలు వార్డుల కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పూడా చైర్మన్ రమేష్ కుటుంబసభ్యులు

**నరసరావుపేట, జనవరి 20 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్ కుటుంబసభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిట్టపల్లి రమేష్‌తో పాటు ఎన్ఇసి కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, డైరెక్టర్ మిట్టపల్లి సత్యనారాయణ తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం



సేవలందించిన నేపథ్యంలో రమేష్‌కు సముచిత స్థానం కల్పించారని తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, పల్నాడు జిల్లా మంత్రులకు, శాసనసభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని సేవలందించే ప్రతి ఒక్కరికీ ఖచ్చితంగా సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఎల్లప్పుడు పార్టీ పట్ల విధేయతతో ఉండేవారికి మంచి అవకాశాలు ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి పేరు ప్రతిష్ఠలను తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు.

## కానిస్టేబుల్ వ్రాతపరీక్షకు పటిష్ఠ బందోబస్తు

**నరసరావుపేట, జనవరి 20 ప్రభాతవార్త :** కానిస్టేబుల్ ప్రాధమిక వ్రాతపరీక్షకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గుంటూరు రేంజ్ ఐజీ డాక్టర్ త్రివిక్రమ్‌వర్మ తెలియజేశారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఐజీ త్రివిక్రమ్‌వర్మ ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ఆదివారం 22వతేదీన పల్నాడు జిల్లా వ్యాప్తంగా 19 పరీక్షా కేంద్రాలలో 11088 మంది విద్యార్థులు కానిస్టేబుల్ ప్రిలిమినరీ వ్రాతపరీక్షకు హాజరౌతారన్నారు. అభ్యర్థులను ఉదయం 9 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. మధ్యాహ్నం 1 గంట



తర్వాత పరీక్షా కేంద్రం నుండి బయటకు వెళ్ళాల్సి ఉంటుందన్నారు. హాల్ టిక్కెట్‌తో పాటు ఒర్జినల్ ఆధార్‌కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు, బ్లాక్ లేదా బ్లూ కలర్ పెన్ను వెంట తెచ్చుకోవాలన్నారు. స్మార్ట్ వాచీలు, సెల్‌ఫోన్‌లు, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద డిఎస్పీ స్థాయి అ ధికారి పర్యవేక్షణ ఉంటుందన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా పరీక్షా కేంద్రానికి హాజరు కావాలన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీలు బిందుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజీ ఆధ్వర్యంలో నేర సమీక్ష

**నరసరావుపేట, జనవరి 20 ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, చోరీలకు అరికట్టేందుకు గస్తీ నిర్వహించాలని, నేరస్తుల కదలికపై దృష్టి పెట్టాలని గుంటూరు రేంజ్ ఐజీ డాక్టర్ సిఎం త్రివిక్రమ్‌వర్మ ఆదేశాలిచ్చారు. కోటప్పకొండలో శుక్రవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 18న కోటప్పకొండలో నిర్వహించే మహాశివరాత్రి తిరునాళ్ళ సందర్భంగా నిర్వహించాల్సిన బందోబస్తుపై మాట్లాడారు. ఛాయచిత్రాల ప్రదర్శన ద్వారా కొండకు వచ్చే మార్గాలు, వాహనాలు,



ప్రభలు నిలిపే స్థలాలను పరిశీలించారు. ముందుగానే ప్రభల వివరాలను సేకరించాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ త్రివిక్రమ్‌వర్మ పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. సమీక్షా సమావేశంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, అదనపు ఎస్పీలు బిందుమాధవ్, రామచంద్రరాజు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**చిలకలూరిపేట, జనవరి20, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్దేశించిన ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చిలకలూరిపేట మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టివి నాగలక్ష్మి అన్నారు. ఆర్‌టిసి డిపోలో జరిగిన భద్రతా వారోత్సవాల కార్యక్రమాలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్‌టిసి డియం ఎంఎస్ రాంబాబు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీనుంచి 23వతేది వరకు స్వచ్ఛత పక్వాడ 2023 కార్యక్రమం క్రింద భద్రతా



వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఐ ఆర్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్మిస్తున్న గృహలను పరిశీలించిన ప్రత్యేక అధికారి బిజె బెన్ని

**నాదెండ్ల, జనవరి20, ప్రభాతవార్త:** మండలంలోని నాదెండ్ల గ్రామంలో నూతనంగా ప్రభుత్వం నిర్మిస్తున్న గృహలను శుక్రవారం మండలానికి నూతనంగా నియమితులైన ప్రత్యేక అధికారి, జిల్లా హర్టికల్చరల్ అధికారిఅయిన బిజె బెన్ని, నాదెండ్ల ఎంపిడిఓ జాకీర్‌హుస్సేన్, హౌసింగ్ ఎఈ రామకృష్ణనాయక్, ఎపి పుష్పరాజులు పరిశీలించారు.



## మాజీఎంపి కెపి రెడ్డియ్య చిత్రపటానికి ఘననివాళి

**చిలకలూరిపేటటౌన్, జనవరి20, ప్రభాతవార్త:** పెనమలూరు శాసనసభ్యుడు కొలుసు పార్ధసారధి తండ్రి మాజీ ఎంపి కెపి రెడ్డియ్య ఇటీవల మృతిచెందారు. కాగా శుక్రవారం కృష, గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పార్ధసారధి స్వ గ్రామమైన పామర్రు నియోజకవర్గంలోని కారకంపాడు వెళ్లి రెడ్డియ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్ధసారధిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



## ఆటోనగర్ సమస్యలు పరిష్కరించాలి

**చిలకలూరిపేటటౌన్, జనవరి20, ప్రభాతవార్త:** ఆటోనగర్‌ను త్వరితగతిన పూర్తిచేసి కార్మికులకు అప్పచెప్పాలని సీమాంధ్రసేవాసమితి అధ్యక్షుడు షేక్ అల్లాభక్షు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో డిటి రవికుమార్‌ను కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రాంతంలో అనేకమంది మెకానిక్‌లు, అనుబంధ కార్మికులు జీవనం



కొనసాగిస్తున్నారని వారికి అవసరమైన ఆటోనగర్‌ను నేటికి అందచేయకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆటోనగర్ లేకపోవడం వలన రోడ్లమీదనే కార్మికులు పనిచేసుకునే పరిస్థితి ఉందని తెలిపారు. లోక్‌సత్తా నాయకుడు మాదాసు భానుప్రసాద్ మాట్లాడుతూ ఆటోనగర్‌ను వెంటనే కార్మికులకు అందచేయటం వలన అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, వినియోగదారుల సంఘం అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్, ఆటోనగర్ నాయకులు షేక్ రఫీ, సయ్యద్ సుబాని, న్యాయవాది వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రికార్డుస్థాయిలో ఇళ్ళ స్థలాలు అందించిన ఘనత సిఎం జగన్‌దే

**నరసరావుపేట, జనవరి 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రికార్డుస్థాయిలో ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు అందించిన ఘనత సిఎం జగన్‌దేనని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 10వ వార్డు పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటించారు. గడపగడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ పాలించిన ఇరవై



ఏళ్ళ కాలంలో ఏ సంవత్సరం కూడా వందల సంఖ్యలో ఇళ్ళ పట్టాలు ఇచ్చిన చరిత్ర లేదన్నారు. అటువంటిది గడిచిన మూడున్నర ఏళ్ళ కాలంలో దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా 33 లక్షల మందికి పైగా ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. నరసరావుపేట పట్టణంలో ఇప్పటికే రెండు వేల ఇళ్ళ నిర్మాణం వేగంగా పూర్తవుతుందన్నారు. మరో రెండు వేల ఇళ్ళు కూడా అతి కొద్దికాలంలోనే పూర్తి చేస్తామన్నారు. 10వ వార్డుకు సంబంధించి 150 మందికి ఇళ్ళ పట్టాలు, టిడ్కో ఇళ్ళు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా రూ.5 కోట్ల 21 లక్షలు వార్డులో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించామని వివరించారు. ఇటువంటి ప్రభుత్వానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మద్దతు నిలవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాగులూరి రమణారెడ్డితో పాటు పార్టీ నాయకులు మద్దిరెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## నకరికల్లులో ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**నకరికల్లు, జనవరి 20 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులో పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు ఘన నివాళిని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అర్పించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నకరికల్లుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన, సేవా కార్యక్రమాలను నాగోతు శౌరయ్య ప్రారంభించారు. అదే విధంగా తెలుగుదేశంపార్టీ పతాకాలను



ఎగురవేశారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి శౌరయ్య మాట్లాడారు. తెలుగువారి గౌరవాన్ని, పౌరుషాన్ని రెట్టింపు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. పార్టీ స్థాపించిన కొద్ది నెలల్లోనే ఘన విజయాన్ని అందించారని తెలియజేశారు. పేద కుటుంబాలకు, మహిళలకు ఎన్నో పథకాలను, వారికి మేలు చేసే సంక్షేమ కార్యక్రమాలను ఆయన అమలు చేశారని తెలిపారు. రాష్ట్రం, దేశంతో పాటు తెలుగువారి కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీ వారికి అండగా నిలుస్తుందని తెలిపారు. పది కుటుంబాలను వైఎస్సార్ పార్టీ నుండి టిడిపిలోకి చేర్చుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు ఆలీబాషా, సత్యనారాయణ, సాగి కోటేశ్వరరావు, అప్పారావు, రంగయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల పర్యవేక్షణ

**నకరికల్లు, జనవరి 20 ప్రభాతవార్త :** నకరికల్లు గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను శుక్రవారం నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగవరపు జోసఫ్‌కుమార్ పరిశీలించారు. ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు లక్ష్యాల మేరకు పని చేయాలన్నారు. రూ.250లు రోజుకు వచ్చే విధంగా పని చేయాలన్నారు. అందరికీ గ్రామంలో ఉపాధి కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపిఓ కె.ప్రసాద్, ఎంపిడిఓ బి.శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాన్ అబ్దుల్ గఫార్ వర్ధంతి

**నకరికల్లు, జనవరి 20 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధులు ఖాన్ అబ్దుల్ గఫార్ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సైదా, మస్తాన్, నాగూర్, హుస్సేన్ తదితరులు మాట్లాడారు. ఉమ్మడి భారతదేశంలో సంపన్న కుటుంబంలో ఖాన్ అబ్దుల్ గఫార్ జన్మించారని తెలిపారు. మహాత్మాగాంధీతో పాటు ఎన్నో ఉద్యమాలలో ఆయన పాల్గొన్నారని తెలిపారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ప్రతిఘటన ఉద్యమం పాకిస్తాన్ విభజన సమయంలోనూ హిందూ ముస్లింల ఐక్యత కోసం పాటు పడ్డారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఎంఎం ఫార్మసీ కళాశాలలో యూనివర్శిటీ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

**నరసరావుపేట, జనవరి 20 ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అంతర్ కళాశాలల మహిళా బ్యాడ్మింటన్ పోటీలు ఎంఎం ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎస్.శేఖర్, గడిపూడి రంగవల్లి, ఒలేటి శిరీష, నిఖిలతో పాటు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.ఆర్.శేషగిరిరావు పాల్గొన్నారు.




పోటీలలో మొదటి రోజున తెనాలికి చెందిన జెఎంజె ఉమెన్స్ కళాశాల, యూనివర్శిటీ కళాశాల, ఎంఎం ఫార్మసీ కళాశాల, ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్లు పాల్గొన్నాయి. పోటీలకు సెలక్షన్ కమిటీ మెంబర్స్‌గా జి.పి.ఎం.ఆర్.లీలాకుమారి, డాక్టర్ సి.హెచ్.వెంకట్రావు, డాక్టర్ కె.అరుణ, సుజాత వ్యవహరించారు. 21వతేదీన ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎంఆర్ శేషగిరిరావు తెలియజేశారు.

# బ్యాంక్ రుణాలపై అవగాహన సదస్సు

**నరసరావుపేట టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :**

లిటిల్‌హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వాసవి డిగ్రీ కళాశాలలో బ్యాంక్ రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధికల్పన కార్యక్రమంపై మాట్లాడారు. వైఎస్సార్ బడుగువర్గాల రుణ పథకంపై వివరాలు తెలియజేశారు. జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వివిధ పథకాల కింద వచ్చే సబ్సిడీలు, బ్యాంక్ విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు బి.దాసు, జొన్నలగడ్డ నాగరాజేశ్వరి ప్రసాద్, వెంకటేశ్వరరావు, రత్నకుమారి, బొగ్గారపు బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సి.విజిలెన్స్ మెంబర్ అశోక్‌కు సత్కారం

**నరసరావుపేట, జనవరి 20 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్.సి.విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మెంబర్ మల్లెల అశోక్‌ను శుక్రవారం ఘనంగా సత్కరించారు. పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహిళా అధ్యక్షులు సయ్యద్ ఫాతిమా అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో జిల్లా విజిలెన్స్ మెంబర్‌గా ఆయన



ఎన్నిక కావడం సంతోషమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ఎన్నో ఏళ్ళుగా సేవలందిస్తున్న అశోక్‌కు సముచిత గౌరవం దక్కిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. సన్మాన గ్రహీత మల్లెల అశోక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు సుజాత, పూర్ణమ్మ, అనీల, పంగులూరి విజయ్‌కుమార్, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడులో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**నరసరావుపేట, జనవరి 20 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపిదే గెలుపు అన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ కలవడంతో వైకాపా నాయకులలో బిపి పెరిగిందన్నారు. ఈ కలయికను ఎవరూ అడ్డుకోలేరన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారన్నారు. తెలుగుదేశం తెచ్చిన సంస్కరణలు, విజయాలను



తెలియజేసేందుకే నారా లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాల పర్యటనలను అడ్డుకునేందుకు బ్రిటీష్ కాలం నాటి జీవోను తీసుకురావడం పాలకులకు తగదన్నారు. ప్రజలంతా చంద్రబాబుకు మద్దతు తెలపాలని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శివారెడ్డి, మహీపతి శ్రీనివాసరావు, కాసా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్‌జిల్లాల కబడ్డీ పోటీలు

**నరసరావుపేట టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :** విక్టరీ డిగ్రీ కళాశాలలో 70వ అంతర్‌జిల్లాల కబడ్డీ పోటీలు సీనియర్స్ బాలురు, బాలికల జిల్లా జట్ల ఎంపిక ఈ సందర్భంగా నిర్వహించారు.



జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు 150 మంది బాలురు, 60 మంది బాలికలు హాజరయ్యారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు జనవరి 25,26,27 తేదీలలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. బాలుర జట్టుకు విజయ్‌కుమార్, నజీర్, శ్రీహరి, సురేష్, బాబీ, సైదా, లక్ష్మినారాయణ, గణేష్‌రెడ్డి ఎంపికయ్యారు. బాలికల జట్టుకు షేక్.ఫార్మాల, మహిళ, వాణి కోటేశ్వరమ్మ, సంధ్యాబాయి, నందిని, కావేరి, అనురాధ, వైష్ణవి, సౌజన్య, హేమలత ఎంపికయ్యారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా తిరుపతిరావు, ఆంజనేయులు, సత్యనారాయణ, గురుస్వామి, సురేంద్ర వ్యవహరించారు. పోటీలను వెంకయ్య, కృష్ణమూర్తి, డి.నాగాంజనేయరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజశేఖరరెడ్డి, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, పి.డి.కృష్ణంరాజులు పర్యవేక్షించారు.

# ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలి

**నరసరావుపేట, జనవరి 20 ప్రభాతవార్త :**

ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వితంగా అమలు చేసేందుకు వెంటనే ఆర్డినెన్స్ తీసుకురావాలని ఎస్.సి., ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు రవిబాబు, ఆంజనేయులు, విల్సన్, సుందరయ్య, గోదా జాన్‌పాల్, శరత్, ప్రకాష్, జోసఫ్, నగేష్, శ్రీను, లక్ష్మీశ్వరరెడ్డి, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, పెద్దిరాజు తదితరులు పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించి ఆర్డీవో ఎం.శేషిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టం పది సంవత్సరాల కాలపరిమితితో రావడం వలన ఇప్పటికే 23 నెలలు పూర్తైందన్నారు. ఈ ప్లాన్ వలన రోడ్లు, డ్రైయినేజీ, త్రాగునీటి సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుందన్నారు. పూర్తిస్థాయిలో నిధులు వ్యయం చేయడం లేదన్నారు. దీని వలన బలహీన వర్గాల వారు నివసించే ప్రాంతాలలో మౌలిక సౌకర్యాలు ఏర్పడలేదన్నారు. వెంటనే దీనిపై ఆర్డినెన్స్ తీసుకురావాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో ప్రతిపక్షాలను అణగద్రొక్కేలా వైకాపా కుట్రలు

**గుంటూరు అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ప్రతిపక్షాల పార్టీలను నాశనం చేసే విధంగా సీఎం జగన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆరోపించారు. శుక్రవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందన్నారు. టిడిపి హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాయన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షాన్ని లక్ష్యంగా చేసుకొని కార్యకర్తలపై నాయకులపై అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్రతో జగన్‌రెడ్డి చేస్తున్న మోసాలన్నీ బయటకు వస్తాయని వైసీపీ నాయకులు భయపడుతున్నారన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలను అక్కున చేర్చుకునేందుకు లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వేదిక అవుతుందని, యువగళంతో జగన్ పతనం ఖాయమని జోస్యం చెప్పారు.



# మలిశెట్టికి ఎన్టీఆర్ పురస్కారం

**గుంటూరు కల్చరల్, జనవరి 20, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ శతజయంతి తృతీయ సంబరాలు ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో జనరంజకంగా సాగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం సంస్థ ప్రధాన కార్యదర్శి కాట్రగడ్డ రామకృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో మలిశెట్టి వెంకటేశ్వర్లుకు ఎన్టీఆర్ పురస్కారం అందించి సత్కరించారు. ముప్పాళ్ళ సుబ్బారావు, పుల్లడి సుందరం బాబు, నుశుము నాగభూషణం తదితర




ప్రముఖులు పాల్గొన్నారు. ఎల్వీఆర్ క్రియేషన్స్ పూజకు వేళాయే, నాటకం పేరెమిటి హాస్యవల్లరితో అలరించారు. విజయవాడ హర్ష క్రియేషన్స్ స్వర్ణకమలాలు నాటికను జనరంజకంగా ప్రదర్శించారు. మునిపల్లె విద్యాధర్ రచనకు శ్యామ్‌ప్రసాద్ దర్శకత్వం వహించారు.

# సంగీత జగద్గురు శ్రీ త్యాగబ్రహ్మ 176వ ఆరాధనా సంగీత మహోత్సవాలు

**గుంటూరు కల్చరల్, జనవరి 20, ప్రభాతవార్త :**

స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ స్వామి కళావేదిక గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషరాణి, పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంగీత జగద్గురు శ్రీ త్యాగబ్రహ్మ 176వ ఆరాధనా సంగీత మహోత్సవాలు శుక్రవారం ఉదయం వేదస్వస్తితో వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలుత కార్యక్రమాలను వేదస్వస్తితో ప్రారంభించిన అనంతరం సంస్థ అధ్యక్షులు డాక్టర్ పి.విజయ, డాక్టర్ కమల, డాక్టర్ నీలిమ, ప్రధాన కార్యదర్శి శేషురాణి, తదితర పాలకవర్గం జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. లఘు కచేరీల్లో భాగంగా, యశస్వితో




ప్రారంభించి అనేకమంది కళాకారులు గాత్రం, వీణపై త్యాగరాజ కీర్తనలను ఆలపించి సంగీతాభిమానులను అలరించారు. వయోలిన్‌పై పాలేటి గోవర్ధన్, మృదంగంపై జగన్మోహిని, విజయవాడ సిహెచ్ సూర్య, చక్కటి వాద్య సహకారాన్ని అందించారు. సాయంత్రం ప్రధాన కచేరీలో భాగంగా ఆర్.దినకరన్ వయోలిన్ సోలో కచేరిలో అనేక త్యాగరాజ కీర్తనలను వాయులీనం పై శ్రావ్యంగా పలికించి ఆహుతులను మంత్రముగ్ధులను చేశారు. వీరికి మృదంగంపై కె.సద్గురు చరణ్, ఘటంపై ఎమ్.హరిబాబులు వాద్య సహకారం అందించారు. కళాకారులను సంస్థ వారు సత్కరించారు. కార్యక్రమాలను కార్యదర్శి ఏ.వి.మంగాదేవి, ఉపాధ్యక్షురాలు మాధవపెద్ది విజయలక్ష్మి, డాక్టర్ ఎం.రాజరాజేశ్వరీ, పాటిబండి లలితాదేవి తదితరులు పర్యవేక్షించారు.

# సుమేధ హైస్కూల్లో ఫిట్స్ పై అవగాహన కార్యక్రమం

**గుంటూరు విద్య, జనవరి 20, ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీజీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో విద్యార్థులకు ఫిట్స్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా నుండి వచ్చిన డాక్టర్ షాహిన్ మహ్మద్ పాల్గొని విద్యార్థులకు ఫిట్స్ అంటే ఏమిటి? ఫిట్స్ ఉన్న విద్యార్థుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిని ఎలా నయం



చేయవచ్చు అంశాలమీద అవగాహన కలిగించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాంబాబు, మోటివేషనల్ స్పీకర్ హర్షశ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉలిక్కి పడేలా చేసిన ఆక్స్‌ఫామ్ నివేదిక

**గుంటూరు కల్చరల్, జనవరి 20, ప్రభాతవార్త :** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ప్రసిద్ధి చెందిన ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ సంస్థ విడుదల చేసిన నివేదికలోని అంశాలు ఉలిక్కిపడేలా చేశామని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. చర్చలో సీనియర్ అర్థశాస్త్ర అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ కరోనా కాలం నుండి ప్రపంచ మంతటా ఆర్థిక అంతరాలు




బాగా పెరిగాయన్న వాదన అక్షరాల నిజమని ఆక్స్‌ఫామ్ నివేదిక లెక్కలతో సహా వెల్లడించిందన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమై నిరుద్యోగం పెరిగిన వేళ ప్రపంచంలోనూ, భారత్‌లోనూ సంపద అంతా కొద్దిమంది చేతుల్లోనే పోగుపడుతుండడం ఆందోళనకరమన్నారు. ప్రధానోపాధ్యాయులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ గత 15ఏళ్ళల్లో 41కోట్లమందిని దారిద్రరేఖకు ఎగువకు తెచ్చామని లెక్కలు చెప్పి సంబరపడితే చాలదన్నారు. ఇప్పటికే అధికశాతం పేదసాదలైన ఈ దేశంలో ఆర్థిక అంతరాలు సామాజిక సంక్షోభానికి దారితీయక ముందే పాలకులు విధానపరమైన మార్పులు చేయడమే మార్గమన్నారు. చర్చలో వెంకటరత్నం, మురళీకృష్ణ, ప్రసంగించారు.

# రాజకీయ దురంధరుడు శరద్‌యాదవ్‌కు అవగాహన...లో నివాళి

**గుంటూరు కల్చరల్, జనవరి 20, ప్రభాతవార్త :** పార్లమెంట్‌లో పేదల అనుకూల సమరాల్లో ముందుంటూ తనకంటూ దేశ రాజకీయాల్లో ఒకప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శరద్‌యాదవ్ రాజకీయ దురంధరుడు, గొప్ప పోరాటయోధుడని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది. యువ ఎమర్జెన్సీ వ్యతిరేకనేతగా 1974లో జయప్రకాష్ ఉద్యమ సమయంలో 27ఏళ్ళ ప్రాయంలోనే పార్లమెంట్ స్థానంలో గెలుపొంది జాతీయనేతగా శరద్‌యాదవ్ మారారని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది. డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా ఆలోచనల స్ఫూర్తితో అనేక ఉద్యమాల్లో పాల్గొన్న శరద్‌యాదవ్ అనేకమార్లు అంతర్గత భద్రతా చట్టం కింద అరెస్టై జైలు జీవితం గడిపారని జయప్రకాష్ నారాయణ తన ఉద్యమ సమయంలో ఎన్నికలకు వెళ్ళేవారిలో మొట్టమొదటి ఎంపికచేసింది శరద్ యాదవ్ అని, దాన్ని బట్టి ప్రజా ఉద్యమంలో శరద్‌యాదవ్ ఎంతటిముద్రవేశారో అర్థం చేసుకోవచ్చని గొప్ప రాజకీయ వ్యూహకర్త శరద్‌యాదవ్ అని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.

# ప్రాంతాలు,ప్రజల మధ్య రాజధాని పేరుతో చిచ్చుపెట్టడం వెంటనే మానుకోవాలి

**గుంటూరు కల్చరల్, జనవరి 20, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని విశాఖకు రాకపోతే విశాఖ రాజధానిగా ప్రత్యేక రాష్ట్రం ఉత్తరాంధ్ర ప్రజలు ఏర్పాటు చేసుకుంటారని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పదేపదే ప్రకటించడాన్ని అవగాహన సంస్థ ఖండిస్తుంది. వేరే రాష్ట్ర ప్రకటనను ధర్మాన ప్రసాదరావు ఒకసారి, రెండుసార్లుకాదు అనేకసార్లు ఇదే ప్రకటన చేస్తూ వస్తుండడంతో వైసీపీ అధిష్టానం అనుమతితోనే, సమ్మతితోనే ఆయన అలాంటి ప్రకటనలు చేస్తున్నారా? లేక వారే ఈయనతో చేయిస్తున్నారా? అనేది ప్రజలకు అర్థం కాకుండా ఉందని అవగాహన సంస్థ విమర్శిస్తుంది. అలాంటిదే అయితే రాష్ట్రంలో మరో వేర్పాటు వాదాన్ని అధికార పార్టీయే ప్రోత్సహిస్తుందని ప్రజలు భావించాల్సి వస్తుందని అవగాహన సంస్త తెలియజేస్తుంది. ప్రత్యేక రాష్ట్రం డిమాండ్ లేవనెత్తడం చిన్న విషయమేమీ కాదని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైసీపీ అగ్ర నాయకులు ఇప్పటికైనా స్పందించి ప్రత్యేక రాష్ట్రం డిమాండ్ పై తమ వైఖరిని స్పష్టంచేయాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.

# బుద్ధిజం విభాగంలో జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి20, ప్రభాతవార్త:** 'భారతదేశంలో బుద్ధిజం- మత విశ్వాసాలు- విద్వేషాలు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.స్వరూపరాణి తెలిపారు. మార్చి 1,2 తేదీల్లో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం



వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఆవిష్కరించారన్నారు. ఈ సందర్భంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఉదయకుమార్, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య నాగరాజు, అడ్మిషన్ల డైరెక్టర్ హరిబాబు, మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డా॥శాంతిశ్రీ, అధ్యాపకులు డా॥పద్మజ, విభాగం అతిధి అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సుబ్బారావుకు పదోన్నతి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి20, ప్రభాతవార్త:** వర్సిటీలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న కంకణాల సుబ్బారావుకు పదోన్నతి లభించింది. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్



ఇంజనీర్‌గా తాత్కాలిక పదోన్నతి కల్పిసూ వీసి ఆచార్య పి.రాజశేఖర్ పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు. సుబ్బారావు 18 ఏళ్ళ నుంచి అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన పర్యవేక్షణలో ట్రాన్స్‌పోర్ట్ విభాగం, వాటర్ సప్లై విభాగాలు నడుస్తున్నాయి. తనకు పదోన్నతి లభించినందుకు ఆనందంగా ఉందని సుబ్బారావు అన్నారు. ఈసందర్భంగా వీసి ఆచార్య రాజశేఖర్, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను తూచ తప్పకుండా పాటిస్తూ వర్సిటీ అభ్యున్నతికి తనవంతు సహకారం అందజేస్తానన్నారు. ఈ సందర్భంగా నూటా అధ్యక్షుడు డా॥నాగరాజు, వికాస అధ్యక్షుడు టి.అనీల్‌కుమార్, ఇంజనీర్ కుమార్‌రాజు, సహచర ఉద్యోగులు సుబ్బారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఐ.రా.స అంతర్జాతీయ సదస్సుకు వర్సిటీ అధ్యాపకులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి20, ప్రభాతవార్త:** దుబాయ్‌లో మే 19-22వ తేదీల్లో జరిగే అంతర్జాతీయ సదస్సుకు వర్సిటీ నుంచి పాలకమండలి సభ్యులు, సోషల్‌సైన్సెస్ డీన్ ఆచార్య సరస్వతీ రాజుఅయ్యర్, సిడిసి డీన్, ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కె.మధుబాబులు హాజరుకానున్నారు. ప్రఖ్యాత అంతర్జాతీయ వ్యవస్థగా ఉన్న ఐక్యరాజ్యసమితి నిర్వహించే ఈసదస్సులో ప్రపంచ వ్యాప్తంగా 75 దేశాల నుంచి వివిధ విభాగాలలో నిష్ణాతులు హాజరుకానున్నారు. ఈసదస్సులో వర్సిటీ అధ్యాపకులకు పత్ర సమర్పణ అవకాశం లభించడం



అభినందనీయం. ఆచార్య అయ్యర్ దేశంలో జరుగుతున్న లింగ వివక్షపై, ఆచార్య మధుబాబు పేదరికం సమ్మిళిత అభివృద్ధిపై పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు. ఈ సందర్భంగా వీసి ఆచార్య పి.రాజశేఖర్ అయ్యర్, మధుబాబులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. దేశ విదేశాల నుంచి వస్తున్న వివిధ రంగాల నిపుణులకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ కీర్తిని తెలియపర్చాలని సూచించారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణలు ఇరువురు అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రేపు అవగాహన..లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, జనవరి 20, ప్రభాతవార్త :**

అవగాహన సంస్థ గత 8ఏండ్లుగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారి చెవి, ముక్కు, గొంతు సమస్యలపై సభ నిర్వహించనుంది. జనవరి 22 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభలో ప్రముఖ ఇ.ఎన్.టి.వైద్యులు డాక్టర్ భయ్యా శ్రీనివాసరావు, డాక్టర్ భయ్యా సుధీర్‌లు ప్రధాన వక్తలుగా పాల్గొంటారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. కావున ఆరోగ్యాభిలాషులందరూ హాజరుకావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# 26న టెన్నిస్ టోర్నమెంట్

**గుంటూరు స్పోర్ట్స్, జనవరి 20, ప్రభాతవార్త :**

గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అండ్ గ్లోబల్ స్పోర్ట్స్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో ఈనెల 26న టెన్నిస్ టోర్నమెంట్‌ను రిపబ్లిక్ డే సందర్భంగా అండర్-12, అండర్-16 బాలబాలికల విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. ఈ పోటీలు అండర్-12, అండర్-16 విభాగాల్లో సింగిల్స్ ఈవెంట్స్, అండర్-16 విభాగంలో బాలురకు డబుల్స్ ఈవెంట్ కూడా జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ ఎంట్రీలను ఈనెల 25వ తేది సాయంత్రం లోపు 8143783999(అరుణ్‌కుమార్), ఆనంద్ (955335375)నంబర్లకు వాట్సాప్ ద్వారా తమ ఎంట్రీలు నమోదుచేయాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్96666 35296లో సంప్రదించాలని జి.వి.ఎస్.ప్రసాద్ కోరారు.

# గుంటూరు స్పోర్ట్స్ ఫెస్టివల్

**గుంటూరు స్పోర్ట్స్, జనవరి 20, ప్రభాతవార్త :**

గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అండ్ గ్లోబల్ స్పోర్ట్స్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో ఈనెల 30,31తేదీల్లో గుంటూరు బి.ఆర్.స్టేడియంలో గుంటూరు స్పోర్ట్స్ ఫెస్టివల్ ఫర్ ప్రైవేటు స్కూల్స్ విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. ఈ పోటీల్లో అథ్లెటిక్స్, త్రోబాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, టేబుల్‌టెన్నిస్ క్రీడాంశాల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ స్కూల్స్ ద్వారా ఈనెల 27వ తేది సాయంత్రం 5గంటల్లోపు తమ ఎంట్రీలను నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు జి.వి.ఎస్.ప్రసాద్ సెల్ 96666 35296లో సంప్రదించాలని కోరారు.

# ఆరోగ్య పరిరక్షణలో ఫార్మశీ రంగం కీలకపాత్ర: వీసి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి20, ప్రభాతవార్త:** ప్రస్తుత తరుణంలో ప్రాణాంతక వ్యాధులు ఆరోగ్య సమస్యలు అధికమౌతున్నాయని వాటిని అదుపుచేసేందుకు ఫార్మశీ రంగానిది కీలకపాత్ర అని వీసి ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఫార్మశీ కళాశాలలో బీ.ఫార్మశీ మొదటి ఏడాది తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫార్మశీ చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. యువత



సమాజాభివృద్ధికి దోహదపడే పరిశోధనలు చేయాలన్నారు. నూతనంగా ఆలోచించాలని, అందుకు సాంకేతిక పరిజ్ఞానంను అందిపుచ్చుకోవాలని సూచించారు. రెక్టార్ వరప్రసాదమూర్తి మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సులతో వర్సిటీ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఓఎస్‌డి ఆచార్య సునీత మాట్లాడుతూ మందుల ప్రభావాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. బాలుర వసతి గృహాల ఛీఫ్‌వార్డెన్ ఆచార్య నాగరాజు మాట్లాడుతూ వసతిగృహాల్లో విద్యార్థులకు పూర్తి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీళారాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా॥రవిశంకర్‌రెడ్డి, డా॥మస్తానమ్మ, డా॥అన్నపూర్ణ, డా॥సృజన, డా॥ కె.ఇ.ప్రవళ్ళిక, డా॥చంద్రశేఖర్ రెడ్డి, డా॥సృజని, కె.విజయ్‌కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ఎవరు..? నామినేట్ చేస్తే పదవిలోకి వచ్చాడు.. సర్పంచు అయ్యాడా.. వార్డు మెంబర్ అయ్యాడా..

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఫైర్!

**అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో** నారా లోకేష్ ఎవరు..? ఎప్పుడైనా అసెంబ్లీకి ఎన్నికయ్యాడా..? నామినేటెడ్ చేస్తే పదవిలోకి వచ్చాడు.. సర్పంచు అయ్యాడా.. వార్డుమెంబర్ అయ్యాడా అతని గురించి మేమేమి ఆలోచించేదని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండి పడ్డారు. శుక్రవారం అనంతపురంలో విలేకర్లుతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకే ప్రభుత్వం జీఓ తెచ్చిందా..? అని విలేకెరులు ప్రశ్నించగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పై విధంగా స్పందించారు. ఇంకా ఏం మాట్లాడారంటే.. మేం అధికారంలోకి వస్తే అది పీకుతాం.. ఇది పీకుతామని మాట్లాడుతున్నారు. మేం ఇప్పుడు అధికారంలో ఉన్నాం.. పీకాలనుకుంటే ఎంతసేపు. అయ్యన్న పాత్రుడు ఆక్రమించుకుని నిర్మించిన కట్టడాలను కూలగొట్టే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. నిబంధనల ప్రకారమే ప్రభుత్వం పనిచేస్తుంది. మీ మీద కేసులు పెట్టే పరిస్తితులు మీరే కల్పించుకున్నారు. మీ తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికి ప్రభుత్వం ఏది పడితే అది మాట్లాడతారా.. నేను మగోడిని కాదో లేదో ఆవిడకే తెలుసు అంటూ రోజాను ఉద్దేశించి మాట్లాడతావా..ఇంత నీచపు సంస్కృతికి టిడిపి దిగజారుతోంది. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి పని చేస్తున్న సీనియర్ నాయకులు సిగ్గుతో తలదించుకోవాలి. రామారావు విలువలకు తిలోదకాలు ఇచ్చారు. రామారావు గౌరవాన్ని సమాధి చేస్తున్నారు. అక్రమ సంపాదనలతో పార్టీని సర్వనాశనం చేశారు. ఐదేళ్ల మీకు అధికారం ఇస్తే ప్రజలను వంచించి మోసగించడంతో తిరస్కరించారు. ప్రజాధనాన్ని దోచుకుని దాచుకోవడంతో



మదమెక్కి మాట్లాడుతున్నారు. ఖబడ్దార్ అయ్యన్న పాత్రుడా.. మీ తీరు మార్చుకోకుండా ఇలాగే మాట్లాడితే దాని పర్యవసనాలు 2024 తర్వాత కాదు ఇప్పుడే ఉంటాయి.. చెత్తపార్టీలోని చెత్త నాయకులు సర్వేల పేరుతో వారి కార్యకర్తలను కూడా మోసం చేస్తున్నారు. మళ్లీ గెలుస్తాం గెలుస్తామని చెబుతున్నారు. తెలుగు దేశం పార్టీలో 420లు నాయకత్వం వహిస్తున్నారు. ఈ 420 గాళ్ల ఫేక్ సర్వేలను ప్రచారం చేస్తూ కేడర్‌లోని ఆశలను చావకుండా కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే అదే అస్త్రంగా ప్రయోగించి జగన్‌మోహన్‌రెడ్డి మీద, వైకాపా పార్టీ ఎమ్మెల్యేల మీద ఎంతగట్టిగా మాట్లాడితే అంత ఇదిగా ప్రజలు నమ్ముతారని అనుకుంటున్నారు. ప్రజలకు తెలీదా.. టిడిపి ప్రభుత్వంలో ఏ ఇంటికి ఎంత లబ్ది జరిగిందనేది. ఇప్పుడు జగనన్న 40 నెలల్లో పరిపాలనలో ఎంత లబ్ది జరిగింది జనాలకు అర్థం చేసుకోలేరా.. మంచి చేసిన వాళ్లను ప్రజలు ఆదరించరా.. మినిమం కామన్ సెన్స్ ప్రజలకు లేదను కుంటున్నారా.. మీకు లేకపోయి ఉండొచ్చు. లేదా మీరు నటిస్తుండొచ్చు. మీ కార్యకర్తలను మోసం చేస్తుండొచ్చు. తెలుగు దేశ ంపార్టీ ఉనికే లేదు. 150 నియోజకవర్గాల్లో టిడిపికి లీడర్‌షిప్ లేదు. ప్రతిపక్షంగా నిర్వ హించాల్సిన పాత్రే లేదు. వీధుల్లోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేలను తిట్టడం తప్ప సాధించిందేమీ లేదు. పవన్‌కళ్యాణ్ పార్టీ పెట్టిందే చంద్రబాబును అధికారంలోకి తెచ్చేందుకు. ఇద్దరూ విడిపోయినట్లు నటించి ఇప్పుడేమో అందరూ కలిసి జగన్‌మోహన్‌రెడ్డిని ఓడిస్తామంటున్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించలేరన్నారు.

# నేటి నుంచి విజయ వాడ-విశాఖ రైలు మార్గం పనులు - రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, జనవరి 20 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వేట్రాక్ పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విజయవాడ డివిజన్ పరిధిలోని విజయవాడ-విశాఖపట్నం సెక్షన్, రేగుపాలేం-నర్సీపట్నం రైల్వే స్టేషన్ల మధ్య చేపట్టిన రైలు మార్గం అభివృద్ధి పనుల కారణంగా రైల్వే ట్రాఫిక్ వ్యవస్థను బ్లాక్ చేసి యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టేందుకు ఈ మార్గంలో తిరిగే కాకినాడ-విశాఖపట్నం-కాకినాడల మధ్య తిరిగే నెంబర్ 17267/68 మెమోరైళ్లను ఈనెల 21, 22, శని, ఆది వారాల్లో రద్దు చేశారు. అలాగే ఈనెల 21, 22 తేదీల్లో గుంటూరు నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22, 23 తేదీల్లో ఆది, సోమవారాల్లో విశాఖ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లను సామర్లకోట- విశాఖపట్నం-సామర్లకోటల మధ్య పాక్షికంగా రద్దుచేశారు. ఈ తేదీలలో సింహాద్రి ఎక్స్‌ప్రెస్ గుంటూరు-సామర్లకోట- గుంటూరులమధ్య మాత్రమే తిరుగుతుంది. ఈ నెల 21, 22 తేదీల్లో శని, ఆదివారాల్లో విజయవాడ- విశాఖపట్నం-విజయవాల మధ్య తిరిగే నెంబర్ 12718/17 రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తుని-విశాఖ-తునిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ తేదీల్లో రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ-తుని-విజయవాడల మధ్య మాత్రమే తిరుగుతుదని రైల్వే వర్గాలు తెలిపాయి.

# నర్సీపట్నంలో సిఎం జగన్ సభ చూసి అయ్యన్నపాత్రుడు, కుప్పం సభ చూసి చంద్రబాబు సైకోల్లా మారిపోయారు

## డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

**విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త** ప్రతిపక్ష నేత నియోజకవర్గంలో కూడా అభివృద్ధి బావుట ఎగరవేసిన నేత సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఏపీ రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ మంచిది కాదంటున్న టీడీపీ నేతలు, ఎందుకు మంచిది కాదో చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. టీడీపీ నేతల ఇంట్లో మీ నానమ్మ, మీ అమ్మమ్మ, తాతయ్యాలకు పింఛన్లు ఇవ్వడం తప్పా... ఒక్కసారి వాళ్ళను వెళ్ళి అడగండి మీకే తెలుస్తుంది. సంక్షేమ కార్యక్రమాలు కోసం మీ ఇంటికి వచ్చి దరఖాస్తు చేయడం తప్పా అని అన్నారు. లంచాలు మాట వినబడకుండా వివక్ష లేకుండా అర్హత ప్రకారం సంక్షేమ కార్యక్రమాలు ఇవ్వడం మీకు మంచిది కాదు... వాలంటీర్ల వలన టీడీపీ నేతలకు వచ్చిన ఇబ్బంది ఏమిటో అందరికి అర్థం అయిందని అన్నారు. వాలంటీర్లపై కొంతమంది కొన్ని పత్రికలు తప్పుడు ప్రచారం చేయడం అమానుషం అని తెలిపారు. జన్మభూమి కమిటీలలా వాలంటీర్లు దోచుకోలేదు అని, సర్పంచ్ ల అధికారులకు జన్మభూమి కమిటీలు ద్వారా చంద్రబాబు చెక్ పెట్టారు. టీడీపీ నేతలకు ప్రతి విషయం పచ్చకామర్లవాడికి ప్రతీది పచ్చగానే కనబడుతుందని అన్నారు. వారికి ఏవిధానం నచ్చదు పేదప్రజలకు మంచి జరగడం అసలు నచ్చదు అని అన్నారు.




# యువతే భారతదేశ వెన్నెముక - మంత్రి రోజా

**నగరి, జనవరి 20 ప్రభాతవార్త:** యువత శక్తికి ప్రతిరూపమని మంత్రి రోజా పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు ఇండియా, యంగ్ ఇండియాగా మారిందని యువతతో తొణికసలాడుతోందని దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని తెలిపారు. యువత ఆత్మ విశ్వాసంతో జీవిత గమ్యాన్ని సాధించడానికి చేతిలోనే ఉందని తెలిపారు. యువత ఆత్మ విశ్వాసంతో జీవిత గమ్యాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. చదువుకు ధనిక పేద తేడా లేదని అంతేగాక విద్య గౌరవాన్ని హోదాను, ధనం మొదలగు బహుళ ప్రయోజనకారి అని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆకాంక్షలను నెరవేర్చి వారి కళ్ళలో సంతోషాన్ని చూడాలని సూచించారు. విద్యార్థి దశలో సరదా, స్థారకత ముఖ్యమని తెలిపారు. స్వామి వివేకానంద మాటలను ఉటంకిస్తూ వంద మంది యువతతో దేశ దశ-దిశ మార్చవచ్చని తెలిపారని దీనిని బట్టి యువతలో దాగి ఉన్న శక్తిని గుర్తించాలని కోరారు. నగరి నియోజకవర్గం కళాశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తూనే ఉంటానని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ కళాశాల విద్యలో అనేక మార్పులు వచ్చాయని కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు, పారిశ్రామిక సంస్థల్లో ఇంటర్‌షిప్ వంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టారని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పురపాలక ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నేతలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే వ్యక్తిగత విమర్శలు

## - మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే టీడీపీనేతలు ముఖ్యమంత్రిపైన మంత్రులపైన వైసీపీ ఎమ్మెల్యేలపైన వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ విమర్శించారు. అనంతపురం నగరంలో శుక్రవారం జరిగిన జెసిఎస్ కన్వీనర్ల సమావేశంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడప వద్దకు వెళ్తున్నాయన్నారు. సంక్షేమ పథకాల వల్ల ప్రజలంతా వైసీపీ వైపే



ఉన్నారని, లబ్దిదారులు సంక్షేమ పథకాల పట్ల ఆనందంగా ఉన్నారన్నారు. అయితే దీనిని ఓర్వలేని ప్రతిపక్షాలు వ్యక్తిగత ధూషణలకు దిగుతున్నారని అందులో భాగంగానే అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయన్నారు. అదే విధంగా తనపై, తన ఆస్తులపై టీడీపీనేతలు చేస్తున్న దుష్ప్రచారంపై తను ఒకటే సవాల్ విసురుతున్నానని, ఎన్నికల అఫిడవిట్‌లో నేను చూపిన ఆస్తులకు మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి ఆస్తులపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నా ఆస్తి హనుమంతరాయ చౌదరికి ఇస్తానని, హనుమంతరాయ చౌదరి ఆస్తులు నాకు ఇస్తారా అని ఆమె సవాల్ విసిరారు. పట్టాభూములు కొంటే తప్పేముందని ఆమె విమర్శించారు. జెండా అజెండా లేని ప్రతిపక్ష పార్టీల భవితవ్యం రానున్న రోజుల్లో తేటతెల్లం అవుతుందని ఆమె స్పష్టం చేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజలంతా వైకాపా వైపే ఉన్నారని, 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కొడతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# ప్రత్యేక హోదా కోసం యాత్ర చేసి తీరుతాం

## - బస్సుయాత్రను అడ్డుకోవడం దుర్మార్గపు చర్య

## - సిపిఎం నేత పేనుమల్లి మధు, చలసాని శ్రీనివాస్

**హిందూపురం టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా కోసం తలపెట్టిన బస్సుయాత్రను చేసి తీరుతామని సిపిఎం నాయకులు పేనుమల్లి మధు, చలసాని శ్రీనివాస్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్యాయంగా విడగొట్టి పార్లమెంట్ సాక్షిగా పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని హామి ఇచ్చి ఇవ్వకుండా బిజెపి రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. హక్కుగా రావాల్సిన ప్రత్యేకహోదా సాధన కోసం శుక్రవారం హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు బస్సుయాత్రకు తలపెడితే రాష్ట్ర ప్రభుత్వం బస్సుయాత్రను అడ్డుకునేవిధంగా దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోందని ఫైర్ అయ్యారు. బస్సుయాత్ర అడ్డుకునేందుకు వైకాపా




ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్-1 బ్రిటీష్ పాలనకు అద్దం పడుతోందన్నారు. వైకాపా ప్రభుత్వం బస్సుయా త్రకు అనుమతి నిరాకరించడంతో యాత్ర కొరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ప్రతే ్యకహోదా కోసం చేపట్టే బస్సుయాత్రకు మూడు రోజుల్లో అనుమతి ఇవ్వాలంటూ కోర్టు ఆదేశించిందన్నారు. మూడు రోజుల్లో ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే కోర్టు ఆదేశాలతో యాత్ర చేపట్టవచ్చని న్యాయస్థానం తెలిపినట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ వైకాపాకు కొమ్ము కాస్తూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. హిందూపురం నుండి చేపట్టే బస్సుయాత్రకు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌లు తమకు మద్దతు తెలపాలని కోరారు. న్యాయస్థానం నుండి ఆదేశాలు అందిన వెంటనే హిందూపురం నుండి బస్సుయాత్ర ప్రారంభిస్తామన్నారు. ప్రత్యేక హోదా కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుతాన్నారు. ప్రత్యేక హోదా విషయంలో రెండు ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు బాబావలి, రాజేంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రీమియం లీగ్ 2023 క్రికెట్ ఫైనల్స్‌లో విజయఢంకా మోగించిన ఎఆర్ పోలీస్ జట్టు



క్రికెట్ విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్.

## - విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు నగదు బహూకరణ

## - రెండు వారాలుగా హోరాహోరీగా కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్స్

**జగ్గయ్యపేట, జనవరి 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఆర్టీసి డిపో క్రీడా మైదానంలో హోరాహోరీగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన బివి సాగర్ మెమోరియల్ జగ్గయ్యపేట ప్రీమియర్ లీగ్-2023 క్రికెట్ టోర్నమెంట్స్‌లో ఉత్తమ ప్రతిభతో ఫైనల్స్‌కు చేరిన ఏఆర్ పోలీస్ వర్సెస్ త్రినేత్ర జట్టు శుక్రవారం తుది సమరంలో సర్వశక్తులు వడ్డాయి. తుదకు ఏఆర్ పోలీస్‌జట్టు విన్నర్స్‌కప్‌ను కైవశం చేసుకుంది. విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు నగదుతో జ్ఞాపికలు, సర్టిఫికెట్లను మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బహూకరించారు. ఏఆర్ పోలీస్ టీమ్ కెప్టెన్ గరిక శ్రీను, త్రినేత్ర జగ్గయ్యపేట టీమ్ కెప్టెన్ జిలాల్, తృతీయ స్థానం సాధించిన స్టార్ లెవెన్ చిల్లకల్లు జట్టు కెప్టెన్ షేక్ జిలానీలకు, జట్ట సభ్యులకు శుక్రవారం సాయంత్రం ఫైనల్స్ అనంతరం బహుమతి ప్రధానోత్సవం జరిగింది. అతిధులు నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్ క్రికెటర్లను అభినందించారు. టోర్నమెంట్స్‌కు బహు మతులను ఏర్పాటుచేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీలక్ష్మి ట్రాన్స్‌పోర్ట్ అధినేత శ్రీరాం ధనుంజయ (చినబాబు)లను, టోర్నమెంట్స్ నిర్వహించిన చెరుకూరి అనిల్‌కుమార్, పల్లెపోగు క్రాంతి కుమార్, పాటి అరవింద్, గుంటుపల్లి నవీన్, కటకం నరేష్‌లను సభాముఖంగా ప్రశంశించారు. ఈసందర్భంగా అతిధులు రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ ఆటలు ప్రతి ఒక్కరికి శారీరక దారుఢ్యాన్ని, మానసిక వికాసాన్ని అందిస్తాయన్నారు. ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకల్లో భాగంగా భారీ ఎత్తున క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించటం స్ఫూర్తి దాయకమని నిర్వాహకులను ప్రశంశించారు. క్రికెట్‌తోపాటు స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, పర్వతారోహణ వంటి పోటీల్లో పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జగ్గయ్యపేట ఖ్యాతిని ఇనుమడింపజేసిన క్రీడాకారులు ఈగడ్డపై ఉండటం గర్వకారణ మన్నారు. కాగా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చినబాబు, షేక్ సత్తార్, మేకా వెంకటేశ్వర్లు, ధూళిపాళ లక్ష్మణరావు, గింజుపల్లి రమేష్, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్లు గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, సంగెపు బుజ్జిబాబు, నకరికంటి వెంకట్, గొట్టె నాగరాజు, సామినేని మనోహర్, టిడిపి నాయకులు సూర్యదేవర రాంప్రసాద్, ఇర్రి నరసింహారావు, సయ్యద్ అన్వర్, కర్ల జోజి, మొగిలి శ్రీను, చిలుకూరి కార్తీక్, కళ్యాణం సూర్యప్రకాష్, మీసాల చిట్టిబాబు, పున్నా ఉపేంద్ర, తాటి రామారావు, చెరుకూరి సాంబ శివరావు, ఎం విజయ్, ఎనికే గోపి, కారుపాటి వినోద్, కొత్తమాసు రామారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లో 168వ రోజు నిరుపేదలు, కార్మికులు 656 మంది భోజనాలు చేసి క్షుద్బాధను తీర్చుకున్నారు.

# దక్షిణ భారత వాలీబాల్ పోటీలు ప్రారంభించిన టిటిడి చైర్మన్

**బంగారుపాళ్యం, జనవరి 20 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం రాత్రి దక్షిణ భారత వాలీబాల్ పోటీలను తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలను చెన్నైబ్రిడ్జి ఆధ్వర్యంలో రూపే ఫ్రైమ్ వాలీబాల్ పోటీలు జరుగుతున్నాయి. తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన ఆహ్వానిత వాలీబాల్ క్రీడాకారులచే ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఈ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు సైతం ఎంతో ముఖ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వున్న క్రీడాకారులను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యతో పాటు క్రీడలకు సైతం తగిన ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆయన కేరళ మహిళా పోలీస్ జట్టు, ఎస్ఆర్ఎం మహిళా జట్ల క్రీడాకరులను పరిచయం చేసుకొన్నారు. మండలం లోని వైకాపా నాయకులు, పలువురు క్రీడాకారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం నుండి ఈ పోటీలు మూడు రోజుల పాటు జరుగు తాయని చెన్నై బ్రిడ్జ్ సిఇఓ కిరణ్‌కుమార్ తెలిపారు.



మొదటి రోజు పురుషుల విభాగంలో తమిళనాడు పోలీస్, మద్రాసు యూనివర్సిటీ జట్లు పోటీ పడగా తమిళనాడు పోలీస్ జట్టు విజేతగా నిలిచింది. అనంతరం మహిళా విభాగంలో కేరళ మహిళా పోలీస్ జట్టు, తమిళనాడు ఎస్ఆర్ఎం మహిళా జట్లు పోటీ పడ్డాయి. ఇరుజట్లు గెలుపుకోసం హోరా హోరీగా పోరాటం సాగించాయి. ఈ కార్యక్రమంలో చెన్నై బ్రిడ్జ్ నిర్వాహకులు విక్రాంత్‌రెడ్డి, అమ్మిరెడ్డి, మహేష్‌రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు తులసీరెడ్డి, కోశాధికారి మురారి, ఎంపిపి అమరావతమ్మ, జడ్పీటిసీ సోమశేఖర్, వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, ఎఎంసి ఛైర్మన్ నారే సోమశేఖర్, సింగిల్‌విండో ఛైర్మన్ దత్తాత్రేయరెడ్డి, మాజీ జిల్లా వాలీబాల్ కోచ్ సుదర్శన్‌నాయుడు, సర్పంచ్ కృష్ణమూర్తి ఉమాదేవి, ఎంపిటిసీ ఉషారాణి, జిల్లాలోని పలువురు పిఇటిలు, వాలీబాల్ క్రీడాకారులు, పరిసర గ్రామస్తులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం

## - డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమిషనర్ ప్రవీణ్‌కుమార్



డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కమీషనర్ డాక్టర్ జె.అరుణ.

**చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:** నగర, పురపాలక సంఘాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమీషనర్ ప్రవీణ్‌కుమార్ మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. శుక్రవారం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమీషనర్ ప్రవీణ్‌కుమార్ విజయవాడ నుండి కమీషనర్లు, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్లీన్ ఆంధ్రప్రదేశ్, ప్లాస్టిక్ నిషేధం, రీ-సర్వే, రోడ్ల మరమ్మత్తులు తదితర అంశాలపై కమీషనర్లతో సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో చిత్తూరు మున్సిపల్ కార్యాలయం నుండి హాజరైన కమీషనర్ డాక్టర్ జె.అరుణ మాట్లాడుతూ నగర పరిధిలో ప్లాస్టిక్ నిషేధంపై పక్కా చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. అవగాహన కార్యక్రమాలతో పాటు తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుంలు విధిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ ప్లెక్సీల నిషేధంపై జనవరి 26 నుండి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ముందడుగు వేస్తామన్నారు. రీ-సర్వేకు సంబంధించి గ్రామ సభలు పూర్తి చేశామని, కరపత్రాల ద్వారా ప్రజలకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే రోడ్ల మరమ్మత్తులు, పన్నుల వసూళ్ళ వివరాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎంఇ ధనలక్ష్మీ, ఎసిపి రామకృష్ణుడు, ఇతర అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఓ మూర్ఖుడి పాలనలో ప్రజలు నలిగిపోతున్నారు

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**మంగళగిరి, జనవరి 20, ప్రభాతవార్త :** టిడిని ముఖ్యనేతలతో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పోలిట్ బ్యూరో,ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఇన్‌చార్జిలు,పార ్లమెంట అధ్యక్షులు,రాష్ట్ర కమిటీ,బిసి సాధికార సమితి సభ్యులు,అనుబంధ సంఘాల నాయకులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.మూరు ్ఖడి పాలనలో ప్రజలు నలిగిపోతున్నారని రాష్ట్రం మళీ ్ళ అభివృద్ధి పథంలో నడవాలంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోనికి రావాలని చెప్పారు.తెలుగుదేశం పార్టీకి అధికారం కొత్తకాడు,ప్రతిపక్షం కొత్తకాదని,కార్యకర్తలు,నాయకుల్ని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి కేసులు పెట్టి వేధించారని టిడిపికి బలం కార్యకర్తలు,నాయకులే అన్నారు. --151 సీట్లు ప్రజలు ఇచ్చినందుకు ఎన్నో గొప్ప పనులు చెయోచ్చు.కానీ జగన్‌రెడ్డి కేవలం కక్షసాధింపు కోసమే అధికారాన్ని వాడుకున్నారని విమర్శించారు.ప్రజలపై భారాన్ని విపరీతంగా పెంచారు.కరెంట్ చార్జీలు,నిత్యావసర సరుకుల ధరలు,ఆర్టీసీ చార్జీలు,పెట్రోల్,డీజల్ ధరలు విపరీతంగా పెంచేశారని విమర్శించారు.

# వందే భారత్ రైళ్ల నివారణ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

## - మౌలిక సదుపాయాల కల్పన

**గుంతకల్లు రైల్వే, జనవరి 20 ప్రభాతవార్త** రైల్వేమంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న వందేభారత్ హైస్పీడ్ రైళ్ల నిర్వహణ, బాధ్యతలకు సంబంధించి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక దృష్టి సారించింది. భారతీయ రైల్వే రోలింగ్ స్టాక్ అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన వందే భారత్ రైళ్ల ప్రస్థానాన్ని కొనసాగింపుగా రానున్న కాలంలో మరో మూడు ప్రధాన రైలు మార్గాలలో కాచిగూడ-బెంగుళూరు, సికింద్రాబాద్-తిరుపతి, సికింద్రాబాద్-పూణేల మధ్య వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో వందేభారత్ రైళ్లకు సంబంధించిన కోచింగ్ ఫార్మేషన్లను సమగ్ర పరిశీలన, అధ్యయన, మరమ్మత్తుల నిర్వహణ చేపట్టేందుకు వీలుగా సికింద్రాబాద్ డివిజన్‌లో సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్‌లో కాచిగూడ, గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో తిరుపతిలో ప్రధాన కోచింగ్ డిపోల సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించి, పటిష్ట పరిచి, మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు సికింద్రాబాద్, కాచిగూడ, పటిష్ట పరిచి, మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు సికింద్రాబాద్, కాచిగూడ, తిరుపతి డిపోలలో యాంత్రిక, సాంకేతిక విభాగాలలో మంచి వృత్తి నైపుణ్యం, పరనిజ్ఞానంగల నిష్ణాతులైన సిబ్బందిని గుర్తించి వీరికి సదరన్ రైల్వేలోని బేసిన్ బ్రిడ్జి, నార్దన్ రైల్వేలోని షాకూర్ బస్తీ, ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలకు పంపించి ప్రత్యేక శిక్షణ కల్పించాలని జోనల్ అధికారులు నిర్ణయించారు. రాబోయే రోజుల్లో రానున్న 20/24 బోగీల పొడవుగల వందేభారత్ హై స్పీడ్ రైళ్ల నిర్వహణను దృష్టిలో ఉంచుకుని రైల్వే విద్యుదీకరణ నిర్వహణ ఓహెచ్ఈ కోచింగ్ ఫార్మేషన్లను, కోచింగ్ డిపోలలో కోచింగ్ రోలింగ్ స్టాక్, అండర్ ట్రక్, బ్రేకింగ్ సిస్టమ్, వీల్, యాక్సిల్ వంటి యాంత్రిక, సాంకేతిక పరికరాలను పరిశీలించి మరమ్మత్తులు నిర్వహించేందుకు ప్రత్యేక ఫిట్ లైన్లను ఏర్పాటుట చేయవలసిందిగా ఈ సందర్భంగా సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# హత్యకేసును చేధించటంలో సిబ్బందికి ప్రకాశంజిల్లా ఎస్పీ అభినందన

**ఒంగోలు, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** హత్య కేసులో నిందితునికి శిక్ష పడటంలో క్రియాశీలక విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ అభినందనలు తెలిపారు.. వివరాలు ఇలా ఉన్నాయి.. 2014 మార్చి 8న రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఫిర్యాది షేక్ ఫాతిమా భర్త ముర్తుజా వలి కుమారుడు మృతుడు అయిన షేక్ చిన్న నాగూర్ తండ్రి ముర్తుజా వలి (22)ని నిందితుడు దూదేకుల చిన్న మైలాలి అతని భార్యతో చనువుగా ఉంటున్నాడని అనుమానంతో మృతుడిని ఇంట్లో నుంచి పిలుచుకుని తర్లుపాడు రోడ్డులోని అల్లూరి పోలేరమ్మ గుడి వద్దకు తీసుకెళ్లి హత మార్చాడు. ఈ ఘటనలో మార్కాపురం పోలీసు స్టేషన్ లో అప్పటి మార్కాపురం సిఐ ఏ.శివ రామకృష్ణ కేసు ద్యాప్తు చేశారు. నిందితుడిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.. కోర్టులో అభియోగపత్రం దాఖలుచేశారు.. తదనంతరం నిందితుడిని ఒంగోలులోని ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు మరియు జిల్లా 7వ అదనపు సెషన్స్ జడ్జి శరత్‌బాబు ఎదుట హాజరుపరిచారు.. తగిన సాక్ష్యాదారాలతో కోర్టులో నిరూపించగా, నిందితుడు హత్య చేసినట్టుగా నేర నిరూపణ అయినందున నిందితుడికి జీవితకాలం శిక్ష , రూ.500 జరిమానా విధించారు. ఈకేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్టులో ప్రవేశపెట్టి సమర్ధవంతంగా ట్రయిన్ మానిటరింగ్‌చేసి నిందితుడికి శిక్ష పడపటంలో క్రియాశీలకంగా విధులునిర్వహించిన మార్కాపురం సిఐ ఏ. శివరామకృష్ణ, అడిషనల్ పిపి సి.శ్రీనివాసమూర్తి, కోర్టు లైజన్ ఎస్ఐ యం.వేణుగోపాల్, ఏ. శ్రీనివాసులు, జె. రామకృష్ణ, సమన్లు అమలు పరిచిన హెడ్ కానిస్టేబుల్ గురువారెడ్డిను ఎస్పీ అభినందించారు.

# ఏకసభ్య కమిషన్ విచారణ

దీంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగింది. శుక్రవారం రోజు దేశ అత్యున్నత న్యాయస్ధానం కూడా హైకోర్టు తీర్పును సమర్ధిస్తూ ఇందులో జోక్యంచేసుకోబోమని స్పష్టం చేసింది. ఇదే సమయంలో జస్టిస్ శేషసాయిరెడ్డి కందుకూరులో ఈ దుర్ఘటనపై విచారణ చేపట్టారు. ఏకసభ్య కమీషన్ కందుకూరులో సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో బహిరంగ విచారణ నిర్వహించారు.మృతుల కుటుంబసభ్యులు కమీషన్ ఎదుట హాజరైయ్యారు. వారు పలు వివరాలను కమీషన్‌కు చెప్పడం జరిగింది.అలాగే పట్టణంలోని పలువురు కమీషన్ వద్దకు వచ్చి వారి అభిప్రాయాలను విన్నవించారు.మున్సిపల్,రెవెన్యూ,పోలీస్,వైద్యశాఖ అధికారులు,సిబ్బంది అభిప్రాయాలను వారి వివరణను ఏకసభ్య కమీషన్ నమోదు చేసుకుంది.ప్రజాభిప్రాయాలను కూడా సేకరించారు.ఈ సంఘటన ఎలా జరిగి ఉంటుందనే అంశంపై వచ్చిన వారిని కమీషన్ శేషసాయిరెడ్డి ప్రశ్నించి వివరాలు సేకరించారు. కొందరు అధిక సంఖ్యలో జనాలు వచ్చారని, అయితే ఇరుకు రోడ్డు కావడంతో ఇలా జరిగిందని ప్రస్తావించారు. మరికొందరు సంఘటన జరిగినప్పుడు రోడ్డుపై పడిన వారిని సమీపంలో ఉన్న ఆసుపత్రికి వెనువెంటనే తీసుకువచ్చారని ఆ సమయంలో కొంత మంది సిబ్బంది మాత్రమే ఉంటంతో అందరికీ సకాలంలో చికిత్స అందించలేకపోయారనే భావన వ్యక్తపరిచారు.మరికొందరు రోడ్లపై ఎడాపెడా ఫ్లెక్సీల ఏర్పాటు వల్ల ఈ దుర్ఘటన జరిగి ఉంటుందని చెప్పినట్లు సమాచారం.ఎరికొందరు ఈ తోపులాటపై అనేక అనుమానాలు ఉన్నాయని వ్యక్తపరిచారు. కుట్రకోణం దాగిఉందని చెప్పుకుని వచ్చినట్లు సమాచారం. ఇందుకు వారు గతంలో ఇంతకంటే పెద్ద ర్యాలీలు,సభలు,తిరునాళ్ల జరిగాయని అప్పుడు ఇటువంటి సంఘటనలు జరగలేదని గుర్తుచేశారు. మరి కొందరు గుండంకట్ట రోడ్డులో వాహనాలు నిలిపివేయడం,అధికసంఖ్యలో జనాలు రావడం,తక్కువ మంది పోలీసులు ఉండటం జరిగిందని కమీషన్ వద్ద పేర్కొన్నారు. కొందరు అధికారులు చంద్రబాబు ప్రసంగానికి అనుమతించిన చోట కాకుండా 40 అడుగులు ముందుకు వెళ్లి మాట్లాడటం జరిగిందని, అక్కడ ఇరుకు రోడ్డు ఉండటం,అక్కడ ఫ్లెక్సీల ఏర్పాటు వల్ల ఒకరిపై ఒకరు ఒరిగి పడ్డారని కొందరు అధికారులు తమ వాదనను వినిపించారు.6గంటల పాటు శేషసాయిరెడ్డి ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విచారణ చేపట్టారు.వీడియో కెమెరాలు, బాధితులు పేర్కొన్న అంశాలను నమోదు చేయడం,మరికొందరు ఇచ్చిన వినతులు స్వీకరించడం జరిగింది.ఈ విచారణ అనంతరం ఆయన జిల్లా,డివిజన్ స్థాయి అధికారులతో పాటు పోలీస్,రెవెన్యూ,మున్సిపల్,వైద్య బృందం సభ్యులతో కూడా మాట్లాడారు.అయితే పామూరు రోడ్డు సంఘటన జరిగిన ప్రాంతాన్ని అధికారుల బృందంతో పరిశీలించిన కమీషన్ పక్కనే ఉన్న వైద్యశాల వద్దకు వెల్లకుండానే ఆర్‌అండ్‌బి గెస్ట్‌గౌస్ వద్ద విచారణ ప్రారంభించడం జరిగింది.అధికారుల బృందం ఒక విధంగా,బాధిత కుటుంబాలు మరోవిధంగా,కొందరు పౌరులు వేరొక విధంగా,మరికొందరు వివిధ భిన్నాభిప్రాయాలను వ్యక్తపరిచినట్లు సమాచారం. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నివేదికను తయారు చేసి త్వరలో ప్రభుత్వానికి అందజేయనున్నారు.

# గిరిజన యువత చదువుకుంటేనే దేశానికి సేవ చేయగలరు

## తాండాలలో ఆధునిక సౌకర్యాలు విద్య, వైద్య రోడ్లు మరింత అభివృద్ధి జరగాలి: రాష్ట్ర గవర్నర్

**నంద్యాల, జనవరి 20, ప్రభాతవార్త:** గిరిజనులంటే తనకేంతో అభిమానమని, అప్యాయత అని వారి అభివృద్ధిని కాంక్షించే వ్యక్తులలో మొదటి వ్యక్తిని నేనేనని రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు మూడు గిరిజన ప్రాంతాల్లో పర్యటించానని నేటి యువత ఉన్నత చదువులు చదివి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి బాటలో పయనించి నైపుణ్యతతో రాణించి రాష్ట్రానికి, దేశానికి ఆదర్శంగా నిలిచి అభివృద్ధి దిశలో పయనించేలా గిరిజన యువత కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లాలో పాణ్యం మండలం నెరవాడ ఆశ్రమ పాఠశాలలో గిరిజనులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గవర్నర్ కార్యాలయ సెక్రెటరీ ఆర్‌పి సిసోడియా, గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే, ఐఏఎస్ అధికారి జాహ్నవితో పాటు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధ్వర్యంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి,ఉపముఖ్యమంత్రి రాజన్నదొర, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఉపముఖ్యమంత్రి అయిన అంజాద్‌బాష, స్థానిక ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ విఫ్ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి, నందికోట్కూరు ఎమ్మెల్యే తోగూరు అర్థర్, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్‌లు పాల్గొన్నారు. గిరిజనులతో ముందుగా ముఖాముఖీ కార్యక్రమానికి గిరిజన సంక్షేమశాఖ ఐటిడిఏ, ట్రైబల్‌వేల్ఫేర్ డిఆర్‌డిఏ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఎరకలి, యానాది, చెంచు, సుగాలి మహిళలైన బైరి పావని, ఇండ్ల ఉషారాణి, మాపు పల్లవి, కాట్రావత్ సుగుణాభాయి అనే మహిళలతో ముఖాముఖీగా వారి నుంచి ఇచ్చిన సమాచారాన్ని సేకరించారు. వారు గతంలో తమ పూర్వీకులు ఎలా జీవించేవారు. ఎలా బ్రతికేవారు, ఎలా తిండి తినేవారు అనే జీవనశైలీ మార్పుల గురించి గవర్నర్‌కు సవివరంగా వివరించారు. ఇప్పుడు తమ పిల్లలను ఉన్నత స్థాయి చదువులు కూడ చదివించుకుంటున్నామని ప్రభుత్వం అందించే నవరత్నాల పథకాలో్ల భాగంగా మా జీవనశైలీలో మార్పువచ్చిందని, పలు సమస్యలను కూడ వివరించారు.ఈసందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ మాట్లాడుతూ తాను 95.90 లక్షల గిరిజన జనాభా కలిగిన ఒడిశా రాష్ట్రం నుంచి వచ్చానన్నారు. ఆ రాష్ట్ర జనాభాలో 22.8 శాతం గిరిజనులునందున ఆ ఏజెనీస్ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన పుత్రులు ఎదుర్కొంటున్న



సమస్యల గురించి తనకు తెలుసన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్ తెగల జనాభా 27.39 లక్షలు ఉన్నారని రాష్ట్రం మొత్తం జనాభాలో 5.53 శాతం మంది గిరిజనులు ఉన్నారన్నారు. మన రాష్ట్రంలో 5 జిల్లాల్లో విస్తరించి వున్న 34 గిరిజన సమూహాల్లో 7 గిరిజన సమూహాలు ప్రత్యేకించి బలహీనగిరిజన సమూహాలుగా వర్గీకరించబడ్డాయన్నారు. వేల సంవత్సరాలుగా వస్తున్న గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు వారి జీవన విధానం నుంచి మనం సుస్థిరత ఒక గొప్పపాఠానిక్న నేర్చుకుంటావున్నారు. కొండప్రాంతాల్లో నివసించే గిరిజనుల కోసం వారు ఎదుర్కొంటున్న ప్రధానంగా వైద్య, విద్య, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్, కమ్యూనికేషన్ తదితర సమస్యలను అధికారులు పరిష్కరించాల్సిన అవశ్యకత ఉందని వివరించారు. రూ.4.16 కోట్ల చెక్కును మహిళలకు అందజేయడం జరిగింది. గిరిజనుల గడ్డ అడవి ప్రాంతం - ఏ అటవీ అధికారి వారిపై చేయి వేయకూడదు: - ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి రాజన్నదొరః గవర్నర్ గిరిజనుల ముఖాముఖీ సభలో మంత్రి రాజన్నదొర మాట్లాడుతూ కొన్నిసంవత్సరాలుగా గిరిపుత్రులు అడవికి కాపాలాగా ఉంటూ అడవి సంపదను కాపాడుతున్న వారిపై అటవీశాఖ సిబ్బంది వారు స్మగ్లర్ల అని, దొంగలని అంటగడుతూ కేసులు మోపుతూ ఫారెస్టు అధికారులు చేస్తున్నదాడులు సహించేది లేదంటూ వారు స్మగ్లరు అయితే గోసిబట్టలతో బట్టలు లేకుండా ఎలా అడవిలో జీవిస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో వచ్చిన గిరిపుత్రుల సమస్యలను అయా శాఖల అధికారులకు కలెక్టర్లకు పంపినా ఇప్పటికి పరిష్కారం కాకపోవడంపై అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజనులకు ఉపాధిహామి పథకం పనిదినాలు పెంచుతామని కాఫీ, రబ్బరు, తేయాకు తోటలకు కేరళ తరహాలో ఉపాధిహామి పనులు కల్పిస్తామని పేర్కొన్నారు.

# ఉద్యోగ సంఘాల నడుమ మాటల యుద్ధం

గవర్నర్‌కు తెలిపారు.ఉద్యోగుల మాటల ఎలా ఉన్నా,పెన్షనర్లు పెన్షనులు చెల్లించిన వైఖరిపై ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు ట్రెండైంది.గవర్నర్‌ను కలిసిన సందర్భంలో తమ సమస్యలపై ఏప్రిల్‌నుంచి ఆందోళన చేస్తామని ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ప్రకటించారు.ఈ సందర్భంలోనే ఆయన ఎన్జీవో సంఘాల తీరును ఆక్షేపించారు.ఈ నేపథ్యంలో సూర్యనారాయణ ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలవడాన్ని ఏపీ ఎన్జీవోస్ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు బండి శ్రీనివాసరావు,శివారెడ్డి ఖండించారు.ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం సరికాదని,అటువంటి ఉద్యోగ సంఘాలను సస్పెండ్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని వ్యాఖ్యానించారు.దీనిపై సూర్యనారాయణ స్పందించారు. బండి శ్రీనివాసరావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్నారు.ఉద్యోగుల సర్వీసులు నియంత్రించే అధికారం గవర్నర్‌కే ఉంద కాబట్టి ఆయనను కలిసామన్నారు.వేరే సంఘం పేరుగాని, ఇతర సంఘం నేతల ప్రస్తావన కానీ చేయలేదన్నారు.ఉద్యోగుల వేతనాలు ఒకటో తేదినే చెల్లించాలని చట్టం ఉందన్న ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు ఈ విషయాన్ని నిరూపించాలని డిమాండ్ చేసారు.అటువంటి చట్టం ఇప్పటికే ఉండి ఉంటే తాము క్షమాపణ కోరతామని సూర్యనారాయణ తలిపారు.ఒకటో తేదిన జీతాలు చెల్లించాలన్న జీవోలు ఉన్నాయే తప్ప చట్టం లేదన్నారు.తాము ప్రభుత్వ విధానాలపై రేపట్నుంచి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దొడ్డిదారిన గుర్తింపు తెచ్చుకోలదేని స్పష్టం చేసారు.జీతాల విషయంలో చట్టం చేయమంటే సంఘం గుర్తింపు రద్దు చేయమంటారా అని ప్రశ్నించారు. తమ వెనుక లక్షలాది మంది మనోభావాలున్నాయని వెల్లడించారు.తమ సంఘం గుర్తింపుపై ఫిర్యాదులు చేసారన్నారు.కోర్టు వెళ్ళారని గుర్తు చేసారు. ఏపీఎన్జీవో సంఘం నాయకులు తమ సంఘం గుర్తింపును సరికాదంటే స్వయంగా ముఖ్యమంత్రి సంతకం చేసి గుర్తింపు ఇచ్చారన్నారు.అడ్డు అదుపులేకుండా ఏపీఎన్జీవోల సంఘం నడుస్తుందని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కార్ ఆరోపించారు.ఏపీఎన్జీవోల సంఘం ప్రభుత్వానికి దగ్గరయిందన్న ఆరోపణలను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు ఖండించారు. మేము ఉద్యోగులు ప్రతి సారి నెల మొదటి రోజున వేతనాలు ఇవ్వాలనే పరిస్దితిపై డిమాండ్ చేస్తున్నామన్నారు.పెన్షనరులకు ముందు పెన్షన్లు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై తాము పోరాటం చేస్తామన్నారు.తమ సంఘాలతోను,జాయింట్ యాక్షన్ కమిటీతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు గవర్నర్‌కు చెప్పాలి తప్ప ఇతర ఉద్యోగ సంఘాలను విమర్శించకూడదన్నారు.సూర్యనారాయణ అలా చేసినందునే తాము ప్రత్యారోపణ చేసామన్నారు.ఏపీ ఎన్జీవోస్ సంఘం సాధించిన కారుణ్య నియామక ఉత్తర్వు ద్వారానే సూర్యనారాయణకు ఉద్యోగం వచ్చిందన్నారు.ఉద్యోగ సంఘాల ఆరోపణ,ప్రత్యారోపణలు ఇలా ఉంటే పెన్షన్ల చెల్లింపులో ప్రభుత్వ వైఫల్యంపై కొందరు పెన్షనర్లు హైకోర్టును ఆశ్రయించనున్నట్లు సమాచారం.అయితే ప్రభుత్వం లక్షలమంది జనవరిలో చెల్లించాల్సిన జీతాలను, విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్లు నిలిపివేసింది.వీటిని ట్రెజరీ కార్యాలయంలో ఆమోదించినా సీఎంఎఫ్ఎస్ స్టేటస్‌లో పెండింగ్‌లో ఉంచారు.దీంతో ఈ వేతనాలు,పెన్షనులు జనవరి వేతనాలతో కలిపి ఫిబ్రవరిలో వచ్చే అవకాశం లేదని అధికారులంటున్నారు.జనవరి నెల జీతాలు మాత్రమే ఫిబ్రవరిలో వస్తాయని, సీఎంఎఫ్ఎస్ దగ్గర పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఎప్పటికి వస్తాయో చెప్పలేమని ట్రెజరీ అధికారులు అంటున్నారు.ఈ పరిస్దితులు నడుమ పెన్షనర్లు తమకు రావాల్సిన పెన్షన్లు అందకపోవడంతో కన్నీరు మున్నీరు అవుతున్నారు.

# పట్టాభిపురం హైస్కూల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**గుంటూరు, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** సిటీలోని పట్టాభిపురం రవీంద్ర నగర్ మునిసిపల్ హైస్కూల్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.. పదవ తరగి క్లాసు రూమ్‌ను పరిశీలించి విద్యార్థులకు సమ్మెటివ్ ఎగ్జామినేషన్స్-1లో వచ్చిన మార్కులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థుల హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు. 40 మంది విద్యార్థులకు 31 మంది హాజరు అయినట్టు గమనించి వందశాతం విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లెక్కల సబ్జెక్టులో 95మార్కులు వచ్చిన మీర్ సైదా, ఇంగ్లీషులో 89 మార్కులు సాధించిన యూసఫ్ లుకామన్, 86 మార్కులు పొందిన బి.గిరిధర్, 89మార్కులు పొందిన బి.సంరక్షిత లను అభినందిస్తూ పెన్స్ బహూకరించారు.. ఏప్రిల్‌లో ఫైనల్ పరీక్షలు జరగనున్నాయని, దానికి ముందునిర్వహించే ప్రీఫైనల్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన వారికి మంచి బహుమతులు ప్రదానం చేస్తానని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు లెక్కలపై ప్రశ్నలు అడుగుతూ, లెక్కల సబ్జెక్టు ఏమంత కష్టమైందని కాదని మనసు పెట్టి అర్థంచేసుకుంటే చాలా సులభమన్నారు.. అలాగే డ్రాయింగ్ క్లాసును సందర్శించి విద్యార్థుల డ్రాయింగ్



పరిశీలించి అభినందించారు.. అనంతరం మనబడి, నాడు-నేడు కింద మంజూరు అయిన రూ.1.88 లక్షలతో నిర్మిస్తున్న అదనపు గదులను పరిశీలించారు. ఎంఇఒ ఖుద్దూస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం.వీరబాబు, ఉపాధ్యాయులు ఎన్‌బి తికల్, బిఎస్ రామకృష్ణ పాల్గొన్నారు.

# భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆర్‌యుపిపిటి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భాషా పండితులకు పదోన్నతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ (ఆర్‌యూపీపీ-టీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింద. ప్రస్తు తం పదోన్నతులు ఇచ్చే సమయంలోనే అన్ని క్యాడర్లతోపాటు తమకు కూడా పదోన్నతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతి కృష్ణ, ఉపాధ్యక్షులు జి దేవేందర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సచివాలయంలో సీఎస్‌ని కలిసి వినతిపత్రం సమర్పించినట్టు కాంతికృష్ణ తెలిపారు. త్వరలో ప్రకటించబోయే ఉపాధ్యాయ పదోన్నతులు, బదలీల షెడ్యూల్‌లో భాషా పండితులకు అన్ని క్యాడర్లతో పాటు పదోన్నతులు కల్పించాలని కోరినట్టు తెలిపారు. పాఠశాలల్లోని ఉన్నత తరగతులైన 9, 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తాము గత కొన్ని సంవత్సరాలుగా పదోన్నతులు లేక తీవ్ర నిరాశా, నిస్పృహలకు లోనవుతన్నామని చెప్పారు. కాబట్టి హైకోర్టు అనుమతి తీసుకొని తుదితీర్పుకు లోబడి పదోన్నతులు కల్పించేవిధంగా విద్యా శాఖ అధికారులను ఆదేశించాలని కోరినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ప్రపంచ తెలుగు మహాసభల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని.. వాటిని అమలు పరచి పండితులకు న్యాయం చేయాలని కోరినట్టు చెప్పారు. సీఎస్ సానుకూలంగా స్పందించారన్నారు.

# ఫిబ్రవరి 22 నుంచి డైట్ విద్యార్థులకు పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యా సంవత్సరం 2021-23కు సంబంధించిన డైట్ విద్యార్థుల మొదటి సంవత్సరం పరీ క్షలు ఫిబ్రవరి 22 నుంచి ప్రారం భం కానున్నాయి. ఇందుకు సంబంధిం చిన షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు శుక్రవారం విడుదల చేశారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్‌ఈ) మొదటి సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 22 నుంచి 27 వరకు జరుగుతాయి. ఫిబ్రవరి 22న పేపర్-1, 23న పేపర్-2, 24న పేపర్-3, 25న పేపర్-4, ఫిబ్రవరి 27న పేపర్-5ను నిర్వహిస్తారు. ఇక డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మొదటి సంవత్సరం పరీక్షలను ఫిబ్రవరి 22 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నారు.

# గర్భిణులు, బాలింతలకు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు సూచన

## 31లోగా వైద్యులు ఇచ్చిన సర్టిఫికెట్లను సమర్పించాలి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** పోలీసు కొలువుల్లో భాగంగా అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన గర్భిణీలు, బాలింతలు నేరుగా రాత పరీక్ష రాసేందుకు గానూ ఈ నెల 31వ తేదీలోగా దీనికి సంబంధించి వైద్యులు ఇచ్చే సర్టిఫికేట్లను సమర్పించాలని పోలీసు నియామక మండలి వెల్లడించింది. వీటిని డిజిపి కార్యాలయంలోని పోలీసు నియామక మండలి కార్యాలయంలో ఇవ్వాల్సి వుంటుందని పేర్కొంది. ఈ మేరకు మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైకోర్టు ఆ దేశాల ప్రకారం పోలీసు కొలువులకు సంబంధించిన అర్హత పరీక్షల్లో పాస్ అయిన గర్భిణీలు, బాలింతలకు నేరుగా రాత పరీక్ష రాసేందుకు అనుమతిస్తున్నామని ఆయన తెలిపారు. అయితే రాత పరీక్షలో ఉత్తీర్ణులైన గర్భిణీలు, బాలింతలు పరీక్షలకు సంబంధించిన తుది ఫలితాలు వచ్చిన తరువాత పిఎంటి, పిఈటి పరీక్షలకు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుందని, ఇందులో ఉత్తీర్ణులైన వారినే ఎంపిక చేస్తారన్నారు.

# బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు





సమావేశంలో మాట్లాడుతున్న సిపి స్టీఫెన్‌రవీంద్ర

## బేసిక్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి
## 2023 సంవత్సర లక్ష్యాలపై బాలానగర్ జోన్ పోలీసులకు దిశానిర్దేశం
## నేరాల నియంత్రణ, దర్యాప్తు తీరుతెన్నులపై సిపి స్టీఫెన్ రవీంద్ర సమీక్షా సమావేశం

**హైదరాబాద్ (జీడిమెట్ల) జనవరి 20, ప్రభాతవార్త :** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధి బాలానగర్‌జోన్ డిసిపి కార్యాలయంలో కమీషనర్ స్టీఫెన్‌రవీంద్ర శుక్రవారం జోన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్‌ల అధికారులతో క్రైమ్ సమీక్షాసమావేశం నిర్వహించి 2023 సంవత్సరానికి గాను చేధించే లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధులలో నేరాలను నియంత్రణకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కన్విక్షన్లను తీసుకురావడంతో పాటు సెక్టార్ ఎస్సైల పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సెక్టార్ ఎస్సైలది కీలకపాత్ర అని వారి వారి సెక్టార్‌లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నేరాలను నియంత్రించేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్ళాలన్నారు. ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్ షీట్స్ ద్వారా ఎప్పటికప్పుడు సెక్టార్ ఎస్సైల పనితీరు అంచనా వేయడం జరుగుతుందన్నారు. కోర్టు పని, ఎన్‌ఫోర్స్‌మెంట్ పాయింట్స్ బుక్, పోలీసింగ్‌కి సంబంధించిన వివిధ నైపుణ్యాలు, న్యాయ పరిజ్ఞానం, నేర పరిశోధనలో నాణ్యత, సాంకేతిక నైపుణ్యాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని సెక్టార్ ఎస్సైలకు మార్కులు ఇచ్చి వారి పనితీరును పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిజిపి తెలిపినట్లుగా 5హెచ్,5డబ్ల్యూ,టిఐపి వంటి పద్ధతులతో నేర పరిశోధనలో నాణ్యత పెంచాలన్నారు. అదే విధంగా ఇన్‌స్పెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్పష్టమైన లక్ష్యాలు, స్పష్టమైన గమ్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ప్రతివారం లా అండ్ ఆర్డర్‌పై ఇన్‌స్పెక్టర్లు సమీక్షలు చేయాలని తెలిపారు. సాక్ష్యాలను సేకరించడం, సంబంధిత న్యాయమూర్తులను సంప్రదించి త్వరితగతిన బాధితులకు న్యాయ సేవలు అందించాలన్నారు. డిసిపిలు 15రోజులకు ఒకసారి, ఎసిపిలు వారం రోజులకు ఒకసారి, డిఐలు తరచుగా సమీక్షాసమావేశాలు నిర్వహిస్తూ నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడంతో పాటు సమస్యలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సెక్టార్ ఎస్సైల పనితీరుపై తానే స్వయంగా దృష్టి సారిస్తానన్నారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ జోన్‌లోని చిన్న పెద్దతరహా పరిశ్రమలు, ఎంఎస్‌ఎంఈఎస్ ప్రాంతాలు పెట్టుబడులకు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నందున నేర నియంత్రణ, శాంతి భద్రతలను అదుపులో ఉన్నట్లైతే యువతకు ఉపాధజ కల్పన జరుగుతుందన్నారు. 2023 సంవత్సరానికి అన్ని పోలీస్‌స్టేషన్‌ల సిబ్బందికి నేరాల నియంత్రణలో సాధించాల్సిన లక్ష్యాలపై దిశా నిర్దేశం చేయడం జరిగిందని, అదే విధంగా విజిబుల్ పోలీసింగ్, ప్రోయాక్టివ్ పోలీసింగ్ పద్ధతులను అవలంబించాలని పేర్కొన్నారు. గస్తీ వాహనాలు ఎల్లవేళలా ప్రజారద్దీగా ఉండే ప్రాంతాలు, కూడళ్ల వద్ద ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కేసుల పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచాలన్నారు. ఆయా స్టేషన్‌లలో నమోదైన అన్ని కేసులను చట్ట ప్రకారం నాణ్యమైన పద్ధతులలో దర్యాప్తు చేసి త్వరితగతిన చార్జీషీట్లు వేసి కోర్టులలో దర్యాప్తు అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తదనుగుణంగా పాయింట్ పుస్తకాల పునఃవ్యవస్థీకరణ చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్‌ల వారీగా కేసులను త్వరితంగా లోక్ అదాలత్, కన్విక్షన్లు తీసుకురావాలన్నారు.

### ట్రాఫిక్ సమీక్ష.. 2023 లక్ష్యాలు

ట్రాఫిక్ అధికారులతో సిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గేలా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రూరల్ ప్రాంతాల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలలో అవసరమైతే లా అండ్ ఆర్డర్ పోలీసుల సహాకారం తీసుకోవాలని సూచించారు. రోడ్డు ఇంజినీరింగ్ పనులకు సంబంధించి వివిధ స్టేక్ హోల్డర్లతో భాగస్వామ్యం చేసుకొని పనిచేయాలని పేర్కొన్నారు.

### కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

షామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న 2020 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ షరీఫ్ ఇటీవల విధి నిర్వాహణలో భాగంగా వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు. షరీఫ్ బార్య, కుటుంబసభ్యులకు సిపి స్టీపెన్ రవీంద్ర డిసిపి, ఎసిపిల సమక్షంలో రూ,25లక్షల రూపాయల చెక్కును అందజేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందన్నారు.



# కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే.. రాష్ట్రాన్ని దోచుకుంటున్న బిఆర్ఎస్

## ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారీఖ్ అన్వర్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ త్యాగాలు చేసి తెలంగాణ ఇస్తే టిఆర్ఎస్ పార్టీ తెలంగాణాను దోచుకుంటుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారీఖ్ అన్వర్ మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీనియర్ నేతలు షబ్బీర్‌అలీ, చిన్నారెడ్డి, నదీమ్ జావిద్, కమలాకర్‌రావు, అనంతుల శ్యాంమోహన్, అనిల్‌యాదవ్‌లో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చే సమయానికి రూ.10వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రం ఏర్పాటు చేస్తే, కెసిఆర్ ప్రభుత్వం రూ.5లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. ప్రజల ఆశలను కెసిఆర్ నెరవేర్చ లేకపోయారన్నారు. తెలంగాణ ఏర్పడి ఎనిమిదేళ్లయినా రాష్ట్ర ఏర్పాటు లక్ష్యం నెరవేరలేదన్నారు. కాంగ్రెస్ లేకుండా కూటమీ ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్‌ను బలహీన పరిచేందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ అన్నారు. పార్టీలో వేరువేరు వాదనలు వినిపించినా, పార్టీ కోసం అంతా కలిసి కట్టుగా పనిచేస్తారన్నారు. ఎంఐఎం పార్టీ బిజెపికి బి టీం అని, ఎంఐఎంతో ఎట్టి పరిస్థితుల్లో పొత్తు ఉండదన్నారు. బిజెపి ప్రతిపక్ష పార్టీలను చీల్చి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. భారత్ జోడో యాత్ర లక్ష్యాలను నెరవేరే వరకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు.

# రెండో వన్డేపై టీమిండియా ధీమా

## నేడు రాయ్‌పూర్‌లో భారత్ వర్సెస్ కివీస్ మ్యాచ్




**రాయ్‌పూర్:** న్యూజిలాండ్‌పై మూడు వన్డేలసిరీస్‌లో తొలిమ్యాచ్‌లో విక్టరీ బోణీచేసిన జోష్‌లో ఉన్న టీమిండియా రెండో వన్డేకూడా గెలిచి సిరీస్ కైవసంచేసుకునేపట్టుదలతో ఉంది. చివరిమ్యాచ్‌లో బెంచ్‌బలాన్ని పరీక్షించుకోవచ్చని కూడా ఆలోచిస్తోంది. తొలివన్డేలో ఓడినా మైకేల్‌బ్రేస్‌వెల్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో రెండింతలు ధీమా పెరిగింది. విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఈమ్యాచ్‌పై ఇపుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది. టీమిండియా న్యూజిలాండ్ జట్లమధ్య రెండో వన్డే రాయ్‌పూర్ వేదికగా జరుగుతుంది. రెండో వన్డేలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చు. శుభ్‌మన్ గిల్ విధ్వంసకర డబుల్‌సెంచరీకి మహ్మద్‌సిరాజ్ సంచలనప్రదర్శన తోడుకావడంతో టీమిండియా విజయం సాధించింది. విన్నింగ్ కాంబినేషన్‌నే టీమ్‌మేనేజ్‌మెంట్ కొనసాగిస్తుంది. రెస్ట్‌పేరిట బెంచ్‌కు పరిమితంచేసిన పేస్ సెన్సేషన్‌ను ఉమ్రాన్ మాలిక్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. అదేజరిగితే తొలివన్డేలో విఫలం అయిన శార్దూల్‌ఠాకూర్‌పై వేటుపడుతుంది.

ఉప్పల్ వన్డేలో శార్దూల్‌ఠాకూర్ రెండు వికెట్లు తీసినా పరుగులు ఎక్కువ ఇచ్చాడు. ఏడు వైడ్లు వేసి విమర్శలపాలయ్యాడు. కానీ చివరి ఓవర్‌లో విధ్వంసకర బ్రేస్‌వెల్‌ను ఔట్‌చేసి భారత్‌కు విజయాన్ని అందించాడు. ఇక వరుసగా ఆడుతున్న మహ్మద్‌షమీకి ఈ మ్యాచ్‌నుంచి విశ్రాంతి రావచ్చు. ఉప్పల్‌మ్యాచ్‌లో షమీస్థాయికి తగిన ప్రదర్శన ఇవ్వలేదు. ఒక వికెట్‌తీసినా కీలక సమయంలో పరుగులు ఇచ్చేశాడు. పరిస్థితులకు తగినట్లుగా షమీ బౌలింగ్ చేయలేకపోయాడని ఆతడికి రెస్ట్ ఇచ్చే యోచనలో టీమ్‌మేనేజ్‌మెంట్ ఉంది. అదేజరిగితే శార్దూల్‌ప్లేస్‌కు ఢోకాలేదు. అప్పుడు షమీ ప్లేస్‌లో ఉమ్రాన్‌బరిలోకి వస్తాడు. ఓపెనర్లుగా శుభ్‌మన్‌గిల్, రోహిత్‌శర్మలు రావచ్చు. డబుల్ సెంచరీతో గిల్ ఓపెనర్‌గా ముద్ర పడ్డాడు. ఇక కోహ్లి మొదటి వన్డేలో విఫలం అయినా సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. రాయ్‌పూర్‌లో మంచిరికార్డుఉంది. మిడిలార్డర్‌లో ఇషాన్ విఫలం అయినా ఆతడికి మరోఛాన్స్ రావచ్చు. సూర్యకుమార్‌యాదవ్ ఐదోస్థానంలో బరిలోకి వస్తాడు. ఆతడుభారీ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. టాప్5లో మార్పులుచేసే ఛాన్స్‌లేకపోవడంతో రజత్‌పటీదార్, శ్రీకర్‌భరత్‌లు బెంచ్‌కేపరిమితం అవుతారు. ఇక ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్‌లు ఉంటారు. షెహబాజ్ అహ్మద్‌కూడా బెంచ్‌కే పరిమితం అవుతాడు.

స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ చోటుకు ఢోకాలేదు. ఫలితంగా యుజ్వేంద్రచాహల్ బెంచ్‌కే పరిమితంఅవుతాడు. పేస్‌విభాగం మహ్మద్ సిరాజ్ నడిపిస్తాడు. షమీ, ఉమ్రాన్‌లతోకలిసి పేస్ పర్యవేక్షణచేస్తాడు. ఇక తుదిజట్టు పరంగాచూస్తే రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్ కోహ్లి, ఇషాన్‌కిషన్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్‌షమీ,మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్ మాలిక్/శార్దూల్‌ఠాకూర్‌లు ఉంటారని అంచనా.




## రోహిత్ కెప్టెన్సీకి బిసిసిఐ ఎసరు?

**న్యూఢిల్లీ:** రోహిత్‌శర్మ నాయకత్వంలోని భారత జట్టు వన్డే ప్రపంచకప్‌కోసం సన్నద్ధం అవుతోంది శ్రీలంకపై వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్‌చేసిన టీమిండియా కివీస్‌పై తొలి వన్డేలో విజయం సాధించి ప్రపంచకప్ సన్నద్ధతను మెరుగ్గా ప్రారంభించింది. ప్రపంచకప్ ముగిసాక వన్డేల్లో టీమిండియా కెప్టెన్సీని హార్దిక్ పాండ్యకు అప్పగిస్తారని తెలుస్తోంది. దీనితో వైట్‌బాల్‌కెప్టెన్సీ పగ్గాలను హార్దిక్ పాండ్యకు ఇచ్చినట్లవుతుంది. 2024 టి20 వరల్డ్‌కప్‌వరకూ పరిమిత ఓవర్లక్రికెట్‌లో టీమిండియా కెప్టెన్‌గా పాండ్యా వ్యవహరించనున్నాడు. రోహిత్‌శర్మకు ఇప్పటికే 36 ఏళ్లుఉన్నాయి. ఆతడు గాయాలబారినపడిన సందర్భాలున్నాయి. దీనితో ప్రపంచకప్ తర్వాత హిట్‌మ్యాన్‌కొనసాగే అవకాశాలు లేవు. ఒకవేళ భారత్ ప్రపంచకప్ గెలిస్తే ఆతడు వెంటనే రిటైర్మెంట్‌ప్రకటించే అవకాశం లేకపోలేదు. ప్రపంచకప్ ముగిశాక రోహిత్‌శర్మ టెస్టుఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతాడని బిసిసిఐ అంచనావేస్తోంది. టెస్టుల్లో కెప్టెన్‌గా రోహిత్‌కొనసాగింపు, హిట్‌మ్యాన్‌భవిష్యత్తుపై వన్డే ప్రపంచకప్ తర్వాత బోర్డు ఒకనిర్ణయానికి వస్తుంది. ఒకవేళరోహిత్ టెస్టుల్లోకొనసాగినా రాహుల్‌కు కెప్టెన్సీ అప్పగించే ఛాన్స్ ఉంది. ఈ ఏడాది వరల్డ్‌కప్ టోర్నీవరకూ రోహిత్ జట్టును నడిపిస్తాడు. 2023 వరల్డ్‌కప్ ముగిసాక కెప్టెన్సీ, వన్డేఫార్మాట్‌లో ఆడే విషయమై ఆతడిని ఒక నిర్ణయం తీసుకోవాలని బిసిసిఐ యోచిస్తోంది. రోహిత్‌తోపాటే సీనియర్లెవరకూ ఇకపై టి20ల్లోఆడే అవకాశం కనిపించడంలేదు. టి20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌తోజరిగే మ్యాచ్‌రోహిత్‌కు చివరి టి20 అని చెప్పాలి. సీనియర్లను పొట్టిఫార్మాట్‌కు ఎంపికచేసే ప్రక్రియలో సెలక్టర్లు సుముఖంగా లేరు. కెప్టెన్సీ మార్పుపై బిసిసిఐ అధికారికప్రకటన చేయకపోయినా బ్రాడ్‌కాస్టర్, బిసిసిఐలోని కీలకవ్యక్తులు క్లారిటీతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక రాణింపులేని కెఎల్ రాహుల్‌స్థానంలో వైస్‌గా వన్డేల్లో హార్దిక్‌పాండ్యనుప్రమోట్‌చేసిన సెలక్టర్లు ఇప్పటికే హార్దిక్‌ను సిఫారసు చేసినట్లు అంచనా. రోహిత్‌కుప్రత్యామ్నాయంగా పాండ్యాకంటే మంచి ప్రత్యామ్నాయం లేదు. ఇక టెస్టు కెప్టెన్సీ పరంగా కెఎల్‌రాహుల్‌నుపరిశీలిస్తున్నట్లు బిసిసిఐ వర్గాల భోగట్టా.

## ఆడక్కర్లేదు..నాతో కూర్చుంటే చాలు!

### రిషబ్‌పంత్‌పై ఢిల్లీ కేపిటల్స్ కోచ్ రికీపాంటింగ్




**న్యూఢిల్లీ:** టీమిండియా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్ గాయపడి చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. కోలుకోడానికి ఆరునెలలకుపైగా సమయం పడుతుందని ముంబయి కోకిలాబెన్ ఆసుపత్రి వర్గాలు తెలపడంతో ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌తోపాటు ఐపిఎల్‌కు కూడా పంత్ దూరం అవుతున్నాడు. పంత్ ఢిల్లీ కేపిటల్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. పంత్‌విషయమై ఢిల్లీ కేపిటల్స్ హెడ్‌కోచ్ రికీపాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. పంత్ ఈసారి ఐపిఎల్ ఆడకపోయినా పర్లేదు కానీ డగౌట్‌లో నాపక్కన కూర్చుంటే చాలని అన్నాడు. ట్విట్టర్‌లో బుమ్రా భార్య ప్రెజంటేటర్ సంజనాగణేశన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాంటింగ్‌మాట్లాడాడు. అలాంటి వ్యక్తులను భర్తీచేయలేదు. అంతే అలాంటి ప్లేయర్స్ చెట్లపై పెరగరు. టీమ్‌లో పంత్‌స్థానంలో వచ్చే వికెట్‌కీపర్ బ్యాటర్‌కోసం మేం వెతకాలి. ఆతడు చూడటానికి ఫిట్‌గా లేకపోయినా కూడా పంత్‌మాతో ఉండాలనే కోరుతున్నాం. పంత్ ఓ కెప్టెన్‌గానే కాదు అందరినీ ఆకట్టుకునే ఆతని నవ్వు మాకు నచ్చుతుంది. పంత్‌ప్రయాణాలకు సిద్ధంగా ఉంటే టీమ్‌తోపాటు రాగలిగితే ఆతడు డగౌట్‌లో నాతోపాటు కూర్చోవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. మార్చినెలలో మేం శిబిరం ఏర్పాటుచేస్తాం. అప్పటిలోగా ఆతడు రాగలిగితే టీంతోపాటు ఉండాలనికోరుతున్నా. పంత్ అంటే నాకు చాలా ఇష్టం ఆతడు త్వరగా కోలుకోవాలని ఆకాక్షిస్తున్నట్లు రికీపాంటింగ్ అన్నాడు.

## కావ్యా..నన్ను పెళ్లాడతావా?

### సన్‌రైజర్స్ యజమానికి వింత అనుభవం!




**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్ట్రన్‌కేప్ అదరగొట్టే ప్రదర్శనచేస్తోంది. మూడో విజయం సాధించిన ఆజట్టు పాయింట్లపట్టికలో రెండోస్థానంలో ఉంది. పార్ల్ రాయల్‌ను 127/7కే పరిమితంచేసిన జట్టు ఐదు వికెట్లతేడాతో రాయల్‌పై విక్టరీ నమోదుచేసింది. దీనితో ఆరెంజ్ ఆర్మీ ఫ్రాంచైజీ కావ్యమారన్‌కు సంతోషం పెరిగింది. కాగా పార్ల్‌రాయల్‌మ్యాచ్‌లో విస్తుపోయే సంఘటన జరిగింది. మ్యాచ్ చూడటానికి వచ్చిన ఓ సౌతాఫ్రికన్ కావ్యమారన్ నన్ను పెళ్లిచేసుకుంటావా అని అడిగాడు. కావ్య మారన్ విల్‌యు మ్యారీమీ అనే అక్షరాలు ఉన్న ప్లకార్డును ప్రదర్శించాడు. ఈ మ్యారేజ్ ప్రపోజల్‌ను ఎస్20 తన అధికారిక సోషల్‌మీడియా హ్యాండిల్‌లో పోస్టుచేసింది. సన్‌నెట్‌వర్క్ కళానిధి మారన్ కుమార్తె కావ్యమారన్ అన్న సంగతి తెలిసిందే. ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచాజీకి సహయజమానిగా ఉన్న కావ్య ఇటీవలే ప్రారంభించిన సౌతాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్ట్రన్‌కేప్‌కు యజమానిగా ఉన్నారు. సన్‌మ్యూజిక్2తోపాటు సన్‌టివి నెట్‌వర్క్‌లోని ఎఫ్‌ఎం ఛానెళ్లు ఆమె చూస్తున్నారు. ఆరెంజ్ టాప్ మేనేజ్‌మెంట్‌తోకలిసి ఏటా ఐపిఎల్ వేలంలో చురుకుగా పాల్గొంటారు. ఆరెంజ్ ఆర్మీ ఆడే మ్యాచ్‌లో స్వయంగా వీక్షిస్తారు. ఎస్‌ఎ టి20లో వరుస విజయాలతో జోష్‌మీదున్న సన్‌రైజర్స్ శనివారం జోబర్గ్ సూపర్‌కింగ్స్‌తో తలపడుతుంది.

## కొత్త లుక్‌తో ధోనీ జోష్!



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ కొత్త అవతారంలో భేషుగ్గా కనిపిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చినతర్వాత ధోనీ బయటకు పెద్దగా రావడం లేదు. కేవలం ఐపిఎల్ ఉన్నపుడు మాత్రమే దర్శనమిస్తున్నాడు. మరో రెండునెలల్లో ఐపిఎల్ మొదలవుతున్న నేపథ్యంలో ధోనీ తన ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఇటీవలే తన ప్రాక్టీస్‌కు సంబంధించిన విడియోకూడా సోసల్‌మీడియాలో వైరల్‌అయింది. ప్రాక్టీస్ ముగించుకుని వస్తున్న ధోనీ తెల్లగడ్డం, నల్లజుట్టుతో సాల్ట్ అండ్ పెపర్‌లుక్‌లో అభిమానులకు కనిపించాడు. ధోనీ ఇలా కొత్తగా కనిపించడం చాలామందిని ఆకట్టుకుంది. ఒకరోజు ముందుకూడా ధోనీ ఫోటోలు తీసారు. కానీ స్పష్టంగా రాకపోవడంతో పట్టువదలనివిక్రమార్కుడిలా మళ్లీ ప్రయత్నించి ఫాన్స్ ఫోటోలు తీసారు. ఈఫోటోలతోపాటు ధోనీకి ఇదే చివరి ఐపిఎల్‌సీజన్ అన్న ఊహాగానాలకు కూడా తెరతీసారు. గత ఏడాదికూడా ఇదేప్రచారంజరిగింది. ధోనీ సారథ్యంలో సిఎస్కే ఇప్పటివరకూ నాలుగుసార్లు ఐపిఎల్ టైటిల్ గెలిచింది.

# వేల మంది గూగుల్ ఉద్యోగులు ఇంటికే..

**ముంబై, జనవరి 20:** గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ వేలాది మంది ఉద్యోగులకు షాకిస్తోంది. ఆల్ఫాబెట్ ప్రపంచవ్యాప్తంగా 12వేల మంది ఉద్యోగాలను తగ్గించనుంది. ఈ మేరకు గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ శుక్రవారం ఉద్యోగులకు ఒక ఇ-మెయిల్‌లో సమాచారం అందించారు. ప్రత్యర్థి మైక్రోసాఫ్ట్ 10వేల మంది కార్మికులను తొలగిస్తామని చెప్పిన కొన్ని రోజుల తర్వాత తాజా పరిణామం వెలుగులోకి వచ్చింది. టెక్ దిగ్గజ సంస్థల్లో గత కొన్నాళ్లుగా సాగుతున్న ఉద్యోగాల తొలగింపులు ఐటి ఉద్యోగుల్లో కలకలం రేపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తన సిబ్బందిలో 6శాతం మేర తగ్గించుకోనుంది. ఖర్చుల నియంత్రణ, పెరుగుతున్న ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వర్క్‌ఫోర్స్‌ను సుమారు 12వేల మందిని తొలగిస్తున్నామనే బాధాకరమైన నిర్ణయాన్ని వెల్లడించడం కష్టంగా ఉంది. ఇష్టంతో కష్టపడి పనిచేసే అద్భుతమైన ప్రతిభావంతులకు వీడ్కోలు పలుకుతున్నందుకు చాలా బాధగా ఉంది. ఇప్పటికే ప్రభావితమైన ఉద్యోగులకు ప్రత్యేక ఇ-మెయిల్‌ను పంపాం అని సుందర్ పిచాయ్ తన




ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. కంపెనీ చరిత్రలో ఇంత పెద్ద స్థాయిలో ఉద్యోగులను తొలగించడం గతంలో ఎన్నడూ లేదని టెక్ వర్గాలు భావిస్తున్నాయి. కాగా గత యేడాదితో పోలిస్తే కంపెనీ లాభం 27 శాతం పతనమై 13.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

## 500 ఎయిరిండియా ఆర్డరులో 'ఇంజిన్ సమస్య'!

**న్యూఢిల్లీ, జనవరి 20:** దాదాపు 500 విమానాల కోసం ఎయిరిండియా పెట్టదలచిన అత్యంత భారీ ఆర్డరు తాత్కాలికంగా నిలిచిపోయింది. బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు కావాల్సిన ఇంజిన్ల సరఫరా కోసం జనరల్ ఎలక్ట్రిక్‌కు చెందిన సిఎఫ్‌ఎం ఇంటర్నేషనల్, సాఫ్రన్ ఎస్‌ఎ సంస్థలతో కూడిన జాయింట్ వెంచర్‌తో జరుపుతున్న చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడినట్లు తెలిసింది. మరమ్మత్తుల కోసం ఎయిరిండియా గంట లెక్కల చెల్లించే పరిహారం విషయంలో ఇరుపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం బోయింగ్, ఎయిర్‌బస్‌లలో వినియోగిస్తున్న టర్బోఫ్యాన్ ఇంజిన్లలో అంచనాల కంటే ముందే మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఏర్పడుతుందని ఇంజిన్ల తయారీ సంస్థల వాదన. ఈ నేపథ్యంలో చెల్లింపుల విషయంలో సదరు సంస్థలు ఏ మాత్రం రాయితీ ఇవ్వడానికి సిద్ధంగా లేవని తెలుస్తోంది. ఈ భారీ ఆర్డరు విలువ 100 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.8.2 లక్షల కోట్లు కంటే ఎక్కువగా ఉంటుంది. ఎయిర్‌బస్, బోయింగ్‌లతో టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియా ఈ డీల్ కుదుర్చుకోనేందుకు రెడీ అయిన విషయం విదితమే. పౌర విమానయాన చరిత్రలోనే అతి పెద్ద ఆర్డరుగా దీన్ని చెబుతున్నారు. వాస్తవానికి గత యేడాది చివరి నాటికే అధికారికంగా ఈ డీల్‌ను ఖరారు చేసుకోవాలని ఎయిరిండియా భావించింది. గత కొన్నినెలలుగా ఆయా కంపెనీలతో చర్చలు జరుపుతోంది. కానీ ఇంజిన్ సరఫరా సంస్థలతో ఏర్పడిన ప్రతిష్టంభన వల్ల ఇది ఆలస్యమవుతోందని తెలుస్తోంది. ఈ నెలాఖరు కల్లా ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ఎయిరిండియా తీవ్రంగా యత్నిస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారులు తెలిపారు.



## 19యేళ్ల తర్వాత టాటా గ్రూప్ ఐపిఒ..

**ముంబై, జనవరి 20:** టాటా మోటార్స్ అనుబంధ సంస్థ అయిన టాటా టెక్నాలజీస్ కంపెనీని ఐపిఒగా మార్కెట్లోకి తీసుకురావాలని గ్రూప్ నిర్ణయించింది. అయితే ఇది 19 యేళ్ల తర్వాత టాటాల నుంచి మార్కెట్లోకి వస్తున్న ఐపిఒ కావడం విశేషం. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ రూ.3,500 నుంచి రూ.4,000 కోట్లను సమీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ ఇష్యూ తర్వాత కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 16,200 కోట్ల రూపాయల నుంచి 20వేల కోట్ల రూపాయల వరకు ఉండవచ్చని సమాచారం. దీనిని కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు ఇప్పటికే టాటాలు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు మూలాల ప్రకారం తెలుస్తోంది. గత నెలలో టాటా మోటార్స్ బోర్డు ఐపిఒ దనఆవరా టాటా టెక్‌లో కొంత వాటాను విక్రయించే ప్రతిపాదనను ఆమోదించింది. అప్పటి నుంచి కంపెనీకి చెందిన అన్‌లిస్టెడ్ షేర్లు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం టాటా సన్స్ ఛైర్మన్‌గా ఉన్న ఎన్.చంద్రశేఖరన్ హయాంలో టాటా గ్రూప్‌కి ఇదే తొలి ఐపిఒ కావడం విశేషం. అయితే కంపెనీ ఐపిఒ కోసం ఎటువంటి తేదీని నిర్ణయించలేదు. కంపెనీలో టాటా మోటార్స్ 74.42శాతం, ఆల్ఫా టిసి 8.96శాతం, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్ 4.48 శాతం వాటా కలిగి ఉన్నాయి. దేశంలోని పురాతన వ్యాపార సామ్రాజ్యమైన టాటా గ్రూప్ చివరిగా 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఐపిఒను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం దేశంలోని రెండవ అత్యంత విలువైన కంపెనీగా టిసిఎస్ ఎదిగింది.




## నీటిశుద్ధి రంగంపై అదానీ ఫోకస్

## వాణిజ్యం

**ముంబై, జనవరి 20:** దేశంలోని గాలి, నేల, నీరు అనే తేడా లేకుండా అన్ని రంగాల్లోనూ అదానీ గ్రూప్ తన వ్యాపారాలను విస్తరించుకుంటూ పోతోంది. ఇప్పటికే ఈ వ్యాపార సమూహం పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, విద్యుత్ ఉత్పత్తి అండ్ పంపిణీ, సిమెంట్ తయారీ, డేటా సెంటర్లు వంటి అనేక వ్యాపారాల్లోకి ప్రవేశించింది. అయితే ఇప్పటికే కంపెనీ తన విస్తరణ వాదాన్ని వీలైనంత ముందుకు తీసుకెళ్లేందుకు మొగ్గుచూపుతోంది. అదానీ గ్రూప్ తన వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు వాటాలని విక్రయించాలని నిర్ణయించినట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జుకేశీందర్ సింగ్ తెలిపారు. వచ్చే వారం ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ ద్వారా అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ నుంచి రూ.20వేల కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఒక్కో షేరు ధర రూ.3,112-3,276 మధ్య ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇది విజయవంతమైతే కంపెనీ దేశంలో రెండవ అతిపెద్ద ఎఫ్‌పిఒ ప్లేట్ చేసిన కంపెనీగా అవతరిస్తుంది. ఇప్పటి వరకు అనేక రంగాల్లో వ్యాపారాన్ని కొనసాగిస్తున్న అదానీ కన్ను ఇప్పుడు నీటిపై కూడా పడింది. కంపెనీ వాటర్ ప్యూరిఫికేషన్, ట్రీట్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ వంటి రంగాల్లోని వ్యాపార అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని నిర్ణయించిందని జుకేశీందర్ సింగ్ వెల్లడించారు. నీటి రంగంలో ఉన్న అవకాశాలను గ్రూప్ అధ్యయనం చేస్తోందని తెలుస్తోంది. అయితే సొంతంగా ముందుకు సాగాలా లేక జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు, కంపెనీల కొనుగోలు చేయాలా అనే వ్యూహాలను కంపెనీ చూస్తున్నట్లు సమాచారం. ఎఫ్‌పిఒ ద్వారా సేకరించిన రూ.20వేల కోట్లలో రూ.10,869 కోట్లను గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు, ప్రస్తుత విమానాశ్రయాల్లో పనులు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి కంపెనీ వినియోగించనుంది. ఇక రూ.4,165 కోట్లను విమానాశ్రయాలు, రోడ్లు, సోలార్ ప్రాజెక్ట్ అనుబంధ సంస్థల కోసం తీసుకున్న రుణ చెల్లింపులకు కంపెనీ వినియోగించనుంది. గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థలో 3 మిలియన్ టన్నుల వరకు గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం రానున్న 10యేళ్లలో దాదాపు 50 బిలియన్ డాలర్లను వెచ్చించాలని నిర్ణయించినట్లు గతంలో ప్రకటించింది. ఇదే క్రమంలో గుజరాత్ ముంద్రా సెజ్‌లో తన సోలార్‌మాడ్యూల్ తయారీ సామర్థ్యాన్ని యేడాదికి 10 జిడబ్ల్యూ వరకు విస్తరించాలని అదానీ గ్రూప్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.



## ప్రత్యక్ష పన్నుల్లో 19% వృద్ధి కష్టమే!

**న్యూఢిల్లీ, జనవరి 20:** నికర ప్రత్యక్ష పన్నుల్లో ఈ యేడాది నమోదైన రికార్డు వృద్ధిని వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగించడం సాధ్యం కాకపోవచ్చునని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రపంచవ్యాప్తంగా మందగమనం, ఈ యేడాది రికార్డుస్థాయి వసూళ్లు ఎక్కువ ప్రాతిపదికే అందుకు కారణమని ప్రభుత్వ అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో వారు ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్నును కలిపి ప్రత్యక్ష పన్నులుగా లెక్కిస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి 10 నాటికి ఇవి 19.55 శాతం వృద్ధితో రూ.12.31 లక్షల కోట్లకు చేరాయి. ఇది బడ్జెట్ అంచనాల్లో 88.68 శాతానికి సమానం. ప్రపంచ మాంద్యం వల్ల 2023-24లో తక్కువ నామమాత్రపు జిడిపి నమోదయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇది వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నాయి. ఈ యేడాది నామమాత్రపు జిడిపి 15.4 శాతంగా నమోదవుతుందని అంచనా. దీన్ని ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేసిన తర్వాత వాస్తవ జిడిపి 7శాతానికి చేరొచ్చని ప్రభుత్వ వర్గాలు అంచనా వేశాయి.




## స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, జనవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ నష్టాల్లోనే ముగిసాయి. ట్రేడింగ్ ప్రారంభంలోనే ప్రతికూలంగా మొదలైన సూచీలు, మధ్యాహ్నం వరకు ఒడుదుడుకుల్లో చలించాయి. తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లను కలవరపెట్టాయి. చివరికి సెన్సెక్స్ 236.66 పాయింట్లు క్షీణించి 60,621.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 80.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, భారతీఎయిర్‌టెల్, మారుతి సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటి సేవల సంస్థ కోఫోర్జ్ మూడో త్రైమాసికంలో అంచనాలకు మించి రాణించింది. నికర లాభంలో 24శాతానికిపైగా వృద్ధి నమోదైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈ సంస్థ షేరు 3.36శాతం లాభపడి రూ.4,100 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ షేరు 3.81శాతం క్షీణించి రూ.2,548.75 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.13 రూపాయల వద్ద స్థిరపడింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14